Issued on 22—12—1956



The Andhra Legislative Assembly

DEBATES

OFFICIAL REPORT

THURSDAY, 22nd MARCH, 1956.

VOLUME V — No 4.

CONTENTS

PRINTED BY DALTON & COMPANY, KURNOOL
FOR THE SUPERINTENDENT, GOVERNMENT PRESS,
ANDHRA STATE, KURNOOL.

1956

Price 6 annas.

THE ANDHRA LEGISLATIVE ASSEMBLY.

Thursday, the 22nd March 1956.

The House met in the Assembly Hall, Kurnool, at half past eight of the clock, Mr Speaker (Hon. Sri R. Lakshminarasimham Dora) in the Chair.

QUESTIONS AND ANSWERS.

SHORT NOTICE STARRED QUESTIONS.

Shifting of the Andhra Offices at Madras to Hyderabad.

599-A —

S N Q. No. 1293-A. Q.—SRI V. VISWESWARA RAO:—Will the Hon. the Chief Minister be pleased to state .

(a) whether the Government consider the question of shifting the Andhra Offices that are still at Madras to Hyderabad immediately ; and

(b) if so, when it will be given effect to ?

THE HON. DR B. GOPALA REDDI :—

(a) and (b)

The question of shifting the offices of Andhra Government that are still functioning from Madras City to Hyderabad or elsewhere in Andhra as early as possible is under the active consideration of the Government.

SRI V. VISWESWARA RAO :—అధ్యక్షా, ఈ మధ్యన ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, ఆఫీసులన్నీ కూడా Hyderabad కు మార్చడానికి అవకాశంలేదని, కొన్నిమాత్రమే Hyderabadకు మార్చబడతాయని కొన్ని కర్నూలులోనే ఉంచబడతాయని చెప్పారు. ఇది ఎంతవరకు సత్యం ? ఏఏ ఆఫీసుల Hyderabad కు తీసుకువెడతారు ? ఏఏ ఆఫీసులు కర్నూలులో ఉంచుతారు ?

THE HON. DR. B. GOPALA REDDI :—అది అంతా investigate చేసి చెప్పినమాటకాదు. Hyderabad లోకూడా మనం అనుకున్నంత accommodation లేదు. Board of Revenue అంతా ఒక్కసారిగా మార్చ

డానికి అక్కడ తగినంత accommodation లేదని ఒకవేళ officesకు ఉన్నప్పటికి clerical staff అంతకు accommodation లేదని ఒక్కసారిగా ఇది పరిష్కారం కాదనే భావంలో చెప్పినాము. గుంటూరులోను, బెజవాడలోను ఏవైన కొన్ని ఆఫీసులు పెట్టి move చేయడానికి వీలవుతుందా లేదా అనే విషయాన్నికూడా పరిశీలన చేస్తున్నారు.

SRI A. KALESWAR RAO :—అధ్యక్షా, staff office లన్నీ తలా ఒకచోట ఉండడంవల్ల ప్రజలకు చాలకష్టము. మంత్రులకుకూడా దూరంగా ఉంటుంది గనుక ఆ ఊరికొన్ని ఈ ఊరికొన్ని అని సర్దకుండా అన్నీ హైదరాబాదులో పెడితేనే బాగుంటుందేమోనని ఆలోచించవలసిఉంది కనుక ఇప్పటి నుంచికూడ ప్రయత్నించి అక్కడ తగినటువంటి పెద్ద buildings అద్దెకుపుచ్చుకొని వాటిని బాగుచేయడానికి వానితోపాటు Assemblyని M.L.A Hostel ను అక్కడ పెట్టడానికి ప్రభుత్వం ఏమైన correspondence జరుపుతున్నదా అని Finance Minister గారిని అడుగుతున్నాను.

THE HON. DR. B. GOPALA REDDI :—ఈ విషయంలో అట్టే తొందర చూపించడం న్యాయంకాదేమోననిపిస్తున్నది వారంరోజులన్నా అయిందో లేదో ఈ బిల్లు publish అయి. ఇంకా బిల్లు Pass కావలసిఉన్నది. ఈ లోపలనే అక్కడకుపోయి legal గా ఏమిచేయడానికి వీలులేదు ఈ విషయంలో అట్టే తొందరపడితే ప్రయోజనంలేదు. కాని సాధ్యమైనంతవరకు ఈ ప్రతికూలాలన్ని ఎదుర్కొని ఒకచోటనే కేంద్రీకరింప చేయడానికి ప్రయత్నం చేస్తాము.

SRI P. NARASIMHAPPA RAO.—అంతవరకు Ministers ఇక్కడే ఉంటారు. కాబట్టి వారికి ఏ కాగితం రావలసివచ్చినా చాలదూరం Madras నుంచి రావలసిఉన్నది. కనుక ఆ ఆఫీసులు ఈ 3, 4 మాసాలలోపలనైనా దగ్గరకు రావడానికి ప్రయత్నం చేస్తారాఅని అడుగుతున్నాను.

THE HON. DR. B. GOPALA REDDI.—మేము దర్యాప్తు చేస్తూనే ఉన్నాము. ఈ three towns లోకూడా overcrowding గానే ఉన్నది. మేము మొన్న పోయినపుడు housing problem ఎట్లాఉన్నదని కనుక్కుంటే ఆఫీసరులందరుకూడా చాలవరకు ఇబ్బందిగా ఉన్నదనే చెప్పుతున్నారు. ఈ ఆఫీసులన్ని shift చేసినపుడు clerks కు, Superintendents కు ఇళ్లు కావలసి ఉంటుంది. కాబట్టి దానిని నిదానంగా చూడవలసిఉన్నది.

22nd March 1956]

SRI S. VEMAYYA :—క్రొత్తరాష్ట్రం ప్రారంభించేటప్పుడు అప్పటికప్పుడు తరలించుకోవాలంటే కష్టము అవుతుంది. కాబట్టి ఇప్పటినుంచి Special Officer ను వేసి immediate గా మద్రాసునుంచి office లన్నికూడ తరలించ డానికి ఏమైనా కార్యక్రమము మొదలుపెడతారా అని అడుగుతున్నాను

THE HON. DR. B. GOPALA REDDI :—దానికి Special Officer ను ప్రత్యేకంగా వేయనవసరంలేదు. ఒక్కొక్క ఆఫీసులో ఎంతమంది గుమాస్తాలున్నారో మనకు తెలుసు. జిల్లాలలోను, పట్టణాలలోను ఎంత accommodation ఉన్నదో కలెక్టర్లు చెప్పగలరు. కాబట్టి దానికి Special Officer ను వేసి చేయవలసినటువంటి దర్యాప్తు ఏమిలేదు. ఏమైనప్పటికి సాధ్యమైనంత త్వరలోనే చేయాలనికూడా ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది.

SRI N. C. SESHADRI :—అధ్యక్షా, ఇటీవల ముఖ్యమంత్రిగారు, నెల్లూరులో మాట్లాడుతూ విశాలాంధ్ర ఏర్పడినప్పటికి ఆఫీసులన్ని మద్రాసులోనే కొంతకాలం ఉండాల్సి వస్తుందని చెప్పారు మద్రాసులో ఉంచవలసిన అగత్యం ఏమిఉన్నది ? కనీసం మంద్రాసులోనుంచి మన రాష్ట్రంలోకైనా తరలిస్తామని ఏదైనా హామీఇస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI:—హామీ ఇవ్వడానికి ఏలాటి ఆక్షేపణలేదు ఇదంతా question of accommodation మాత్రమే. ఒక్కసారిగా మన Secretariat, మన ఆఫీసులు అన్నిపోతే అక్కడ buildings లేవు. కట్టడానికి ఎంతకాలం పడుతుందో తెలియదు. మన ways and means position ఏమిటో ఇదంతాకూడా ఆలోచించుకోవలసిఉంది. కాబట్టి దీనిలో తొందరపడితే ప్రయోజనంలేదని మా అభిప్రాయం

SRI V. VISWESWARA RAO:—అధ్యక్షా, accommodation లేదనేది అందరూ అంగీకరించిందే. రెండు రాష్ట్రాలు integrate అయిన తరువాత ఆఫీసులుకూడా కలిసిపోవలసిన అవసరంఉన్నది. ఆ దృష్ట్యా చూసినపుడు ఏ ఆఫీసులు Hyderabad లో ఉండడానికి అవకాశంఉన్నదో ఏ ఆఫీసులు ఇతర పట్టణాలలో ఉండటానికి అవకాశం ఉన్నదో ఈ విషయాన్ని వెంటనే పరిశీలించాల్సిన అవసరంఉన్నది కనుక ఆ విధంగా పరిశీలిస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—పరిశీలించడానికి తగిన ఆదనువచ్చిన పరిశీలనచేస్తారు అంతకు ముందే పరిశీలన చేయడం న్యాయంకాదు.

SRI A. SATYANARAYANAMURTY :—Hyderabad మనకు ముఖ్య పట్టణం అయినట్లు ఖాయమైనది. ఖాయమైనపుడు ఆఫీసులన్ని హైదరా

బాద్ తీసుకు వెళ్లడానికి ప్రభుత్వం ఉద్యుక్తులై ఉన్నారా! లేదా ? ఉంటే ఎప్పటినుంచి ఈ పని ప్రారంభిస్తారనేది స్పష్టంగా చెప్పమని కోరుతున్నాను.

THE HON. DR. B. GOPALA REDDI :—హైదరాబాద్ విషయంలో ఏదో ముహూర్తం నిశ్చయించినారు. గాని ఇంకా కల్యాణం కాలేదు. అంతకు ముందే మనం దర్యాప్తు చేయడం న్యాయం కాదేమో ననిపిస్తున్నది. ప్రభుత్వ ఆఫీసులన్ని హైదరాబాద్‌లో పెట్టడం సర్వ సమ్మతమైనపుడు దానిలో ఆక్షేపణ ఏమిలేదు. కాని accommodation ను బట్టి ఈ విషయాలు ఆలోచించవలసి ఉన్నది.

SRI PILLALAMARRI VENKATESWARLU :— ఇప్పుడు మద్రాసులో ఉండేటటువంటి ఆఫీసులను జూన్ లోపల ఎక్కడ ఉంచుతారో తేల్చక పోయినట్లయితే అక్కడివాళ్ళ పిల్లలు చదువుకోవడానికి ఇబ్బంది కలుగుతుంది. కనుక June లోపల ఏదో ఒకటి decide చేస్తారా అని అడుగుతున్నాను.

THE HON. DR. B. GOPALA REDDI :—ఎక్కడ Capital ఉంటే అక్కడే ఆఫీసులన్ని ఉండాలని decide అయింది కాని "Question of Accommodation and Convenience" అడ్డంవస్తుంది. అందువల్ల జూన్ లోపల ఏదైన తేల్చడానికి వీలైతే తప్పకుండా ప్రయత్నం చేస్తాము.

Memoranda from the Guntupalli Ayacutdars.

599-B.—

S N Q. No. 1305-A. Q.—SRI V. VISWESWARA RAO :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state

(a) whether the Government received any memoranda from the Guntupalli (Vijayawada Taluk), Pumping Ayacutdars requesting the Government to take over their pumping installation ;

(b) whether the Panchayatdars and General Body of the project passed a resolution requesting the Government to take over the pumping installation ; and

(c) if so, the action taken thereon ?.

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) The answer is in the affirmative.

(b) The answer is in the affirmative.

(c) The Government have called for a report from the Collector through the Board of Revenue. The Board's remarks are awaited

SRI V. VISWESWARA RAO.—అధ్యక్షా, సంవత్సరం క్రితమే ఆయకట్టుదారులు అంతా కూడా ప్రభుత్వానికి మహజర్ ఇచ్చారు. Society కూడా తీర్మానాన్ని pass చేసి పంపించినారు. Central bank కూడా తీర్మానాన్ని పాస్ చేసి పంపించింది. కాని ఇప్పటికే చాల ఆలస్యం అయినది కాబట్టి వెంటనే ప్రభుత్వం చర్యలుతీసుకొని స్వాధీనంచేసుకొనేదానికి ప్రయత్నంచేస్తుందా? లేకపోతే క్రొత్త installations అవన్నీకూడా ఏర్పాటుచేయడంలో కొన్ని క్రొత్త ఇబ్బందులు ఏర్పడేపరిస్థితులు ఉన్నాయి. కాబట్టి ఈ season లోనే చర్యలేమైనా తీసుకొంటుందా?

THE HON. SRI N. SANJEEVA REDDI:—లాభనష్టాలను గురించి ఆలోచిస్తున్నారు. అక్కడ పంపింగ్స్ ఖరీదులు ఎంత? వీళ్ల కున్న అప్పెంత? ఇవన్నీ ఆలోచించకుండా తీసుకోవడం చాల కష్టం. ఇదేదో నష్టం వ్యాపారంగా ఉన్నది కాబట్టి జాగ్రత్తగా ఆలోచిస్తాము.

SRI P. SREERAMULU ::—ఈ Registered Societies నడిపించే pumping schemes గవర్నమెంటు తీసుకోడానికి conditions ఏమిటో, Deputy Chief Minister గారు తెలియజేస్తారా?

THE HON. SRI N. SANJEEVA REDDI:—వాటి assets, liabilities లో ఉన్నటువంటి position ఆలోచిస్తారు. Assets, liabilities అవంతా బాగా అనుకూలంగా ఉంటే ప్రభుత్వానికి నష్టమురాదు అని తోచితే, త్వరగా తీసుకొంటారు, లేకపోతే, అది దీర్ఘంగా ఆలోచించవలసియుంటుంది.

SRI PRAGADA KOTIAH :—అధ్యక్షా, నూతనంగా ఈ pumping intallations ప్రభుత్వము take up చేసేవిధాన మేదైనా ఉన్నదా అండి.

THE HON. SRI N. SANJEEVA REDDI :—నూతనంగా తీసుకొన్న pumping schemes కొన్నిఉన్నాయి. దొంగడ్డ అలాంటివి. Original గా గవర్నమెంటే start చేయడానికి ప్రయత్నంచేస్తుంది. కాని ఇదివరకు 10 యేళ్లుగా నడుస్తూ ఉన్నటువంటివాటిలో పాత engines వాటిని, వారి అప్పులతోసహా స్వాధీనం చేసుకొమ్మని అంటున్నారు. కాబట్టి జాగ్రత్తగా ఆలోచించవలసియుంటుంది.

SRI S. VEMAYYA :—ఈ memorandum ప్రభుత్వానికి ఎప్పుడు అందింది ? ఎప్పుడు ఇది Revenue Board కు పంపించారు? ఫలానా తేదీన పంపవలసిందని Revenue Board వారికి ఏదైనా ఆదేశము పంపినారా?

THE HON. SRI N. SANJEEVA REDDI :—ఇది దాదాపు సంవత్సరం క్రిందట వచ్చిందేమో అనుకొంటాను. ఇంకా కొంతకాలము జరుగవచ్చు. అంత తొందరపడి చేయవలసిందిగాని, ఏదో ప్రమాదము వచ్చేదిగాని కాదు. ఆ Co-operative Society నడుస్తు ఉన్నది. ఆస్తులకన్నా అప్పులు దాదాపు సమంగానే ఉన్నాయి. ఈ పరిస్థితులలో దీనివిషయం జాగ్రత్తగా ఆలోచించాలి. వారు ఎకరాకు ఎంతడబ్బు ఇస్తారో, maintenance కు ఎంత అవుతుందో ఇవన్నీ నిదానంగా ఆలోచించాలి. అందులో lease ఉన్నది. పైరులన్నీ సాగు చేస్తున్నారు. ఏదో ఈ భారమంతా ప్రభుత్వంనెత్తిన పారవేస్తామని వాళ్లలో వాళ్లకు తగాదాలువచ్చి ఈ విధంగా ఆలోచిస్తున్నారు తప్ప ఇందులో ప్రమాదము వచ్చిందేమిలేదు.

SRI V. VISWESWARA RAO:—అధ్యక్షా, వారికి అప్పులు ఉన్నాయి, అప్పులు, లాభాలు అన్ని ప్రభుత్వానికి అప్పజెప్పాలని ప్రయత్నము చేస్తున్నారని మంత్రిగారు సెలవిచ్చారు. అది సరికాదు ఆ సొసైటీకి ఏమి అప్పులు లేవని, అన్నీ వాళ్ళే తీర్చివేశారని, ఉన్నటువంటి liabilities, assets అన్నీ engines తోటి ఇస్తామని వారి memorandum లో ప్రభుత్వానికి తెలియపరచారు.

THE HON. SRI N. SANJEEVA REDDI :—మీరు ఆరకంగా వారు అప్పులులేకుండా ఇచ్చేటట్లు వారమూరోజులలో చేయించండి. నేను పది రోజులలో అది తీసుకొనే ఏర్పాటు చేస్తాను.

Second Language Test for the Upper Subordinate Candidates.

600—

*642 Q.—SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Will the Hon. the Chief Minister be pleased to state .

(a) whether it is a fact that the Second Language Test still continues for the Upper Subordinate Candidates ; and

(b) whether the Government will consider to give up this practice, as we are in Andhra State ?

22nd March 1956]

THE HON. DR B GOPALA REDDI :—

(a) The answer is in the affirmative.

(b) No, Sir.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :—ఇప్రశ్న, ఏకభాషా రాష్ట్రములో, బహుభాషలు నేర్చుకోవలసిన అవసరము ఉద్యోగస్థులకు అంతగా లేదు గనుక, ఆ rule relax చేస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—భారతదేశ ఐక్యత కోసంగా ఏకరాష్ట్రములో ఉన్నప్పటికి విభిన్నభాషలు నేర్చుకోవడం చాలా మంచిదని ప్రభుత్వమువారియొక్క అభిప్రాయము

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— Border areas లో ఉన్నవాళ్లు రెండు, మూడు భాషలు నేర్చుకోవడం కొంతవరకు ఉపయోగకరంగా ఉంటుందేమోగాని, మధ్య ప్రాంతములో ఉన్నవాళ్లకు అటువంటి అవసరము ఉండదు. అయినప్పటికి వారు రెండవ భాష నేర్చుకోనందున, disqualify అవుతున్నారు పోనీ వెంటనే వాళ్ళ increment ఆపకుండా వారికి కొంతగడువు ఇచ్చి ఆలోగా examination pass కొండి అనేవిధంగా చేస్తారా?

THE HON. Dr. B. GOPALA REDDI :—ఆఫీసర్లకు ఈ second language test pass అయ్యేందుకు కొంత time ఇస్తున్నారు. ఆ లోపల వారు అది pass కావలసియుంటుంది. కాని రెండవ భాష అక్కరలేదని మీరు చెప్పే టటువంటి arguments తో నేను ఏకీభవించను. ఏకభాషా రాష్ట్రంలో ఉన్నప్పటికీకూడ, ఇతర భాషలుకూడ నేర్చుకొని వారియొక్క భాషలు విశాలము చేసుకోవడం మంచిదని నా అభిప్రాయము.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—నేను మనవి చేసేది, దీనివల్ల వారి increment stop చేయడం, వారిని disqualify చేయడం కాకుండా, వారికి ఒక అయిదు సంవత్సరములు time, ఇచ్చి అంతలోపల పరీక్ష pass కాకపోయినట్లయితే, increment stop చేస్తామనే విధంగా ఉత్తరువులు చేస్తే వాళ్లకు కొంత అనుకూలంగా ఉంటుంది.

THE HON. Dr. B. GOPALA REDDI :—అయిదు సంవత్సరములు వారిని బాధపెట్టడంకన్నా, తొందరలోనే pass అయి, ఈ బాధ్యతనుంచి విముక్తులు కొండి అని చెప్పడం మంచిదనుకొంటాను. అయిదు సంవత్సరములు time ఇస్తే, అయిదవ సంవత్సరంలో చూద్దామంలే అనుకొంటారు తొందరచేస్తే ఎవరైనా pass చేస్తారు. అయినప్పటికి, ఈ పరీక్ష పాస్ అయ్యేందుకు ఇప్పుడు కూడ కొంత time ఇచ్చినారు.

Kalyana Venkateswara Project in Chittoor District.

601—

* 741 Q.—SRI R B RAMAKRISHNA RAJU :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

the stage at which the project known as Kalyana Venkateswara Project near Narayanavaram in Chittoor District stands at present ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

The Scheme has been examined in a preliminary way and detailed investigation has not yet been taken up.

SRI R. B. RAMAKRISHNA RAJU :—Preliminary way అంటే ఏమో తెలియజేస్తారా?

THE HON. SRI N. SANJEEVA REDDI :—అందాజాగా ఇంత అవుతుందని rough గా investigate చేసి చెప్పుతారు అక్కడికిపోయి detailed గా item by item, acre by acre తీసుకొని ఎంత సాగవుతుందని చేయలేదు Rough గా investigate చేసి, 17 మాత్రమే, చాలా poor return, వస్తుందని అన్నారు. అందులో దానికి చాలా ఇబ్బందులు ఉన్నాయి కూడ. క్రింద ఆర్ని యూర్ రిజర్వాయర్ ఒకటి ఉన్నది. ఈ problems అన్ని ఉన్నాయనే rough estimate వేసి మొదట్లో పంపారు అవి ఆలోచన చేసిన తరువాత అవసరమైతే detailed investigation తీసుకొంటాము.

SRI R. B. RAMAKRISHNA RAJU :—Detailed investigations చేయవలెనని మీరు ఏమైనా ఉత్తరువు ఇచ్చారా?

THE HON. SRI N. SANJEEVA REDDI :—ఇప్పటికి లేదు.

SRI R. B. RAMAKRISHNA RAJU :—అటువంటి ఉత్తరువు ఇస్తారా?

THE HON. SRI N. SANJEEVA REDDI:—Preliminary investigation report అంతా పూర్తిగా చదివిన తరువాత ఆలోచిస్తాము.

Grant of scholarships to Telugu students studying in the school of Arts, Madras.

602—

* 645 Q.—SRI P. RAJAGOPAL NAIDU :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state :

(a) whether any representation was received by the Government regarding grant of Scholarships to Telugu students studying in the School of Arts, Madras · and

(b) if so, the action taken thereon ?

THE HON. SRI K VENKATA RAO .—

(a) Yes, Sir.

(b) The matter was taken up with the Government of Madras and they agreed to permit the Andhra Students to draw their merit scholarships, subject to the condition that the Government of Andhra would reimburse to the Madras Government the cost of scholarships at the end of every year and the suggestion was agreed to by this Government.

అర్హత కలిగినటువంటి ఉపకారవేతనాలు ఆంధ్ర విద్యార్థులు తీసుకోనేట్లు, వారికి మద్రాసు ప్రభుత్వమువారు ఎంతవరకు డబ్బు ఇస్తారో అంత తిరిగి ఆంధ్ర ప్రభుత్వము వాపసు ఇచ్చేట్లు అంగీకారం కుదిరింది. ఆ ప్రకారంగా నడుస్తూంది

Starting of " After-care and Rehabilitation Homes " by the Central Social Welfare Board.

603—

*1025 Q.—SRI S. VEMAYYA :—Will the Hon. the Chief Minister be pleased to state :

(a) whether the Government have received the scheme of central Social Welfare Board about starting of " After-care and Rehabilitation Homes " and " District Shelters " for the adults and juvenile delinquents and women rescued from brothels ; and

(b) if so, the action taken thereon ?

THE HON. DR B. GOPALA REDDI :—

(a) The answer is in the negative.

(b) Does not arise.

SRI S. VEMAYYA :—ఈ Scheme కేంద్ర ప్రభుత్వంవారు రాష్ట్ర ప్రభుత్వాలకుకూడ పంపించినట్లుగా పత్రికల మూలకంగా తెలుస్తున్నది. ఈ ప్రభుత్వానికి అది ఎందువల్ల చేరలేదో తెలుసుకోవచ్చునా ?

[22nd March 1956

THE HON DR. B. GOPALA REDDI :—ఎందుకు చేయలేదో దర్యాప్తు చేస్తాము.

Service Homes for the use of Destitute Women and Deserted Wives in the State.

604—

*788 Q.—SRI P. VENKATASUBBAYYA.—Will the Hon. the Chief Minister be pleased to state :

(a) the number of Service Homes for the use of Destitute Women and Deserted Wives in the State ;

(b) the places where they are started ; and

(c) the amount granted by the Kasturba Gandhi National Memorial Trust to these Institutions so far ?

THE HON. DR. B GOPALA REDDI.—

(a) There is only one (Government) Institution for the use of the Destitute Women and Deserted Wives in the State.

(b) It is located at Seethanagaram (East Godavari District).

(c) The information is not available.

SRI P. VENKATASUBBAYYA :—ఇటువంటి Destitute institutions జిల్లాకు ఒక కేంద్రమైనా పెట్టకూడదా ?

THE HON. DR. B. GOPALA REDDI :—తప్పకుండా పెట్టవచ్చు. ఆర్థిక అభావం లేనప్పుడు.

SRI P. SREERAMULU :—Destitute women కు deserted wives కు ఏర్పాటుచేసినటువంటి ఈ Service Homes ను మంత్రులు ఎప్పుడైనా తనిఖీచేస్తున్నారా ?

THE HON. DR. B. GOPALA REDDI :—నేను ఇదివరకు చేయలేదు. మెంబర్లు ఎవరైనా చేసినారేమో తెలియదు.

SRI S. VEMAYYA :—ఈ వసతి గృహాములలో ఎంతమంది ఉంటున్నారో తెలుసుకోవచ్చా ?

THE HON. DR. B. GOPALA REDDI :—ముప్పైమంది.

22nd March 1956]

SRI P. GUNNAYYA :—ఈ వసతి గృహాలు ప్రతి జిల్లాలోను ఏర్పాటు చేస్తారా లేక ఒక జిల్లాలో నేనా ?

Mr. SPEAKER :—దానికి జవాబు చెప్పారు.

Questions Nos. 605 and 606 may be answered together.

Investigation of the Gadanki—Ammapalli Project in Chittoor District.

605—

*740 Q.—SRI R. B RAMAKRISHNA RAJU —Will the Hon. the Deputy Chief Minister be pleased to state .

(a) the details of the scheme known as Gadanki—Ammapalli Project in Chittoor District ,

(b) whether the scheme as originally proposed has been modified and if so, how and why ,

(c) whether the investigation of the scheme is completed ;

(d) whether estimates have been prepared and if so the cost thereof ,

(e) whether the scheme has been finally sanctioned ; and

(f) whether the scheme will be taken up for execution and if so, when ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) The proposals envisages the construction of a masonry dam by connecting two hillocks situated 1/2 mile north of Ammapalli village in Chittoor District to provide irrigation facilities to 1,600 acres of new land.

(b) No modification of the original scheme has been reported to the Government.

(c) The preliminary investigation of the scheme has been completed and proposals have to be formulated by the local officers.

(d) & (e) Do not arise in view of the answer to Clause (c).

(f) Will be considered by the Government after the detailed plans and estimates are received.

Details of works etc., regarding the Gadanki—Ammapalli Project in Chittoor District

606—

*497 Q.—SRI R. B. RAMAKRISHNA RAJU.—Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) whether the investigation of Ammapalli—Gadanki project in Chittoor District has been completed;

(b) if so, the details about the works comprised in this project and the estimated expenditure on this project;

(c) how many acres of virgin land will be brought under cultivation and how many acres of land already under cultivation will be benefited; and

(d) when this work will be taken up for execution?

THE HON. SRI N. SANJEEVA REDDI.—

(a) The preliminary investigation of the scheme has been completed by the Local Officers.

(b) The proposal envisages the construction of masonry dam by connecting two hillocks situated 1/2 mile North of Ammapalli Village in Chittoor District and the total cost of the scheme is estimated at Rs. 27.35 lakhs.

(c) The scheme is expected to benefit a total extent of 1,600 acres and the details as to how many acres of virgin land and how many acres of existing ayacut will be brought under cultivation, will be known only after localisation is done.

(d) Will be considered by the Government after the detailed plans and estimates are received.

SRI R. B. RAMAKRISHNARAJU.—Dam కు దిగువ ఒక ఆనకట్ట కూడ కట్టవలెనని ముందు ఏదో ఒక scheme లో ఉన్నట్లు వింటిమి. ఆమాట [illegible] ?

THE HON. SRI N. SANJEEVA REDDI.—ఇంకా detailed investigation పూర్తి కాలేదు. ఒక pick up anicut అవసరమేమో అను

కొంటాము. Reservoir వచ్చినతరువాత ఆ నీళ్లు కాలువకు పంపడానికైనాను ఒక pick up anicut అవసరమేమో అనుకొంటున్నాము.

SRI R. B. RAMAKRISHNA RAJU:—దీనికి estimates తయారు కాలేదా ?

THE HON. SRI N. SANJEEVA REDDI.—Rough estimates తయారైయుండబట్టి, 27 lakhs and odd అని అన్నాను. Detailed estimates అన్నీ మళ్లీ చేస్తాము. మొదటిలో on the spot investigate చేయమని చెప్పితే, rough గా చూచిచెప్పతారు. గవర్నమెంటు దానిని examine చేసి, average return వగైరా feasible గా ఉంటె, తరువాత detailed గా investigate చేయడానికి ఎవరినైనా ఒక Assistant Engineer ను వేయడం జరుగుతుంది. దీనికి చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఇది అంతసులభంగా feasible కాదు. Because we are on the border. అటుప్రక్కన మద్రాసు ఉన్నది. ఈ river లో నీళ్లు red hills కు పోతాయి. ఈవిధంగా ఏవేవో ఇబ్బందులు ఉన్నాయి. అవన్నీ నిదానంగా ఆలోచిస్తాము.

Representation from the Andhra Rashtra Municipal Sanitary Maistries' Association.

607—

* 701 Q.—SRI M. RAJA RAM.—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state :

(a) whether any representations were received by the Government from the Andhra Rashtra Municipal Sanitary Maistries' Association regarding their grievances ; and

(b) if so, the action taken thereon ?

THE HON. SRI K. VENKATA RAO :—

(a) Yes, Sir.

(b) The matter is under consideration of the Government

ఎ. ఔనండి.

బి. ఈ విషయాన్నిగురించి ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు.

SRI M. RAJARAM:—అధ్యక్షా, సుమారు యిప్పటికి 18 సంవత్సరాలుగా Sanitary Maistries Association వారు తమ grievances ను గురించి

[22nd March 1956

ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూవస్తున్నారు. వారి అభ్యర్థనలప్రకారము ప్రభుత్వం యింత వరకు వారికోరికలను ఏవేవి మన్నించిందో చెబుతారా ?

THE HON. SRI K. VENKATA RAO:—ఇప్పుడు మొదటిప్రశ్నలో వారిచేసిన విజ్ఞాపనలలోవున్నవారి కోరికలనుగురించి ప్రభుత్వం ఏమిచేసింది అడిగారు. ఏమిచేసింది అనేప్రశ్న మరల పంపిస్తే, చూస్తాము.

SRI M. NAGI REDDI —శానిటరీ మేస్త్రీల పిల్లలకు ఉచితవైద్య సౌకర్యాలను ప్రభుత్వము కల్పించవలసిందిగా వారు ఒక డిమాండుపెట్టారని తెలుస్తున్నది. అదేవిధముగా వారియొక్క పనులనుబట్టి వారు అప్పుడప్పుడు డ్రెస్సుకూడ మార్చుకోవలసిన అవసరము ఉంటుందికాబట్టి, వారికి డ్రెస్సులుకూడ సప్లయిచేయమనిగూడ మరొకడిమాండు పెట్టినట్లు తెలుస్తున్నది. వాటి విషయములోనైనా ప్రభుత్వము ఏమి ఆలోచించింది ?

THE HON SRI K. VENKATA RAO :—ఈమేస్త్రీలు 15 డిమాండ్ల దాకాపెట్టారు. వారు పెట్టింది డిమాండ్లుగాని కోరికలుకావు. అందుచేత యీ డిమాండ్లు అన్నీ ఏవిధంగా పరిష్కరించాలి, అనేదానిని గురించి ప్రభుత్వము ఆలోచిస్తున్నది. విచారణకూడ జరుగుతున్నది. డ్రెస్సులు వగైరాలు అన్నీకూడ యివ్వడము జరుగుతున్నది.

SRI S. VEMAYYA :—మేస్త్రీలు కోరినవి ఏమేమో, ఒక పర్యాయము చదివి వినిపిస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO :—వాళ్లు అడిగినవి దాదాపు 15 దాకా వున్నవి. అవి అన్నీ యిప్పుడు చదవమంటే, కొంతటైము పట్టుతుంది. కాని అధ్యక్షులవారు చదవమంటే, చదవటానికి నాకేమి అభ్యంతరములేదు.

Men's Training College, Rajahmundry.

608—

* 865 Q —SRI T. LAKSHMINARAYANA REDDI :—Will the Hon. the Chief Minister be pleased to state :

(a) whether the Government have received representation from the citizens of Rajahmundry to provide the Men's Training College there with better buildings and more space than the existing one ; and

(b) if so, the action taken thereon ?

22nd March 1956]

THE HON. DR B GOPALA REDDI —

(a) The answer is in the affirmative.

(b) Even prior to the receipt of the representations, the question of constructing new buildings for the Government Training College, Rajahmundry (Men) and acquiring adequate land for the purpose has been engaging the attention of the Government. The finances of the State did not permit the construction of the new buildings so far, but steps are being taken to acquire 35 acres of land for the College.

District Poultry Farm at Cuddapah.

609—

*797 Q.—SRI P. VENKATASUBBAYYA :—Will the Hon the Chief Minister be pleased to state :

(a) the number of birds of different breeds maintained in the District Poultry Farm at Cuddapah ;

(b) the number of improved species of birds and egg distributed to the Public during 1954-55 and 1955-56 upt the end of December ?

THE HON. DR. B. GOPALA REDDI :—

(a) The number of birds of different breeds at the Farm is as follows :

Breed.		Number.
Rhode Island Red	...	1,183
White Leg Horn	...	438
Black Minorca	...	88
Aseel	...	8
Turkey	...	9

(b) The information is given below :

	1954-55	1955-56 (upto 31—12—1955)
1Birds distributed	760	477
2. Eggs	9,159	5,306

SRI P. VENKATASUBBAYYA :—ఈ poultry farm లో ఎన్ని incubators ఉన్నవి? ఈ incubators లో గ్రుడ్లను పెంచి అమ్మేదానికిబదులు, పిల్లలను చేయించటానికి ప్రయత్నించకూడదా?

THE HON. DR. B. GOPALA REDDI :—ఆ farm లో incubators ఎన్ని ఉన్నవో తెలియదు. నోటీసుయిస్తే చెబుతాను. Incubators లో గ్రుడ్లనుమాత్రమే పెంచి, distribute చేయడమేకాకుండా, పిల్లలను చేయించి పెంచటముకూడ జరుగుతున్నది. కాబట్టి రెండువిధాలుగా పనులు జరుగుతున్నవి.

SRI N. K. LINGAM :—ఈ farm వల్ల ప్రభుత్వానికి ఎంత ఖర్చు అవుతున్నది? దానినుంచి ఎంత ఆదాయము వస్తున్నది.

THE HON. DR. B. GOPALA REDDI .—వేరేప్రశ్న వేస్తే చెబుతాను.

SRI CHITAMBARA REDDI :—అధ్యక్షా, కోళ్ళకు అప్పుడప్పుడు Ranicut disease వస్తూ ఉంటుంది. ఇది చాలా పెద్దరోగము దానికొరకు మందులు కావాలంటే, మద్రాసు ప్రభుత్వమునుంచి ranicut vaccine యీ ప్రభుత్వమువారు తెప్పించుకుంటున్నారు అలాంటప్పుడు ధర ఎక్కువ కావడము వల్ల, చాలా ఖర్చుఅవుతున్నది. ఇంత ఎక్కువగా డబ్బుఖర్చు చేసేబదులు, మన State లోనే యీ vaccine ను తయారు చేయించకూడదా?

THE HON. DR. B. GOPALA REDDI:—ఏదో కొద్దిగా ధర ఎక్కువ అవుతుందని, దానికి ఒక పెద్ద institute పెట్టించడమనేది సరియైనపద్ధతికాదు. ఒక్కొక్కసారి మనకు యీ vaccine చౌకగానే దొరకవచ్చు. ఒక్కొక్కసారి ధరఎక్కువకావచ్చు. కాబట్టి, ఈ vaccine అక్కడినుంచి తెప్పించుకుంటేనే మంచిది. ఏమైనప్పటికినీ, యీ విషయములో కొంత ప్రయత్నముకూడ ప్రభుత్వము చేస్తూఉన్నది.

SRI P. GUNNAYYA :—ప్రభుత్వమువారు కోళ్ళను తెప్పించి సప్లయి చేస్తున్నారు. కాని అవి అన్నీ చచ్చిపోవడముకూడ సంభవిస్తున్నది అటువంటప్పుడు కొనుక్కున్నవారికి ప్రభుత్వం ఏదైనా నష్టపరిహారము యిస్తున్నదా?

(No answer)

SRI P. SREERAMULU .—అధ్యక్షా, కోళ్ళ Portfolio యున్నూ, వ్యవసాయ Portfolio యున్నూ యింకా ముఖ్యమంత్రిగారి క్రిందనే ఉన్నవా?

THE HON. DR. B. GOPALA REDDI :—లేదండి. ఈ రెండు portfolios కూడ శ్రీ బులరెడ్డిగారి చేతులలో ఉన్నవి. కాని ఈ ప్రశ్నకు జవాబు నావల్ల అంగీకరించబడ్డది కాబట్టి, దానికి సంబంధించిన file నాకు పంపించారు. అందువల్ల నేను జవాబులు యిస్తున్నాను.

SRI P. VENKATASUBBAYYA :—కోడిగుడ్లకు ఒక్కొక్కటికి నాలుగు అణాలు అయినందువల్ల, గుడ్లకు డిమాండు ఎక్కువగా రావడములేదని అంటున్నారు. అటువంటప్పుడు, గుడ్లధర తగ్గించటానికి ప్రభుత్వము ప్రయత్నిస్తుందా ?

THE HON. DR. B. GOPALA REDDI :—ఈ విషయమును గురించి అట్టే, ఆలోచిస్తామని చెప్పటానికి వీలులేకుండా ఉన్నది.

Deputing persons to foreign countries to get training under National Water Supply Scheme and Sanitation.

610—

*910 Q.—SRI S. VEMAYYA .—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state :

whether this Government deputed any person to foreign countries to get training under National Water Supply Scheme and Sanitation this year ?

THE HON. SRI K. VENKATA RAO :—

No, Sir.

SRI S. VEMAYYA :—ఈ ట్రైనింగు కోసము కొంతమందిని విదేశాలకు పంపించే అవసరము మన రాష్ట్రమునకు సంబంధించినంతవరకు లేదని ప్రభుత్వము భావించిందా ?

THE HON. SRI K. VENKATA RAO :—ఈ సందర్భములో అలాంటి అవసరము అట్టేలేదని అనుకున్నాము. ఎందుకంటే, యీ విషయములో అనుభవము కలిగినవారు ఉన్నారు. అయినప్పటికిన్నీ ఇది short deputation గనుక వారిని సిఫార్సుచేశాము. వారిని పంపించే బాధ్యతఅంతా కేంద్రప్రభుత్వము వారిదే.

SRI M. NAGI REDDI :—మనకు యిక్కడ బాగా అనుభవము కలవారు ఉన్నారని మంత్రిగారు సెలవిచ్చారు. కాని యీస్కీము వచ్చినతరువాత,

దానిమీద ఒకదిమ్మెడుఎత్తు పనికూడ జరగలేదు. దీనినిబట్టి, అది అనుభవముయొక్క లోపమా, లేకపోతే ప్రభుత్వముయొక్క లోపమా, యిందులో ఏదో మంత్రిగారు సెలవిస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO :—మొట్టమొదటి లోపము అక్కడఉన్న శాసన సభ్యులది వారిని ఒక కమిటీగా వేసి యీ విషయము తేల్చమని అంటే, తేల్చకుండా ఆలస్యము చేయడమువల్ల యీ విధముగా ఆలస్యము ఏర్పడ్డది. మొదటి పంచవర్ష ప్రణాళిక పూర్తికావడమువల్ల, వారు చేసిన నిర్ణయాల ప్రకారము వారిని విదేశాలకు పంపించి, కావలసిన సామగ్రిని తెప్పించుకోడానికి అవసరము ఏర్పడడమువల్ల కేంద్ర ప్రభుత్వమువారు యిస్తున్న డబ్బు సకాలములో మనకు కావలసినంతమటుకు జమకట్టక పోవడమువల్ల, యీ ఆలస్యము జరిగినది కాని, యిక్కడ ఉన్నవారి శక్తి సామర్థ్యాల లోపముకాని, యీ ప్రభుత్వముయొక్క లోపముగాని ఎంతమాత్రము కాదు.

SRI S. VEMAYYA :—National supply అంతాకూడ యింతకు ముందు రెవిన్యూ డిపార్టుమెంటువారి క్రింద ఉన్నది. ఇప్పుడు యిది Health Department క్రిందకు వచ్చిందా ? లేకపోతే దానికి ఏర్పడిన Technical Personnal అంతా యీ Health Department యాజమాన్యము క్రింద ఉంటారా ?

THE HON. SRI K. VENKATA RAO :—దీనికి వేరె ప్రత్యేకమైన సెక్షను ఒకటి appoint చేశాము. దీనికి శానిటరీ ఇంజనీరు ఉంటారు. ఆయన క్రింద యీ డిపార్టుమెంటు పని అంతాకూడ జరుగుతూ ఉంటుంది.

Use of the forest lands for grazing purposes.

611—

* 683 Q.—SRI M. RAJESWARA RAO :—Will the Hon. the Chief Minister be pleased to state :

whether there are any orders of the Government permitting the use of the forest lands for grazing purposes and the use of fuel by poor people for domestic purposes ?

THE HON. DR. B. GOPALA REDDI :—

Yes, Sir. Grazing, except goat browsing, is allowed in the Reserved Forests as well as in the taken-over Estate

and Panchayat Forests on permit system at the following rates :

1. Buffalo 0-12-0 per head
2 Cow 0- 6-0 ,,
3. Sheep 0- 3-0 ,,

As regards the use of fuel by poor people for domestic purposes, the position is indicated below

(1) *Reserved Forests* —The demand for small timber and fuel etc., from the villagers is met from coupes sold to the contractors who are bound to supply the produce to the public at concessional rates.

(2) *Taken-over Estate forests* —The villagers are allowed the concession of removing fuel etc , either free of charge or on payment of seigniorage fees in accordance with the practice in vogue before the transfer of the Estate forests to the Forest Department.

SRI D. KONDAYYA CHOWDARY —అడవి ప్రాంతాలలో ఉండే గ్రామాలచుట్టూ అడవిని reserve చేస్తే కొంచెము ప్రదేశముకూడ పశువులుగాని, మేకలు వగైరాలుకాని మేయటానికి వీలులేకుండా చేస్తున్నారు. దీనివల్ల అక్కడ గ్రామాలలో ఉండే రైతులు చాలా యిబ్బంది పడుతున్నారు. పశువులు మేకలు వగైరాలు మేయటానికి వేరే స్థలములేదు. ఈ విషయము ప్రభుత్వముయొక్క దృష్టికి తెచ్చినప్పుడు ఆ గ్రామము చుట్టు ప్రక్కల ఒక మైలువరకూ వదలి పెట్టుతాము. పశువులు మేకలు వగైరాలు మేయవచ్చునని చెప్పారు కాని యింతవరకు ఆ విషయములో ప్రభుత్వము ఏమి చేసింది తెలియలేదు. ఈ విషయములో ఉత్తరువులు పంపించారా?

THE HON. DR. B. GOPALA REDDI —నేను చెప్పింది ఒక మైలు అంటే, కచ్చితముగా ఒక మైలు అనే కాదు. ఎక్కువ తక్కువలుకూడ ఉండవచ్చు. అయినప్పటికిని ఒక్కొక్క గ్రామములో ఎన్ని పశువులు, మేకలు, గొర్రెలు, ఉంటవో లెక్క చూచుకొని, అక్కడ రైతులకు ఏ విధంగాను యిబ్బంది కాకుండా చేయటానికి ప్రభుత్వము ప్రయత్నిస్తున్నది. ఈ మధ్య Chief Conservator of Forests తోకూడ నేను మాట్లాడాను. కాని యీ విషయములో చాలా సిబ్బంది కావాలన్నారు. ఆ సిబ్బందినికూడ నిర్ణయించి, ఏర్పాటు చేయబోతున్నాము. ఏ ఏ గ్రామాలలో ఎన్నెన్ని పశువులు, గొర్రెలు, మేకలు

ఉన్నవి. యింకా యితర statistics ను సేకరించటానికి కొంత కాల విలంబనం జరుగుతే జరగవచ్చు. కాని యిది అంతా సాధ్యమైనంత త్వరలోనే చేయడానికి ప్రభుత్వము చూస్తున్నది.

SIR M. NAGI REDDI :—Grazing permits యిచ్చేటప్పుడు ఒక్కొక్క forests లో కొంత limit పెట్టడమనేది యిదివరకే ఆశించాము. కాని ఎక్కువగా లంచాలు యిచ్చినవారికి, ఒక రకంగాను, లంచాలు యివ్వనివారికి యింకొక రకంగాను పర్మిట్లు యివ్వడము జరుగుతున్నది. కాని మొత్తముమీద చూస్తే, అందరి గొర్రెలు, పశువులు మేయడముకూడ జరుగుచున్నది. దీనివల్ల ప్రభుత్వానికి నష్టము వస్తున్నది. రైతులకు, కొందరికి యీ indirect benefit అయినా దొరకడము లేదు. ఇబ్బందులుపడేవారు పడుతూనే ఉన్నారు. లాభము పొందేవారు పొందుతున్నారు. కాబట్టి పశువులు, గొర్రెలు, మేకలు, అన్నింటికిగూడా ఆ గ్రామాలో ఉండేవి యావత్తుకూ, పర్మిటు యివ్వటానికి ప్రభుత్వము ఆలోచించుతుందా ?

తరువాత boundaries, charges విషయములో ఒక సమావేశము జరుపుతామని అన్నారు. ఈ సమావేశము ఎప్పుడు జరుపుతారో మంత్రిగారు సెలవిస్తారా ?

THE HON. DR. B. GOPALA REDDI :—నాగిరెడ్డిగారు చెప్పినట్లు, అన్ని పశువులు, గొర్రెలు మేకలు అడవిలో మేస్తూనే ఉన్నవికాబట్టి, అన్నింటికి పర్మిటు యివ్వమని అన్నారు. ఆవిధంగా చేయడము న్యాయముకాదేమోనని అనుకుంటాను. అక్కడ ఏదైనా ఒక ఎకరం ఉంటే, అందులో వెయ్యిపశువులకు పర్మిటుయిస్తే, అన్నీచేరి ఒకరోజులోనే మేసిపోతవి. కాబట్టి అన్నింటికి పర్మిటు యివ్వటము న్యాయముకాదు. అక్కడ ఉండేస్థలమునుబట్టి, పశువులనుబట్టి నిర్ణయించవలసియున్నది.

ఈ శాఖ యిప్పుడు ఓబులరెడ్డిగారిక్రిందకు వచ్చిందికాబట్టి, యీ సమావేశము విషయము ఎంతత్వరలో ఏర్పాటుచేస్తే బాగుంటుందో, వారితో సంప్రదించి సాధ్యమైనంత త్వరలో సమావేశము జరిగేటట్లుగా చూస్తాము.

SRI. R. B. RAMAKRISHNA RAJU :—ప్రజలకు వంటచెరుకువగైరాలు తెచ్చుకోటానికి free permit యిచ్చామని అన్నారు. ఇప్పుడు మా జిల్లాలో మాప్రాంతములో ఆ వంటచెరుకుకూడ తీసుకోకుండా యిబ్బందిపరచుచున్నారు. దానికి మంత్రిగారు ఏమి చెబుతారు ?

22nd March 1956]

THE HON. DR. B. GOPALA REDDI :—దీనికంటేకీ కూడ అక్కడ Forest Advisory Committee అనేది ఒకటి పెట్టుకొని, అక్కడ రైతులకు స్థానికంగా ఉండే యిబ్బందులు అన్నీ తొలగించుకోటానికి కూడా యీ సమావేశము సాధ్యమైనంత త్వరలో జరపటానికి ప్రభుత్వము ప్రయత్నిస్తున్నది. త్వరలోనే సమావేశము జరుగుతుందని ఆశిస్తున్నాను.

SRI N. P. CHANGALRAYA NAIDU :—జమీందారీ ప్రాంతాలలో ఈ reserve forest lineలు ఇప్పుడువేస్తున్నారు. గ్రామాలపక్కనే వేస్తున్నారు. చిత్తూరుతాలూకా, పెనుమూరుఫిర్కాలో శెట్టివానిఒడ్డు అని ఉన్నది. రోడ్డు ఒకటే అడ్డం. రోడ్డుకి ఒకవైపు ఇండ్లున్నవి. రెండోవైపు reserve forest ఉంది. గొడ్లు విడిచిపెట్టారంటే దినం అందులోకిపోతాయి. Pound కి తోలుతున్నారు. ఆవిషయమై ఏదైనా ఆలోచిస్తారా ?

THE HON. DR. B. GOPALA REDDI :—ఏవిధమైనటువంటి అసౌకర్యం లేకుండా చేయడానికే ప్రయత్నం చేస్తున్నాం. ఆలోచిస్తున్నాం, కృషి చేస్తున్నాం. అన్నీ చేస్తున్నాం.

SRI G. YELLAMANDA REDDI :—ఈ taken over estatesలో ప్రభుత్వం auction పెట్టి వసూలుచేయడంమూలంగానూ, ఇంకొకవైపు Forest Department వారు permit system పెట్టి వసూలుచేయడం మూలంగా, ఈ రెండువైపులా వసూలుచెయ్యడంతో కొన్నిగ్రామాలలో సకాలంలో చెల్లించలేదని కేసులుపెట్టారు Forest Department వారు. అందువల్ల ప్రభుత్వం కనీసం ఆకేసులైనా ఎత్తివేయడానికి ఆలోచిస్తారా ?

THE HON. DR. B. GOPALA REDDI :—ప్రభుత్వంపని కేసులు withdraw చెయ్యడమేనా ? అన్నీ ఆలోచించే కేసులు పెడుతూవుంటారు. జరిగే పని సక్రమంగా జరగాలి కాని కేసులుపెట్టడం, మళ్ళీ withdraw చెయ్యడం బాగుండదు.

SRI M. MATCHARAJU :—మా ఏజన్సీప్రాంతాలలో reserve un-reserve కేటాయింపులు సరిగాలేవు. Un-reserve లో పశువులను మేపుకోడానికి, reserve ని వేరుచేయించడానికి Planning Officer నివేసి అది సరిచేస్తారా ?

THE HON. DR. B. GOPALA REDDI :—ఓ ! తప్పకుండా.

SRI N. K. LINGAM —ఈ కొండలప్రాంతానికి దగ్గరగా పల్లెటూళ్లు దండిగా ఉన్నాయి. నందికొట్కూరు తాలూకాలో ఆ ప్రాంతాలలో కొండచెంచులు లంబాడీలు నివసిస్తున్నారు. వారు పశువులను ఎక్కువగా ఉంచుకోవడంచేత, ఈ పశువుల మేతకోసమై ఒక్కొక్కట్టుకు వెళ్ళి గడ్డికోసుకుని వచ్చేటప్పుడు రహదార్లు వసూలుచేస్తూ వారిని బాధపెడుతున్నారు. ఈ లంబాడీలకు వేరే వృత్తి లేదుకనక, నెత్తిమోపులు కట్టెలు తెచ్చికుని అమ్ముకొని జీవిస్తున్నారు కనుక, ఆ నెత్తిమోపులకు రహదారి వసూలుచేయకుండా, ఈ గడ్డికూడా free గా తెచ్చుకోడానికి ప్రభుత్వం ఏమైనా ఏర్పాటుచేస్తుందా ?

THE HON. Di. B. GOPALA REDDI —ఈ లంబాడీలకు కావలసిన సౌకర్యాలు కలగచేయడానికీ, వారి జీవనోపాధి సక్రమంగా జరిపించడానికికూడా ఏమిచెయ్యాలో గవర్నమెంటు ఆలోచిస్తోంది.

SRI S. K. V. KRISHNAVATHARAM — Forest administration లో నే చాలా లోపాలున్నాయి. ఇవన్ని thorough గా enquire చేసే నిమిత్తం ఈసభలోయున్న మెంబర్లతో ఒక కమిటీవేసి దాన్ని గురించి thorough enquiry జరిపించి forest administration ను overhaul చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందా ?

I want that a committee should be appointed to enquire into the defects in the Forest Administration.

THE HON DR B GOPALA REDDI —
We will consider the proposal.

SRI ERAGADA KOTIAH :—ఇంతకుపూర్వం Agency ప్రాంతాలలో ఉన్న అడవులలో hill tribes అందరూ customary గా సీనియరేజి చెల్లించి produce అమ్ముకునేవారు. ఇప్పుడు దానికి contract system introduce చేశారని తెలుస్తున్నది. అది యదార్థమేనా ? ఐతే ఎందువల్ల introduce చేశారు ?

THE HON. Di. B. GOPALA REDEI :—I want notice.

SRI S. VEMAIYA .—ఈ సీనియరేజిరేటు లోగడ బాడిచెట్టుకు 2—8—0 ఉంటే ఇప్పుడు 7—8—0 చేసినట్లు తెలుస్తుంది. లోగడ ఉన్నట్లుగా తగ్గించడానికి ప్రభుత్వం ఆలోచిస్తారా ?

22nd March 1956]

THE HON. DR. B. GOPALA REDDI :—General market conditions అన్నీ చూచుకుంటే, అన్నిటి ధరలూ ఎక్కువవుతూ ఉన్నప్పుడు ఆదివాసీలు సంపద ధరమాత్రం అట్లనే ఉంటే అది న్యాయంగా ఉంటుందా ?

SRI P. NARASIMHAPPA RAO :—Forest thanas వారు, forest లో నుంచి కట్టెలుగాని, ఇంకేమైనాగాని వస్తె check చేసి పట్టుకోవచ్చును. రైతువారీపట్టాభూములలోనుంచి రైతులు చెట్లువగైరా కొట్టి అమ్మకానికి తీసుకుపోతే అవికూడా పట్టుకుని, బళ్లు seize చేసి అల్లరిపెడుతున్నారు. ఆ తొందరలేకుండా చెయ్యడానికి మంత్రిగారు ప్రయత్నంచేస్తారా ?

THE HON. DR. B. GOPALA REDDI :—అటువంటి కేసులుంటే ప్రభుత్వంవారిదృష్టికి తీసుకురండి. తప్పకుండా చర్యతీసుకుంటాం.

SRI S. VEMAYYA :—Taken over estate villages లో రైతులు green manure తెచ్చుకోడానికి liberal గా permit లు ఇవ్వడం లేదు. లోగడ ఉన్నట్టుగానే ఎరువుకుగాను ఈ green leaves ఇచ్చేటట్లు ప్రభుత్వంవారు ఉత్తరువులు ఇప్పిస్తారా ?

THE HON. DR. B. GOPALA REDDI :—Green manure పేరుతో చెట్లు కొట్టడంకూడా జరుగుతోందని మనకు తెలిసినవిషయమే. Green manure ఎంత ఇవ్వడానికి వీలవుతుందో అది ఇవ్వడానికి ప్రభుత్వంవారు ఆలోచిస్తారు.

SRI M. NAGESWARA RAO :—గతంలో ఈ estates, జమీందార్ల క్రింద ఉన్నప్పుడు ఒకకాని లేక అర్ధణా చెల్లించి పేదవాళ్లు కట్టెలుతెచ్చుకొని, అమ్ముకుని జీవించేవారు. ఇప్పుడు estates ప్రభుత్వం తీసుకున్నతరువాత తలమోపు బరువు కట్టెలు తెచ్చుకుంటే కేసులుపెట్టి ఎక్కువ జరిమానాలువేసి ఏజన్సీప్రాంతాలలో పేదప్రజలను చాలా హింసిస్తున్నారు. ఆ విధానాన్ని మార్చుకుని తిరిగి కానో, అర్ధణో పన్నుచెల్లించేపద్ధతిని ప్రభుత్వంవారు అవలంబిస్తారా ?

THE HON. DR. B. GOPALA REDDI :—సాంప్రదాయసిద్ధంగా అక్కడ ఏలాంటి ఆచారం ఉన్నదో, దాన్నే అమలులో పెట్టమని మా ఉత్తరువులు. అక్కడక్కడ ఈ ఉత్తరువులు ఉల్లంఘిస్తున్నారని తెలుస్తున్నది. ఆ విషయం ప్రభుత్వంవారు ఆలోచిస్తారు.

SRI P. BAPAYYA :—జమీందార్లు తమజమీందారీలను ప్రభుత్వానికి స్వాధీనపరచేటప్పుడు అక్కడున్న అనేకమైన అడవులను తమ స్వంతపట్టాలక్రింద

పెట్టుకున్నారు. కాని అవన్నీ ఇప్పటికీ అడవులుగానే ఉన్నాయి. వాటిని ఇప్పుడు Forest Act క్రింద అడవులుగా పరిగణిస్తున్నారా, లేక పట్టాభూములుగా ఉంటున్నాయా? ప్రభుత్వం సెలవిస్తారా?

THE HON. DR. B. GOPALA REDDI :—ఒకచోట పట్టాగా ఉండవచ్చును. ఒకచోట forest land గా ఉండవచ్చును. General గా answer చెప్పడానికి వీలులేదు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—ఇప్పుడు గ్రామాలలో చెట్లుకొట్టుకుని బస్తీలకు తీసుకువెడితే Forest Act ప్రకారం District Forest Officer permission కావలసివస్తోంది. District Forest Officer దగ్గరకు ముందుగావెళ్ళి permit పుస్తకంకొని తెచ్చుకుని, ఇక్కడ వ్రాసుకుని తనతోపాటు తీసుకుపోవాలి. ఆ District Forest Officer వీళ్లకు అందరు. అందువల్ల చాలా ఇబ్బందిపడుతున్నారు కనుక ఈపద్ధతి మార్చి, ఊళ్లోగాని, పొలంలోగాని చెట్లుకొట్టుకున్నా అది తీసుకుపోడానికి అభ్యంతరంవస్తోంది. కనుక Revenue Inspector కు గాని, గ్రామ ఉద్యోగస్థులకుగాని ఈ permit ఇచ్చే అవకాశం కల్పిస్తారా? D. F. O. దగ్గరకుపోవడం అంటే చాలా ఇబ్బంది పడుతున్నారు.

THE HON. DR. B. GOPALA REDDI :—ఈవిషయమై Budget general discussion లో కూడా వచ్చింది. దానివిషయమై గవర్నమెంటువారు ఆలోచిస్తున్నారు.

SRI Y. ADINARAYANA REDDI :—ఈ మంత్రులు ఆలోచిస్తామని చెప్పేవన్నీ ఆంధ్రరాష్ట్రంలో తేలకపోయినా అవతలైనా పరిష్కారం అవుతాయా?

THE HON. DR. B. GOPALA REDDI :—అవతలంటే ఎక్కడ? స్వర్గలోకంలోనా? అవుతాయి. తప్పకుండా అవుతాయి.

SRI P. GUNNAYA :—ప్రభుత్వంవారు అరణ్యాలు పెంచుతున్నారు. అందులో పెద్దపులులూ అవీ పెంచడానికి ఏదో resolution pass చేశారు. అడవుల ప్రక్కనున్న గ్రామాలనుంచి పొయ్యిలోకి కట్టెలుతెచ్చుకోడానికి వెడితే ఆ పులులు మనుష్యులను తింటున్నాయి. అట్లా చచ్చిపోయినమనుష్యుల కుటుంబాల జీవనోపాధికై compensation ఏమైనా ఇవ్వడానికి ప్రభుత్వంవారు ఏర్పాటుచేసారా ?

22nd March 1956]

THE HON. SRI K. VENKATA RAO :—ఆ మనిషి కా? ఆ మనిషి తరువాత ఉన్నవాళ్ళకా?

SRI P. GUNNAYYA :—పూజ్యులు కళా వెంకట్రావుగారి ఆరోగ్యం బాగా ఉన్నదా? లేక మళ్ళీ Hospital కు వెడతారా?

THE HON. SRI K. VENKATA RAO :—నేను పెద్దపులుల చేతుల్లో పడలేదు. కనుక నా ఆరోగ్యం ఇంకా బాగా నే ఉంది.

[*Note* :—Asterisk * at the commencement of a speech denotes revision by the Member].

II. BUDGET FOR THE YEAR 1956-57.—(contd.)

Voting of Demands for Grants for 1956-57.—(contd.)

(1) Demand XXVI—Civil Works—Grants-in-aid.

MR. SPEAKER :—We have already discussed about roads yesterday at some length. So why not we reduce the time to one hour for this demand to-day?

SRI P. SUNDARAYYA :—I have no objection to reduce it to one and a half hours.

MR. SPEAKER :—All right, I shall call the Hon. Member to speak at 11 a.m.

*THE HON. SRI A. B. NAGESWARA RAO :—Mr. Speaker, Sir, on the recommendation of the Governor I beg to move—

> That Government be granted a sum not exceeding Rs. 21,34,600 under Demand XXVI—Civil Works—Grants-in-aid.

అధ్యక్షా, 26 పద్దుక్రింద Civil works grant రు. 21,34,600లు sanction చేయవలసిందిగా సభవారిని కోరుతూ కొద్ది వివరాలు మనవిచేస్తాను. నిన్నటి రోజున Civil works రోడ్లు గురించి ఉపముఖ్యమంత్రిగారు తెలియచేశారు. స్థానిక సంస్థలకు సంబంధించినంతవరకు Village communications, major district roads, road bridges 5,6 రకాలయిన grants ఉన్నాయి. ఇదివరలో ఆర్థికస్థితి బాగా ఉన్నరోజుల్లో Composite state లో ఉండగా చాలా సొమ్ముఖర్చు చేయ

Sri A. B. Nageswara Rao] [22nd March 195

బడింది. ఆంధ్రస్టేటు వచ్చినతరువాతకూడా ఎక్కువసొమ్ము ఖర్చుచేయబడింది. కాని ఆర్థికపరిస్థితినిబట్టి క్రమేపీ ఆ సొమ్మునుకూడా తగ్గించవలసిఉంటుంది. సుమారు 4,300 మైళ్లువరకు రోడ్లు జిల్లాబోర్డుల అధీనంలో ఉన్నాయి. ఇప్పుడు సుమారు 2300 మైళ్లుమాత్రమే Dt. Boards క్రింద ఉన్నాయి. తక్కినవి అన్నీ Government highways క్రింద తీసుకున్నారు. National highways, state highways, major district roads, Village communications ఉన్నాయి. ఇందులో National highways కు కేంద్రప్రభుత్వం డబ్బు ఇస్తుంది. State highways కు రాష్ట్రప్రభుత్వం డబ్బు ఇస్తుంది. జిల్లాబోర్డు రోడ్లు, Village communications కూడా మొత్తంమీద ప్రభుత్వానికి పూర్తీ ఉన్నరోడ్లు, పోతే maintenance చేయడంలో స్థానికసంస్థలకు ఎక్కువ బాధ్యతఉన్నది. అందుచేతనే ఆర్థికపరిస్థితినిబట్టి స్థానికసంస్థలకు వీలైనంతవరకు Grants ఇవ్వడం తటస్థించింది. మొన్న జిల్లాబోర్డులను ఎత్తివేసిన తరువాత Special officers చేతులలోపెట్టిన తరువాత కంట్రాక్టర్లకు బాకీలక్రింద 1954-55 లో సుమారు 9 లక్షల 80 వేలు రూపాయిలు Grants గా ఇవ్వబడింది. 1955-1956 సంవత్సరములో సుమారు 9 లక్షల 90 వేల రూపాయలు ఇవ్వబడింది క్రిందటి సంవత్సరం మామూలు District board రోడ్లకు 5 లక్షల 50 వేల రూపాయలు ఇచ్చారు. ఈ సంవత్సరంకూడా 5 లక్షల 50 వేల రూపాయలు provide చేయబడింది. Central road development grant క్రింద సుమారు 5 లక్షలు క్రిందటి సంవత్సరం ఖర్చుచేయబడింది. ఈ సంవత్సరంకూడా 5 లక్షలు దానికి provision చూపించబడింది. తరువాత రాయలసీమలోను శ్రీకాకుళం జిల్లాలోను కరువుకాటకాలవలన పని చూపించడానికి famine roads వేయబడ్డాయి. క్రిందటి సంవత్సరం రాయలసీమలో 2 లక్షల రూపాయిలు ఖర్చుచేయబడింది. Village communications కు పంచాయితీలకు 5 లక్షల 50 వేల రూపాయిలు ఇవ్వబడింది. I. G. గారికి 3 లక్షల రూపాయిలు ఇవ్వబడింది. లక్షా 50 వేల రూపాయిలు Major district boards roads కోసం ఇవ్వబడింది. ఈ సంవత్సరంకూడా ఆర్థికపరిస్థితినిబట్టి సుమారు 3 లక్షల 1000 రూపాయలు Village communications కు ఇవ్వబడింది. 5 లక్షల 50 వేల రూపాయిలు Major district board roads కు ఇచ్చారు. Grants in aid గా Road bridges క్రింద 1955-56 సంవత్సరంలో రు. 4,35,600 లు సుమారు ఖర్చుచేయబడింది. ఇవన్నీ ఆర్థిక పరిస్థితినిబట్టి ఎక్కువ చేయాలని అభిప్రాయం ఉన్నా రోడ్లు బాగాలేవని తెలిసినా ఆర్థికపరిస్థితినిబట్టి మాత్రమే కొద్ది సొమ్ము [illegible] ఇవ్వబడింది. ఎప్పటికైనా ఆర్థికపరిస్థితి బాగుంటే తక్కినరోడ్లుమీదికి

22nd March 1956] [Sri A. B. Nageswara Rao

జిల్లాబోర్డు పంచాయితీరోడ్లను చేయాలని ప్రభుత్వ అభిప్రాయం. మీ అందరికి ఎంత తెలుసునో మంత్రులకు అంతే తెలుసును. మంత్రులకుకూడా అన్ని జిల్లాలలోను తిరిగి నష్టపడు రోడ్లు బాగాలేవని తెలుసును. తెలిసినా సొమ్ము లేకపోవడం వల్లంగా ఏమీచేయలేని పరిస్థితులున్నాయి. Cut motions ఉపసంహరించమని ఈ Demand ను sanction చేయవలసిందిగా కోరుతున్నాను.

Mr SPEAKER .—Motion moved

'That Government be granted a sum not exceeding Rs 21,34,600 under Demand XXVI—Civil Works—Grants-in-aid.'

Sri VAVILALA GOPALAKRISHNAYYA .—Mr. Speaker, Sir, I beg to move .

To reduce the allotment of Rs 21,34,600 for Civil Works—Grants-in-aid by Rs 100.

జిల్లాబోర్డుకు అచ్చంపేట, పత్తేనపల్లి రోడ్డు మరమత్తుకు కోరిన 3 లక్షలు యిప్పించవలెనని.

Sri M. NAGI REDDI :—Mr. Speaker, Sir, I beg to move .

To reduce the allotment of Rs. 21,34,600 for Civil Works—Grants-in-aid by Rs. 100.

వయోజన ఓటింగు పద్ధతిపై జిల్లాబోర్డు ఎన్నికలను వెంటనే జరుపుటకు ప్రభుత్వము పూనుకొననందుకు.

Sri M NAGI REDDI .—Mr. Speaker, Sir, I beg to move :

To reduce the allotment of Rs. 21,34,600 for Civil Works—Grants-in-aid by Rs. 100.

పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల పదవులను రద్దుచేసి పంచాయితీ బోర్డులకు సబార్డినేటులుగా నుండునట్లు చేయనందులకు.

Mr. SPEAKER :—The main Demand and the cut motions are now before the House for discussion.

[22nd March 1956

SRI M. NAGI REDDI :—అధ్యక్షా, ఈ స్థానిక సంస్థలకు ప్రభుత్వం ఇచ్చేటటువంటి grants విషయంలో సంవత్సరం సంవత్సరానికి తగ్గిపోవడం ఈ బడ్జెటులోకూడా చూస్తున్నాము. పోయిన సంవత్సరం allotment రూ. 40,87,900 లు ఉంటే, ఈ సంవత్సరం వచ్చేనప్పటికి సగం, అంటే 21 లక్షలకు దించారు. అదికూడా కేంద్రం ఇచ్చే దాదాపు 5 లక్షలు తీసివేస్తే సగానికి కూడా తక్కువ అవడం జరుగుతోంది. ఒకవైపు స్థానిక సంస్థలకు పంచాయితీలకు వచ్చే ఆదాయం మనం ఇక్కడ ఆంధ్రరాష్ట్రం వచ్చిన తరువాత అన్నిరకాలుగా కోతకోయడం జరుగుతోంది. పంచాయతీలకు 12½% ఇవ్వాలని ఉంటే, ఇదివరకు ఇవ్వకపోగా, retrospective effect తో ఇవ్వనక్కరలేదని pass చేయడం ద్వారా చాలా నష్టం పంచాయితీలకు జరుగుతోంది. పంచాయితీలకు ముఖ్యంగా వచ్చే ఆదాయంలో surcharge ఒకటి. అయితే అందులో 2/5 జిల్లా బోర్డులకు ఇవ్వడం ద్వారా పంచాయితీల ఆదాయం తగ్గించారు. మన భారతదేశంలోని ఇతర రాష్ట్రాలలో-బొంబాయి, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ వంటి అనేక రాష్ట్రాలలో-land revenue లో ఎక్కువ భాగాన్ని 15% మొదలుకుని 30% వరకు land revenue లో భాగాన్ని ఇస్తుంటే, గ్రామాభివృద్ధికి తోడ్పడుతుంటే, ఆంధ్ర రాష్ట్రంలో ఇచ్చే Grants ను పెంచడానికి ప్రయత్నమైనా చేయకుండా, ఉన్నది కూడా ఉంచకుండా కోతకోయడం స్పష్టంగా కనిపిస్తోంది. అందువల్ల ఒక కేంద్రీకరణచేసి గ్రామాలనుంచి అభివృద్ధిచేయడంద్వారా పంచవర్ష ప్రణాళిక జయప్రదం కావాలని ఒక వైపుచెబుతూనే ఉన్నారు. Planning Commission, Local Board Authorities తో జరిపిన Simla Conference లో పంచాయితీ బోర్డులకు ఎక్కువ అధికారాలు ఇవ్వాలని, ఎక్కువ మొత్తాన్ని కేటాయించాలని అందులో పాల్గొన్న స్థానికస్వపరిపాలనా శాఖామాత్యులు నాగేశ్వరరావుగారు కల్గొని ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానాలకు వ్యతిరేకంగా పంచాయితీల హక్కులను సంచపరచడం, వారి ఆదాయాన్ని తక్కువచేయడానికి ప్రయత్నించడం స్పష్టంగా కనిపిస్తూనే ఉన్నది. దీనివల్ల పంచాయితీలలో పనులుకావని మంత్రివర్యులు తెలుసుకోవాలి.

ఇకపోతే ఇచ్చేటటువంటి grants విషయంలోకూడా ఎటువంటి అవకతవకలు జరుగుతున్నాయో మంత్రివర్గం దృష్టికితీసుకొనిరావాలి. పోయినసంవత్సరం దాదాపు నాడు లక్షలు allotment వచ్చిందని చెప్పారు. ఈ allotment వచ్చిన తర్వాత అది ఏఏ పంచాయితీలకివ్వాలో, ఎక్కడెక్కడ సదవకాశాలుకల్పించాలో చూచి ఆ ప్రకారంగా grants ఇచ్చి ఆ allotments ను సక్రమంగా ఉపయోగించేటట్టు Local Boards Administration ప్రయత్నంచేసిందా అంటే నా

22nd March 1956] [Sri M. Nagi Reddi

అనుభవం చెప్పుతాను. పంచాయతీ బోర్డు president గా కూడా December ఆఖరులో ఎవరైనా half grants కావాలంటే petitions పెట్టుకోండి, అని I.L.B. దగ్గరనుంచి తాకీదువచ్చింది. ఎక్కువ భాగం అనగా నూటికి తొంబై తొమ్మిది మంది presidents కు ఇట్లా allotments ఉన్నాయి, Half grants వీటికి పెట్టుకోవచ్చు అనేటటువంటి విషయము నూటికి 99.9 presidents కు తెలియనే తెలియదు. అది ఎవరికో chance గా head quarters లో లేక Local Boards administration department తో సంబంధం ఉన్న వాళ్లకో లేదా మంత్రివర్గంతో సంబంధం ఉన్నటువంటి వాళ్లకో అటువంటివారికి ఎవరికైనా తెలుసునేమో కాని చాలామందికి తెలియదనేటటువంటిది సత్యమైనట్టి విషయము. అలావచ్చిన తర్వాత కొంతమంది పెట్టుకొన్నారు. కాని I.L.B. ఇచ్చిన conditions కనుక చూచినట్లయితే December ఆఖరులో estimates ను తయారుచేసి పంపమన్నారు. అప్పటికి స్టాఫు లేదు. పోనీ private గా ఎవరితోనైనా తయారుచేసి పంపిస్తామంటె జనవరి మొదటి వారంలో orders ఇస్తూ జనవరి 20 వ తారీఖుకంతా పని అయిపోవాలి, works పూర్తి కాకపోయేటట్లయితే, bills కనుక మాకు రాకపోయినట్లయితే మేము payments ఇవ్వడానికి వీలులేదు, అని చెబుతున్నారు. ఆవిధంగా జనవరి ఆఖరులో 20 వ తారీఖుకు కొంతమందికి 15 వ తారీకున కొంతమందికి ఇచ్చి ఈ తారీఖుల్లో works పూర్తిచేసి రావాలి అంటారు. మరి అది ఏలా సాధ్యము? ఒక వైపున పంచాయితీ act ప్రకారమే ఒక work ను చేయించాలి అన్నట్లయితే దానికి estimates తయారుచేయించాలి, తర్వాత వాటికి tenders పిలవాలి. Tenders పిలవాలంటే పత్రికల్లో ప్రకటనలు చేయాలి. Lowest tender ను చూచి ఇవ్వాలి, ఇవ్వన్ని చేయాలంటే పదునైదు రోజులో ఇరవై రోజులో అవుతుంది. Tenders కు time ఇవ్వంది, పత్రికలలో ప్రకటించి లాభంలేదు. అలాంటప్పుడు జనవరి మొదటివారంలోను December ఆఖరు వారంలోను order లు ఇచ్చేసి జనవరి పదిహేను, ఇరవై తారీఖులకు మా works అయిపోయి final bills రావాలని orders ఇస్తున్నారంటే అది works కావటానికేనా లేకుంటె ఎందుకు ఇంత ఆలస్యం చేయాలి? చివరికి కంటానికి వచ్చిన తర్వాత మార్చిలో bills final కావాల్సి వచ్చినపుడు grants ముందుగానే మంజూరుచేసే ప్రయత్నంచేసి, petitions పెట్టుకొన్నవారికి సదవకాశాలు కల్పించే దానికిబదులు చివరి నిముషములో ఇవ్వడం అనేటటువంటిది ఏమి సరిగాలేదు. దీని ఫలితంగా కొంతమంది contractors గా వచ్చేవాళ్లు ఈ work ఇరవై రోజుల్లో మనం పని చేయలేము కాబట్టి మనకెందుకీ బెడద అని రాకపోవటం జరుగుతుంది. Contractors రాకపోయేటప్పటికి మళ్ళీ I.L.B. కి permission కు రాయాలి,

Sri M. Nagi Reddi] [22nd March 1956

పంచాయతీ బోర్డు departmental గా executive చేయాలంటే R. I. L. B. కి permission కు వ్రాసుకొని వారు permission ఇస్తే అప్పుడు చెయ్యాలి. ఈ బాధలన్నీ నేనుకూడ పడినవాణ్ణే. ఎందుకంటే ఇదివస్తే దీని తర్వాత ఏమన్నా గాని grants ఇచ్చేస్తారు అని చెప్పి నేను ప్రయత్నముచేసి in anticipation of R.I.L.B's orders అని work ను execute చేయడం tenders పిలుస్తే ఎవరూ రాకపోవడం తర్వాత ఏమన్నా కాని అని చేయటం జరిగేది. ఇంతవరకు R.I.L.B. దగ్గరనుంచి order రాలేదు కాని execution అయిపోయింది. Bills కూడా పోయినై. పరిస్థితులు ఇలా ఉంటాయి కనుక ఒకవేళ పరిస్థితులు క్షమించే టట్లయితే I.L.B. orders లేనిది నీవు ఏలా departmental గా execute చేశావంటే president నెత్తినపడాల్సిందేకదా? work జనవరి ఇరవై తారీకుతో పూర్తిచేయకపోతే grants మునిగిపోతాయని I.L.B. order లో ఉంది. ఒకవైపున permission లేదు. ఈలాంటి పరిస్థితులు రాకుండా వచ్చేటటువంటి grants అయినా time లో వచ్చి అందరికీ తెలిసేటట్టు ఉండాలి. తర్వాత ఈ grants యొక్క distribution విషయంలో కూడా ఎక్కువ పంచాయితీలకు ఉపయోగించేటట్లుగా distribution జరగడంలేదు. మొన్న grants ఇచ్చినటువంటి order లు చూస్తే, మూడు లక్షలు grant అయితే, అందులో అరవైవేలు, ఎనభై వేలు, తొంభై వేలు, ముప్పైవేలు, నలభై వేలు ఈవిధంగా ఇచ్చినారు. ఆవిధంగా అయితే అది ఎవరో నోరు ఉన్నటువంటి వాళ్ళకు ప్రభుత్వంమీద పలుకుబడి కలిగినటువంటి వాళ్ళకు అందడం తప్పితే బాగా వెనుకపడినటువంటి ప్రాంతాల్లో అరవై వేలు work చేయాలంటే ముప్పై వేలు పంచాయతీ బోర్డు పెట్టాలి. ఇట్లా ముప్పై వేలు పెట్టాలంటే ఏ పంచాయతీలకు సాధ్యంకాదు. ముఖ్యంగా వెయ్యో, అయిదు వందలో ఆదాయముండేటటువంటి పంచాయతీలు ఉన్నాయి Number of works ఎక్కువ కావడానికి ఇప్పుడు పంచవర్ష ప్రణాళిక ప్రకారం ఎక్కువ గ్రామాలకు మన కార్యక్రమం వెళ్ళాలి. అందులో ముఖ్యంగా వెనకబడిన ప్రాంతాలకు వెళ్ళాలని ఉన్నది. కాబట్టి ఈ grants కేటాయించే విషయంలో ప్రత్యేకంగా కొన్ని పంచాయితీలకు ఎక్కువ ఇచ్చి వెనుకబడిన ప్రాంతాలను నిర్లక్ష్యం చేయకుండా ముఖ్యంగా చిన్నచిన్న పంచాయతీలకుకూడా జిల్లా వారి allotments ముందుచేయాలని మంత్రివర్గాన్ని కోరుతున్నాను. ఆ జిల్లావారి allotments లో ఆర్థిక స్తోమతు తక్కువై వెనుకబడినటువంటి తాలూకాలకు ఆ allotments ను ఎక్కువవచ్చేటట్లు చూడాలి. ఆవిధంగా Deputy Panchayat Officers కు, జిల్లా పంచాయతీ ఆఫీసర్లకు instructions ఇచ్చి ఆయా పంచాయతీల దగ్గరనుంచి ఆయా works వచ్చేటట్లుగా ప్రభుత్వం ఇప్పటినుంచి కృషి చేస్తూ ఆ grants

22nd March 1956] [Sri M. Nagi Reddi

ఉపయోగపడేటట్లు చెయ్యాలిగాని ఏదో చివరి moment లో grant ఇచ్చి అది అందినటువంటి వాడు నోరు ఉన్నటువంటి వాడు కాజేయడం అనేటువంటిది జరగకూడదు. తర్వాత ఈ I. L. B ఇచ్చిన orders లో కూడా ఒక అవకతవక ఉందని ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తున్నాను Token Grants అనేది 15% ఇచ్చేవారు. 15% ఇచ్చేసి అందరికి నష్టములేకుండా, ప్రజలకు ఇబ్బందిలేకుండా పని పూర్తిచేయమంటారు పని ఎక్కువచేస్తామా అంటే వీళ్లకు డబ్బులేదు. రేపు ప్రభుత్వందగ్గర ఉంటే ఇస్తాము లేకుంటే లేదు మీరు ఎక్కువ పనిచేసినా కాని మేము ఇచ్చేదిమాత్రము 15% యే. మీరు ప్రజలకు ఇబ్బందిలేకుండా అంతవరకు పూర్తిచేసుకోండి అంటారు. Half-grant works కు token grants గా 15% allotment ఇచ్చారు. ఓ నాలుగువేల రూపాయల work ఉంటే అందులో నాలుగవందలకో మూడువందలకో చేయమంటారు. నాలుగువేల రూపాయల work ను నాలుగువందలకు ఏలా చేయాలి ? పోనీ కొన్ని పంచాయతీలకే మితంచేసి చిన్నచిన్న works కు complete గా grants ఇచ్చేటట్లుగా ఉంటే పని పూర్తికావడం జరుగుతుంది. ఈ సంవత్సరం ఒక నాలుగు వందలిచ్చి నాలుగువేలరూపాయల పనినిచేయమని, వచ్చే సంవత్సరం ఏ రెండువందలో, మరోసంవత్సరం మరో రెండువందలో ఇస్తే ఆరెండువందలకి వచ్చేసంవత్సరం అయ్యేలోపల చేసినపని కొంతవరకు పాడైనటువంటి పరిస్థితి వచ్చింది. తుదకు మంచినీటి సరఫరాకుకూడా కుదరకపోవటం అనేప్రమాదంకూడా ఉంది. అందుకని ఈ grant ఇచ్చేటటువంటిసమయములో ఆ పంచాయతీలను దృష్టిలోపెట్టుకుని, ఉన్నటువంటి allotments ను దృష్టిలోపెట్టుకుని, ఆడబ్బును complete గా works కు ఇచ్చేటట్లు చెయ్యాలి. లేదా పెద్ద works కాకుంటే చిన్న works నైనా చేయాలి. కాని అది కాకుండా ఈఏడు 10% వచ్చేసంవత్సరం 15% ఆపై వచ్చే సంవత్సరం 30% అవడం ద్వారా పనులు జరుగకపోతున్నది. ఈ వేళ పోయినసంవత్సరం ఇచ్చినదాంట్లో దాదాపు పదునైదులక్షలో ఇరవైలక్షలో works కుగాను grants చేశారు ఉన్నదేమో మూడులక్షలుంటుంది. ఒక్కొక్కరికి 10% పంచడం అనేది estimate ను బట్టిచూస్తే స్పష్టంగా కనబడుతుంది. కనుక ఆ పద్ధతిని తీసివేయాలి. ముందే estimates రావడం మంజూరు order లు ఇవ్వటం work కు తగినట్లు వ్యవధి ఇవ్వడం work అయినంతమట్టుకు దానికి మొత్తండబ్బు ఇచ్చేటటువంటి పరిస్థితులను కల్పించేయాలని ప్రభుత్వదృష్టికి తీసుకొనివస్తున్నాను. ఇప్పుడేమో ఒకవైపు పంచాయతీలు బాగా జరగాలి, Grants ఇస్తున్నాము, బాగా ఉపయోగించుకోవాలని చెప్పతున్నారు. అలా చెప్పేటటువంటి ప్రభుత్వమే ఇప్పుడు ఎన్నికలవిషయమై ఒక క్రొత్త order ను జారీచేసినది. అది పెద్ద

రగడ అయినది. దానిమీద ప్రభుత్వము ఒప్పుకోలేద నేటటువంటిది ఉన్నది. అదీగాక నిన్ననో మొన్ననో ఒక G. O. pass చేశారు. ఎన్నికల time అయిపోయింది, కాబట్టి time అయిపోయినటువంటి పంచాయితీలకు extension ఇవ్వటం అనేది ఉండదు. అని ఎన్నికలు జరగడానికి కొంత ఆలస్యమయ్యేటట్లు ఉన్నది. కాబట్టి ఎన్నికలు జరిగేలోపల వీటన్నిటికి కూడ Special Officers గా Deputy Panchayat Officers ను వేస్తాము అని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తున్నది. ఒక తాలూకాలో 60, 70 పంచాయతీలు వుంటే వాటికి election జరుగకపోతే వాటికి ఒక Deputy Panchayat Officer ను special officer గావేస్తే ఆయన ఏమి పనిచేస్తాడు. ఊర్లో లైట్లు ....

THE HON. SRI A. B. NAGESWARA RAO :—పంచాయతీలకు గడువు ఉండగానే Special Officers ను వేస్తారని మీ అభిప్రాయమా ?

SRI M. NAGI REDDI :—నా అభిప్రాయము పంచాయతీ life ఉండగా అని కాదు. ఫిబ్రవరీ, మార్చితోటే అన్నిటి life అయిపోతూవుంది. ఇంకా elections ఐదునెల్లకో, ఆరునెల్లకో పూర్తిచేస్తారని నాకు నమ్మకంలేదు. గౌరవసభ్యులకు నమ్మకం కలుగదు. మంత్రివర్గానికికూడ నమ్మకంలేదని నా అభిప్రాయం. ఎందుకంటే ఆలస్యమవుతుంది కాబట్టి ఈ పరిస్థితుల్లో ఒక్కొక్క తాలూకాలో 60, 70 పంచాయతీలు ఉంటే వాటన్నిటికి Deputy Panchayat Officer ని మీరు Special Officer గా వేస్తానంటారు. ఆయన నెలకు నాలుగో, ఐదో elections జరపాలని strict instructions ఇస్తున్నారు. I. L. B instructons ను నేనుకూడా చూచాను. ఎన్నికలు జరపాలి. దాని కార్యక్రమం నడవాలి. 50, 60 పంచాయతీలకు ఆయన Special Officer గా పనిచేయాలంటే ఇప్పుడు ఒక్కొక్క పంచాయతీకి ఒక్కొక్క Special Officer ఉంటేనే పని ఎంత బాగుగా జరుగుతోందో మనకు తెలుసు.

ఒకవైపున ప్రజల హక్కులవిషయంలో స్థానికసంస్థలు బాగా స్వయంపోషకంగా పనిచేయాలని చెప్పేటటువంటి మీరు 50,60 పంచాయతీలమీద dictators గా Special Officers ను Deputy Panchayat Officer ను వేస్తాం అని అంటే అది work జరిగేదానికా లేకపోతే యింకేమనాన్నవున్నదా ? ఇప్పుడు incomplete works బోలెడున్నాయి, వాటిని ఎవరు పూర్తిచేయాలి ? తాలూకాలో కూర్చునే డిప్యూటి పంచాయతీ ఆఫీసరు ఎన్నికలలో తిరుగుతూవుంటే యీ works ఎలా అవుతాయి ? Lighting arrangements ఎలా జరుగుతాయి ? జీతాలు ఎలా ముడతాయి ? Estimate లు ఎలా పోతాయి ? అని

22nd March 1956] [Sri M. Nagi Reddi

నేను అడుగుతున్నాను. ఎన్నికలు సక్రమంగా పరిపాలన జరగడానికి కావు. మీరు ఎన్నికలు జరుపలేకపోతే అసలు ఎన్నికలవిధానం తప్పు అని మొదటినుంచీ మీకు మనవిచేస్తున్నాం. అది జరుగకపోతే యిప్పుడు జరిపేటటువంటి extension యివ్వడానికిబదులు Special Officer మీద ఉన్నటువంటి నమ్మకం, Deputy Panchayat Officer మీదున్నటువంటి నమ్మకం, 70 పంచాయతీలు బాగా చూడగలడనే నమ్మకం పంచాయతీబోర్డు అధ్యక్షులమీద ఎందుకు లేకుండా పోతున్నది? మెంబర్లమీద ఎందుకు లేకుండాపోతున్నది? ఈ 4 నెలల్లో వీళ్లున్నంతమాత్రం అవుతుందా? అందుచేత యిది సరైనటువంటిది కాదని చెబుతున్నాను. I Class Panchayat Board లోని members ను Panchayat Board ను రద్దుచేసి Executive Officers ను వేస్తాం అని చెబుతున్నారు. ఈ Executive Officers అనేవారు Personal Assistants గా ఉండాలని మీకు వీళ్లతో గొడవవున్నదని చెప్పి ప్రతి Panchayat Board నుంచి కూడా కాంగ్రెసువాదులుగా వున్నవారు, First Class Panchayat Board president లుగా వున్నటువంటివారుకూడా మంత్రివర్గందృష్టికి తెస్తున్నటువంటి విషయం. President కు subordinate గా వుండేటట్టు executive officer ను మార్చాలని మేము ఒత్తిడిచేసినా అట్లా చేయకపోగా యీ Special Officers ను వేసి అంతా Special Officer ప్రభుత్వం nominated ప్రభుత్వం, ఎన్నికలు దిగజార్చేటటువంటి ప్రభుత్వంగా తయారుచేయడం, జరుగుతున్నది. Municipal Chairman చేసినటువంటివారు స్థానికస్వపరిపాలన మంత్రిగావైనా స్థానికఅభివృద్ధికి తోడ్పడతారని అనుకుంటున్న నాగేశ్వరరావుగారుకూడా దీనికి ఏవిధంగా అంగీకరిస్తారో దురూహ్యమైనటువంటిది. ఇది ఊహించడానికి అలవికాని విషయం. Special Officers ను వేయడం సరైనటువంటిదికాదు. Panchayat Board లకు extension యివ్వాల్సిన అవసరం వున్నది అదే విధంగా ఒక seat extra వచ్చినదానికికూడా ప్రభుత్వ దృష్టికి తెచ్చాను. R. I. L. B. పునర్విభజన చేయడానికి బదులు ఒక D. P. O. కు యివ్వడం అప్పుడు influence వున్న వాళ్లు ఒక గ్రామంలో వున్న యిద్దరు కాంగ్రెసువాదులు మా ward పెంచండి మా ward లు పెంచండి అని D.P.O. దగ్గరకు పోయిన ఉదాహరణలు నేను స్పష్టంగా చూపగలను. అంతే కాదు, నాగేశ్వరరావుగారికి కోపం కనుక రాకుండా వుంటే ఒక విషయం వారి దృష్టికి తెస్తాను. మొన్న [illegible] మధ్య [illegible] పంచాయతీకి [illegible] [illegible]. అది ప్రధాన మంత్రి దృష్టికికూడా తీసుకువచ్చాను. ఏమయినా ward లు విభజన మార్చాలంటే ఒక పంచాయతీ[illegible] ఒక గ్రామాన్ని విడ

దీరాలని చెప్పినప్పటికీ కూడా ఆ పంచాయతీని consult చేయాలి. ఆ తరువాతనే మార్పులనేటటువంటిది Act లో స్పష్టంగా వున్నది.

THE HON. SRI A.B. NAGESWARA RAO :—గౌరవ సభ్యులకు తెలియదేమో consultation చేయవలసినదనే I.G. కి orders యిచ్చింది.

SRI M. NAGI REDDI :—Bifurcation అయిపోయిన తరువాత ఎన్నికలు జరపాలని ప్రభుత్వం order యిచ్చిన తరువాత దీనిమీద వివరాలు సేకరించమని అంటే D.P.O. కు దమ్ములుంటాయా అని అడుగుతున్నాను. మంత్రి గారు bifurcate చేయాలని క్రింది Officer లకు orders పంపించిన తరువాత మంత్రి గారు pass చేసిన ఉత్తరవులకు భిన్నంగా పోయే దమ్ములు ఏ Officer కుంటా యని అడుగుతున్నాను. I.L.B. కి ఒక petition పెడితే దానిమీద orders చేయడానికి ఆరు నెలలు పడుతూవుంటే యీ ఒక్క case లో మాత్రం petition పెట్టిన 10 రోజులకు G. O pass అయి orders వచ్చాయి. ఒక సందర్భంలో ward లు చీల్చడానికి వీలులేదని orders యిచ్చారు. ఇప్పుడు 3 నిమిషాలమీద అయిపోయింది. వేలూరు అనే గ్రామం (నరసారావుపేట తాలూకాలో) ఒక యిల్లు సగం ఒక ఊర్లో సగం యింకో ఊర్లో వున్నది యిద్దరూ పన్నులు వేస్తారు. అట్లాంటి వూళ్లు ఎందుకు కలపకూడదు ? అందువల్ల ఈ ఎన్నికలనుకూడా జరిపి వెంటనే యీ లోపలనే Special Officers ను వేసే పద్ధతి విరమించుకోవాలి. తరువాత వీటికిచ్చే grants స్వల్పంగా వున్నాయి. వాటిని పెంచాలి. ఒక వైపున పన్నులువేసే అధికారం తగ్గించి ఆదాయం తగ్గిస్తున్నారు. రెండోవైపున grants కూడా తగ్గిస్తున్నారు. కాబట్టి grants పెంచాలని విజ్ఞప్తి చేస్తూ విరమిస్తున్నాను.

SRI D. KONDAIAH CHOWDARY :—అధ్యక్షా, మన మిత్రుడు నాగిరెడ్డిగారు చెప్పినటువంటివి సాధారణంగా వున్నట్టి practical difficulties. అందరు Panchayat Board presidents అనుభవిస్తున్న వ్యవహారమే. అతిశ యోక్తిలేదు. కాని Special Officers విషయంలోమాత్రం చాలా పొరపాటు పడుతున్నారు. Special Officers ను పెడితే త్వరగా elections జరుగుతాయి. Extension చేస్తూ పోతే elections త్వరగా జరగడానికి అవకాశంఉండదు. Special Officers ను వేస్తేనే న్యాయంగా త్వరగా elections జరుగుతాయి. అందుచేత దానివిగురించి నాగిరెడ్డిగారు పెద్ద ఆయాస పడవలసిన అవసరంలేదు. ప్రభుత్వం వెంటనే ఎన్నికలు జరపాలనే ఉద్దేశంతోనే మొన్న 22 వ తేదీన nominations జరిగాయి. ఎన్నికలు జరపడానికి త్వరగా పూనుకొంటున్నారు.

22nd March 1956] [Sri D. Kondaiah Chowdary

కాబట్టి దానినిగురించి పెద్దగా చెప్పవలసిన అవసరంలేదు. కాని యీ Panchayat boards కు యిచ్చినటువంటి Grant ల విషయంలోమాత్రం నేను చెప్పేది. యీ 8 లక్షల రూపాయలు యిచ్చారనుకోండి, కాని యీ Panchayat Boards యిచ్చినటువంటి Grants పూర్తిగా Minor Panchayat Boards యివ్వడం చాలా న్యాయంగా ఉంటుంది. Major Panchayat Boards కు కొంతవరకు economic resources వుండి అభివృద్ధిచేసుకోడానికి అవకాశంవున్నది. అవి elastic గా వున్నాయి. Minor Panchayat Boards కు resources లేవు. ఇప్పుడిచ్చిన grant లలో Delta గ్రామాలలో minor panchayats ఆర్థిక స్తోమత కలిగివుంటుంది కాబట్టి వాళ్లకు నిలిపేసి మెట్టతాలూకాలలోని Minor Panchayat Board లకు మాత్రమే యీ డబ్బు కేటాయిస్తే బాగుంటుంది. కందుకూరు తాలూకాలో 50, 60 minor panchayats వున్నాయి. ఒక్క మాగాణి ప్రాంతంలోవుండే మాగాణి Panchayat Boardలుతప్ప మెట్టప్రాంతాలలోవుండే minor Panchayatకు మూడువందలో రెండు వందలో సంవత్సరానికి ఆదాయంవస్తే sweepers కు జీతం యిస్తూ యితర కార్యక్రమాలు సాగించాలంటే సాధ్యంకాదు కాబట్టి హెచ్చుమొత్తం మెట్టతాలూకాలోని Minor Panchayat Boards కు కేటాయించడం న్యాయం అని మనవిచేస్తున్నాను. District Boards యిచ్చే Grantsలో పోయిన సంవత్సరం 40 లక్షలుయిస్తే యీ సంవత్సరం 21 లక్షలుమాత్రం కేటాయించడం చాలా అన్యాయం. కొన్ని కొన్ని District Boards లో roads పరిస్థితి అధ్వానంగావున్నది. నెల్లూరుజిల్లాలో ఆ President చాలా దుబారాఖర్చుచేశారు. 8 లక్షల అప్పు జరిగింది. తరువాత Special Officer హయాంలో దైనందిన పరిపాలనా వ్యవహారాలకు సరిపోలేదు. ఇప్పుడు మంత్రులుగా వున్నవారు వెనుక candidates గా తిరిగేటటువంటి రోజులలో pits లో Car లు చెడిపోయినప్పుడు ఏమిటీ roads యిట్లావున్నాయి అనుకున్నారు. అక్కడ రోడ్లలో మోకాటిలోతుకందకాలున్నాయి. ఇప్పుడు స్వయంగా మంత్రిగారు తనిఖీచేస్తే తెలుస్తుంది. దాదాపు 3,4 సంవత్సరాలనుంచీ కూడా ఏ రోడ్డు మరమ్మతు లేకుండావున్న పరిస్థితులలో నెల్లూరుకు ఒకలక్ష గ్రాంటుయిస్తే సరిపోదు. ఏ 10, 15 లక్షలో యిస్తేనేగాని యీ రోడ్లు మంచి స్థితిలో రావడానికి అవకాశం లేకుండావున్నది.

జిల్లాబోర్డులరోడ్లకు గ్రాంట్లు చాలా తక్కువగా ఇస్తున్నారు. అది మరమ్మతు లేక చాలక కొన్నిరోడ్లు యథాప్రకారంగా ఉంటూ, రాకపోకలకు చాలా అవస్థ పడుతున్నారు. అందువల్ల జిల్లాబోర్డు రోడ్లకు ఇంకా ఎక్కువ గ్రాంట్లు ఇవ్వ

వలయునని కోరుట న్యాయమే. కాబట్టి ఎక్కువ గ్రాంట్లు మంజూరుచేయవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యంగా నెల్లూరు జిల్లాబోర్డు రోడ్లకు 10 లక్షలు అయినా ఇస్తేనేగాని, పాడైపోయినరోడ్లు నడవడానికైనా బాగుపడతాయని మంత్రిగారిని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

* SRI. P. SREERAMULU :—అధ్యక్షా, ఈరోజు స్థానికపరిపాలనా మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ డిమాండును నేను బలపరుస్తూ, జిల్లాబోర్డుల పరిస్థితులు అందరికీ తెలిసినవే గనుక, మాకున్న ఆందోళనలుకూడా సభాముఖాన వ్యక్తపరుచుకోవడము అవసరము అని తోస్తున్నది. జిల్లాబోర్డు రోడ్లు, పాఠశాలలు, ఆస్పత్రులు మొదలైనవన్ని, జిల్లాబోర్డు సంస్థక్రిందవుంటే అవి వృధా అనీ, వాటి వంక చూచేవారు లేరని వాటి మరమ్మతులకు,వాటి పోషణకు చూచే దిక్కూ దివాణము లేదని చెప్పి ప్రజలకు ఒక అభిప్రాయము ఏర్పడింది. అటువంటి పరిస్థితులలో ప్రభుత్వము ఎక్కువ గ్రాంటులు జిల్లాబోర్డులకు ఇవ్వలేనిస్థితిలో ఉన్నప్పుడు, జిల్లా బోర్డులు స్వయముగా రోడ్లు బాగుచేయలేని స్థితిలో ఉన్నప్పుడు, గ్రామాలలో ఉన్నటువంటి ప్రజలు, జిల్లాబోర్డుల ఆస్పత్రిభవనాలకు, పాఠశాలలభవనాలకు లక్షలకొలదిడబ్బు ఖర్చుపెట్టి కట్టించి వుచితంగాఇస్తే, కనీసం వాటికి సంవత్సరములకు ఒకపర్యాయము సెల్ల వేయించలేనిపరిస్థితులలో జిల్లాబోర్డులు ఉన్నప్పుడు, గ్రామాలలోఉన్న ప్రజలు చేసే దానములు బూడిదలోపోసిన పన్నీరు అవుతోందని ప్రజలలో నిరాశ ఏర్పడింది. అందువల్ల జిల్లాబోర్డులక్రింద ఉన్నటువంటి, వైద్యానికి, విద్యకు సంబంధించిన సంస్థలను, ప్రభుత్వమే ఆయాప్రభుత్వశాఖల క్రిందకు తీసుకొని క్రమేపీ జిల్లాబోర్డులను రద్దుచేయడం, వుత్తమమైనపని. ఇప్పుడు ఉన్న ఆర్థికపరిస్థితులబట్టి, జిల్లాబోర్డులకు ప్రభుత్వమునకు ప్రస్తుతమున్న సంబంధాన్ని పురస్కరించుకుని ఈవిధంగా తెలుపవలసివస్తుంది. ఈవిషయాన్ని అనేక పర్యాయములు, బడ్జటుచర్చలలోను, ప్రశ్నోత్తరసమయములోను చెప్పడం తటస్థించింది. "అరణ్యరోదనం" అనే సామెతను మనం ఎప్పటినుంచో వింటున్నాం. (అరణ్యంలో ఎంతరోదనచేసిన వినిపించుకు నేవారు లేనట్లే) అదేవిధంగా జిల్లాబోర్డుల పరిస్థితిని గురించి అసెంబ్లీలో సభ్యులు ఎంత రోదన చేసినప్పటికికూడా దీనికి దిక్కూ దివాణము ఏమీ లేకుండా ఉన్నది.

ఈవిధంగా ప్రభుత్వ సభ్యులుగా వుండికూడా చెప్పినందులకు గల కారణాన్ని ప్రభుత్వము గుర్తించాలని కోరుతున్నాను. లక్షలకొలది, వేలకొలది ఖర్చుపెట్టి, నిర్మించిన అనంతరం శిథిలమై పోతున్న జిల్లా బోర్డుల రోడ్లు ఎన్నో ఉన్నాయి. వాటిని మరమ్మతులు చేయగలిగేస్థితి వచ్చినప్పటికి మొదటే ఎంతఖర్చు పెట్టుకున్నామో అంతా మరల ఖర్చుపెట్టుకోవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

ప్రభుత్వమునకు ఉన్న ఆర్థిక పరిస్థితిని ప్రజలు తెలుసుకునే ఎంత భరింపలేని పన్నులు వేసినా ప్రజలు భరిస్తూనే ఉన్నారు. అట్లా వారు అంగీకరించక పోయినా విధిగా అంగీకరించాలని మాబోటి సభ్యులు నచ్చ చెబుతున్నాము. కాబట్టి ప్రతిదానికి డబ్బులేదనే వాదము చెప్పకుండా, డబ్బురాబడానికి మార్గాలను ఆలోచించి, రోడ్లు వగైరా జిల్లా బోర్డు కట్టడములను పక్కా మరమ్మతులను చేయించవలసినదిగా నేను ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా కోరుతున్నాను.

జిల్లా బోర్డుల ఆస్పత్రులను చూస్తే మరింత శోచనీయముగా వున్నది. ఏ ఆస్పత్రిలో చూచినా మందులు లేవంటారు కారణం డబ్బు లేదంటారు. రోగులు ఎక్కువ మంది ఉండి ఒక్క డాక్టరు ఏమీ చేయలేక పోతున్నారు. ఇంకొక కంపౌండరునుగాని, నౌకరునుగాని ఏర్పాటుచేయడానికికూడా మంజూరు చేయడానికి జిల్లా బోర్డులకు, అన్ని విధములా ఆర్థిక పరిస్థితులే అడ్డము వస్తున్నాయనటం పస లేనివాదము జిల్లా బోర్డులను ప్రభుత్వము చిన్న చూపుతో చూడక వాటికి నిజమైన ఆర్థిక స్తోమతను కలిగించాలివి, లేదా కేవలం శల్యావశిష్టంగా వున్నటువంటి వాటిని రద్దుచేసి, ప్రభుత్వమే ఈ సంస్థలనన్నింటినీ స్వాధీనము చేసుకుంటే మంచిదని నా అభిప్రాయము.

జిల్లా బోర్డుల స్వాధీనములోవున్న రోడ్లమీద కొన్ని వంతెనలు ఉన్నాయి. వంతెనలపై బిగించిన స్లాబులు అన్నీకూడా పడిపోయి, అందులో బండ్లుకూడా దూరి పడిపోయే పరిస్థితులుకూడా అనేక చోట్ల ఏర్పడుతున్నాయి. ఆ విషయం జిల్లా బోర్డుల ఇంజనీర్లకు స్పెషల్ ఆఫీసర్లకు విజ్ఞాపనలు చేసుకున్నా, "డబ్బు లేదు ఏమి చేయమంటారు" అని అడుగుతున్నారు. హైవేస్ శాఖ వారిని అడిగితే ఇవి మావికావు. జిల్లా బోర్డులవి, వారే చేయాలిగాని ప్రభుత్వ డబ్బు మేము ఖర్చుపెట్టి మరమ్మతులు చేయకూడదని అంటున్నారు. ఈ ద్వంద్వ పరిపాలనలో వాటినిగురించి జిల్లా బోర్డుల ఇంజనీయర్లకు పోయి చెప్పవలయునో, లేక హైవేస్ ఇంజనీయర్లకుపోయి చెప్పకోవలయునో అగమ్య గోచరంగాయున్నది. ఈ విషయములన్నియూ ప్రభుత్వంవారు సత్వరంగా గుర్తించాలని అధ్యక్షా, నేను మీద్వారా ప్రభుత్వమునకు మనవిచేస్తున్నాను.

పంచాయితీ బోర్డులకు ఇచ్చే గ్రాంటుల విషయమై మిత్రుడు వాగిరెడ్డిగారు చెప్పిన దానితో నేనుకూడా ఏకీభవిస్తున్నాను. గ్రాంట్లు ఎంత ఇచ్చేది బడ్జటు సమావేశము అయినవెంటనే వారికి తెలియడమే అవసరము. Official year ఇంకా 2, 3 నెలలో ముగుస్తుందనగానే పంచాయతీలను దరఖాస్తులు పెట్టుకోమని చెప్పవలయును. అట్లా తెలుపనిచో దీనివల్ల చాలా కాలయాపన కావడమే కాకుండా

లోకల్ ఎడ్మినిస్ట్రేషన్ ఇన్‌స్పెక్టరు జనరలు I.G.L.A. గారి స్వాధీనము చేసిన గ్రాంటు ధనము పూర్తిగా సద్వినియోగము కావడానికి వీలులేకుండా పోతుంది. ఇది అనుభవములో ఉన్న ఇబ్బంది. అందువల్ల మార్చి ఆఖరుకు అనగా Official year ముగుస్తుంది అనగానే, వారిని నవంబరు, డిసెంబరులలో గ్రాంటులకు దరఖాస్తులు పెట్టుకొనమని, వాటిని సక్రమంగా పరిశీలించి సత్వరంగా వారికి ఆ గ్రాంటులు మంజూరు అయ్యేటట్లుగా ఉత్తర్వులు జారీచేయించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ విరమిస్తున్నాను.

SRI K VENKATARATNAM :—అధ్యక్షా, ఈనాడు స్థానిక సంస్థల మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ డిమాండును నేను బలపరుస్తున్నానని చెప్పక తప్పదు. కాని అది చాలా బాధాకరమైన విషయమని నేను చెబుతున్నాను. ఈనాడు జిల్లాబోర్డుల పరిపాలన special officers చేతులలో ఉన్నది. 1953 సంవత్సరములలో అవి special officers పరిపాలనలోకి వచ్చిన తరువాత, గ్రామాలలో ఉన్న రోడ్లకు maintenance క్రింద ఒక్క రూపాయికూడా ఖర్చు పెట్టలేదు.

హైస్కూల్సు, ఎలిమెంటరీస్కూల్సు విషయములు చెప్పాలంటే గంటల కొలది పడుతుంది. గంటలుకొలది పట్టే విషయములు ఇక్కడ చెప్పడానికి సాధ్యముకాదు. మొన్నటివరకు మీరుకూడా జిల్లాబోర్డుకు ప్రెసిడెంటుగా ఉన్నారు గదా, ఇట్లు మాట్లాడుతున్నారే అని ఎవరైనా ప్రశ్నించ వచ్చును ? చేశాము. చేసినప్పుడు తప్పులు ఉంటే విమర్శించక తప్పదు. అంటున్నాను. ఈనాడు special officers పరిపాలనలోఏమి జరుగుతున్నాదని నేను అడుగుతున్నాను. Staff కు జీతాలు ఇవ్వడముతప్ప పనులు ఏమీ జరుగడములేదని నేను చెబుతున్నాను. మరమత్తులకు దమ్మిడికూడా ఖర్చుపెట్టనటువంటి ఈ జిల్లాబోర్డుల రోడ్లు, కంకర రోడ్లుగానీ, మట్టిరోడ్లు కానీయండి, సర్వనాశనము అయే స్థితిలో ఉన్నాయి. అవన్ని మరల కొత్తగా వేయవలసిన స్థితిలో ఉన్నాయి. అన్ని జిల్లాలలోనుకూడా అదేవిధముగా ఉన్నాయి. స్థానిక సంస్థల మంత్రిగారు ప్రయాణాలు చేసినప్పుడు అవన్నికూడా చూచేయుంటారు. కొన్ని రోడ్లు మనుష్యులునడచే స్థితిలోకూడా లేవు. అడుగున వేసిన సోలింగురాళ్లుకూడా అరిగి పోయి మరీ అధ్వాన్నంగా ఉన్నాయి. మరల వాటికి మైలుకు 40, 50 వేలు రూపాయలు ఖర్చుపెట్టి కొత్తగా వేయవలసిన దుస్థితిపట్టినది. ప్రభుత్వము వారు మరమ్మతులకు ఖర్చుపెట్టవద్దని ఉత్తర్వులు ఇచ్చారని P. A. గారు, special

22nd March 1956] [Sri K. Venkatarathnam

officers చెబుతున్నారు. అందువల్ల వాటినిగురించి శ్రద్ధగా ఆలోచించవలయునని కోరుతున్నాను.

ఇక వంతెనలను గురించి చెబుతాను. ఎప్పుడో 1952 సంవత్సరంలో పునాది రాయివేసినటువంటి వంతెనలు Iron లేక సిమ్మెంటులేక నిర్మాణం జరుగక ఈ నాటికికూడా ఉండిపోయాయి. దానికి భాధ్యులు ఎవరు? దానికి ఎవ్వరూకూడ జవాబుదారీకలవారు లేరు. కలెక్టరుగారు జిల్లానంతను పరిపాలిస్తారు. ఆయనకు తీరుబడి అయినపుడు వచ్చి సంతకాలుపెట్టి వెళ్లిపోతారు. రోజుకు 24 గంటలు కూడ పనిచేసినా వ్యవధిలేని పరిస్థితిలో కలెక్టరుగారుంటారు. రివెన్యూకాక బోర్డు అధికారములను కలెక్టరుగారికి ఇచ్చారు. ఆయనకు అసలు తీరుబడిఉండదు. వారి P. A. గారు తన బాధ్యత సరిగా నిర్వహించరు. జిల్లాబోర్డులో ప్రజలకు పనులు చేసేవారులేరు. స్థానిక స్వపరిపాలన ఆఫీసరుతో జరుగుతున్న హైస్కూళ్లు, ఎలిమెంటరీ పాఠశాలలు, రోడ్లు, వంతెనలు ఎటువంటి స్థితిలో ఉన్నాయో మేము అనేక సార్లు స్థానిక స్వపరిపాలనశాఖా మంత్రిగారి దృష్టికి తీసుకొనివచ్చినాము. అట్లు చేసినప్పటికీకూడ ప్రయోజనం లేదు. మాకు చేయడానికి అధికారంలేదని special officer వగైరాలు చెబుతారు. ఇంకొక 5, 6 నెలలో ఎన్నికలు జరిగినా అక్రొత్త ప్రసిడెంటులువచ్చి చేయడానికి సాధ్యమయ్యే స్థితిలోలేదు. ఇదివరకు సగంవరకు వేసినటువంటి మట్టిరోడ్లు అవిధంగానే ఉండిపోయినాయి. వాటిని పూర్తిచేయకుండ ఆపివేసినారు. అవి వేసి 3 సంవత్సరాలు అయినప్పటికీ మధ్యమధ్య వదిలిపెట్టిన చిన్నచిన్న ఖాళీలు అటులనే ఉన్నాయి 1 ఫర్లాంగు, ½ ఫర్లాంగు ఉన్నటువంటివాటినికూడ పూర్తిచేయుటకు జిల్లాబోర్డులకు శక్తిలేదా? గ్రామాలలోని రోడ్లు, అన్నీ అలాగే ఉండిపోయినాయి. గ్రామాలలోని ప్రజలు ఆరోడ్లను పూర్తిచేయమని గోలచేస్తూంటే "మీరు చేసుకోండి" అని పంచాయతీ జిల్లాబోర్డులకే చెప్పుతున్నారు. పంచాయతీబోర్డుకు ఎంతడబ్బు ఉంది? దాని ఆదాయమెంత? ఆర్థికంగా వెనుకబడిఉన్న పంచాయతీబోర్డులు ఎట్లా వేయగలుగుతాయి? జిల్లాబోర్డు పరిపాలనలో ఉన్నటువంటి medical విధానమునుగురించి ప్రతిరోజూ ప్రశ్నోత్తరాలు జరుగుతూనే ఉన్నాయి. దానినిగురించి వేరేచెప్ప నక్కరలేదు. చాలా ప్రదేశాలలో doctors ఉండరు. ఒకవేళ doctor గారు వుంటే మందులు ఉండవు. ఇటువంటిస్థితిలో జిల్లాబోర్డులు వుంటున్నాయి. ఎవ్వరికీ ప్రత్యేక జవాబుదారీలేదు. ఎవ్వరికీ బాధ్యతలేని స్థితిలో ఈనాటి జిల్లాబోర్డులున్నాయి. జిల్లాబోర్డులు సరిగా నిర్వహించబడుటలేదు. కనుక అక్కడవుండే special officer గారు సరియైనచర్య తీసుకోవాలి, లేకపోతే స్థానిక స్వపరిపాలనశాఖా మంత్రిగారు, ముఖ్యంగా మున్సిపాలిటీలో ఎక్కువ అనుభవం కల్గినవారు అయిన నాగేశ్వరరావు

Sri K. Venkatarathnam] [22nd March 1956

గారు తగినచర్యతీసుకొని వీటిని ఒక మంచిస్థితికి తీసుకురాకపోయినట్లయితే అవి ఎందుకూ కొరగాకుండా పోతున్నాయి, ప్రజలధనం వృధా అయిపోవుచున్నది అని నేను మనవిచేస్తున్నాను. పంచాయతీ బోర్డులకు ఇదివరకు 3 లక్షలు గ్రాంటు ఇచ్చామన్నారు. అనేక గ్రామాలలో పంచాయతీబోర్డు లున్నాయి, సగం గ్రాంటు ఇచ్చినను, ఇలా 4 వంతు గ్రాంటు ఇచ్చిననూ సరే ఎన్ని పంచాయతీ గ్రామాలు ఉన్నాయో లెక్కవేయండి. పంచాయతీబోర్డులకు 3 లక్షలరూపాయలు ఏ పరిస్థితులలోనుకూడ చాలదు. కనీసం 25 లక్షలరూపాయలు గ్రాంటు ఇచ్చి, పంచాయతీబోర్డులను సగమో, 3 వ వంతో ఇచ్చుకోమని, లేకపోతే మేము 3 వ వంతు ఇస్తాము మిగిలినది మీరు వేసుకోండి అని ప్రభుత్వంవారు ప్రోత్సాహమిస్తే గ్రామాలలో రోడ్లువేసుకోడానికి అవకాశం ఉంటుంది. నాగిరెడ్డిగారు చాలా తెలివిగలవారు. వారు ఒకమాట చెప్పినారు. మంత్రిగారు వారికి అనుకూలురైన వారికే గ్రాంటు ఇచ్చినారని చెప్పినారు. నిజంగా ఎక్కువభాగం నాగిరెడ్డిగారి పార్టీకి సంబంధించినవారికి ఎక్కువగ్రాంటు వచ్చింది. ఏది ఏమైనా అందరూ రోడ్లు వేసుకోవచ్చును. G. O. వచ్చినపుడు, తెలుసుకొన గల్గినవారే లాభం పొందినారు. కాని గ్రామాలకు ఇటువంటిగ్రాంటులు కనీసం 20 లక్షలయినా ఉండాలి. జిల్లాబోర్డులకు 5 లక్షలు యిచ్చామంటారు. జిల్లాబోర్డులకు 5 లక్షలు ఏమాత్రమూ చాలవు. పట్టణములను దృష్టిలో పెట్టుకొని పనులుచేయిస్తూంటే గ్రామాలు ఏమైపోతాయో ఆలోచించవలసి ఉన్నది. గ్రామాలలో ఉన్నటువంటి రోడ్లు maintenance లేకపోవుటవలన సర్వనాశనమై పోతున్నాయి. అటువంటి పరిస్థితులలో రోడ్లు ఎందుకు ? ఈ విషయమును దీర్ఘంగా ఆలోచించి ఆ గ్రాంటులు కనీసం 50 లక్షలో, కోటీరూపాయలో ఇచ్చి గ్రామాలలో రోడ్లనన్నింటినీ వేయించ వలసినదని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

* SRI B. V. SUBBA REDDI :—Mr. Speaker, Sir, while participating in this debate, I would like to make a few suggestions for necessary action by the Government. Considering the mileage of the roads, the amount that is sought to be provided in the budget is practically, I should think, a token sum and it is almost insignificant and negligible. Most of these roads were formed prior to 1933, i.e., when the taluk boards were in existence. Subsequently many roads were formed, particularly in Rayalaseema districts, during famine times to provide work for unemployed labourers. To-day the condition of these roads is not

only deplorable, but it is getting from bad to worse from year to year, as practically no repairs were carried out to them ever since they were formed. As Mr. Vavilala Gopalakrishnayya was observing yesterday, these roads were formed by simply planting mile-stones and furlong-stones and putting some earth and from year to year they are getting from bad to worse. Very deep ruts and pits are formed and particularly the agriculturists who are to use these tracts are undergoing many hardships and difficulties because very often their loaded carts get capsized and they will have to spend some hours to take the carts out. Therefore, it is high time that the Government thinks of doing something for the maintenance of these roads. I personally feel, Sir, that the Government has to draw up a regular programme, make a list of all the works which require urgent repairs and which have to be carried out in about 3 or 4 years.

Sir, in this connection I would like to bring to the notice of the Government one or two instances where, I should say, practically no interest was evinced by the Government. A small bridge work was undertaken about 4 years back at Mile 18/1 on Koilkuntla—Owk Road and the estimated cost of the work was only Rs. 10 or 15,000. Practically the work has almost been completed except for decking. It may not cost more than about Rs. 2 to 3,000 for completion. Still, for the last 4 years the work has been kept incomplete and absolutely no interest is being evinced by the Government. I would only request the Government to see that in the case of all such incomplete works which require only a few thousands of rupees for completion, immediate action is taken and work expedited as soon as possible. There is another instance, though not within the scope of the subject under discussion, I would like to bring to the notice of the Government. There is no sub-jail building for Banganapalle sub-magistrate court. The Government ordered construction of one building and that building has been completed at a cost of about Rs. 30,000 about 3 years back. Yet the building has not been taken possession of by the Government though it is nearly three years. All

Sri B. V. Subba Reddi] [22nd March 1956

these three years the under-trial prisoners are kept in Koilkuntla which is at a distance of 10 miles from Banganapalle and for every adjournment the under-trial prisoners have to be taken to Banganapalle which is costing the Government nearly Rs. 3 to 4,000 in the shape of travelling allowance for conveying the under-trial prisoners and also for the escorts. I am really not able to understand as to why the Government have not taken possession of the building which was completed about 3 years back.

Sir, I would like to refer to another bridge work which is still under construction at Mile 7/1 of Koilkuntla—Nossam road for which the foundation stone was laid by the Hon. Deputy Chief Minister about 5 years back. The estimated cost of the work is about Rs. 1,15,000 and the work is still in progress. I daily hear reports from the bus passengers that this work is to be completed before the end of the Second Five-Year Plan or Third Five-Year Plan. It is really a deplorable state of affairs and I feel there is something radically wrong with this Government. Something must be done and I hope the Hon. Minister will take note of these works and try to do something.

Sir, an amount of Rs. 1,00,000 was spent for forming a road from Nandyal to Nandikotkur taluk in the year 1942. This is a very important road passing through very rich part of the district and it connects a number of flourishing and rich villages. Subsequently nothing was done and a number of representations were made to the Government to take up this work and complete it. But nothing has been done so far. I hope the Government will certainly evince some interest and try to complete this work as soon as possible. Thank you, Sir.

SRI M. KOTI REDDI:—అధ్యక్షమహాశయా! ఇప్పుడు స్థానికస్వపరిపాలనశాఖ మంత్రిగారు ప్రతిపాదించిన గ్రాంటును నేను బలపరుస్తూ Local Board roads విషయంలో కొన్ని విషయములు చెప్పదలచుకొన్నాను. మంగళగిరి నుండి మందడంవరకు ఒక రోడ్డు ఉంది. దానికి సగం డబ్బు గ్రామస్థులు చందాల

22nd March 1956] [Sri M. Koti Reddi

రూపంగా పనులుచేసియిచ్చారు. తక్కువ సగండబ్బు జిల్లాబోర్డువారు వేసుకొని మందళంవరకు రోడ్డువేశారు.

గ్రామస్థులు సగండబ్బు చందాలువేసుకొని ఇచ్చారు. మిగిలినది జిల్లాబోర్డు వారు వేసుకొని రోడ్డువేశారు. కాని 7, 8 సంవత్సరాలనుంచి దానిమీద చారెడు మట్టిపోసినపాపాన పోలేదు. అందువల్ల రోడ్డు యావత్తు పాడైపోయి బండ్లు వెళ్లడానికిగాని మనుష్యులు వెళ్లడానికిగాని సాధ్యంకాని పరిస్థితిలో ఉన్నది. దానినిగురించి శ్రద్ధతీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. అక్కడ నుంచి 1½ మైళ్లదూరంలో అనంతశయనం గుహాలయాలు ఉండవల్లి బౌద్ధగుహాలయాలు ఉన్నాయి. అక్కడ 1936 వ సంవత్సరంలో జిల్లాబోర్డువారు ఒకరోడ్డు వేశారు. 1950 వ సంవత్సరంలో ఏదో కొంచెము మరమ్మత్తుచేశారు, కాని 5, 6 సంవత్సరాలనుంచి ఏవిధమైన మరమ్మతు లేకపోవడంవల్ల, ప్రతిసంవత్సరం కృష్ణానదివరదలవల్ల రోడ్డుయావత్తు పాడైపోయి ఈసంవత్సరం మనుష్యులు వెళ్లడానికి కూడా సాధ్యంకాక బెజవాడవెళ్లాలంటే మంగళగిరివచ్చి మంగళగిరినుంచి బెజవాడ వెళ్లవలసినపరిస్థితికి వచ్చింది. పెనుమాక గ్రామము బెజవాడనుంచి 3 మైళ్లు ఉంటుంది. అయినా 8 మైళ్లదూరము తిరిగివెడితే తప్ప బెజవాడవెళ్లడానికి అవకాశంలేదు. ప్రతి రోజు మా గ్రామంనుంచి 5,600 కూరగాయలకావిళ్లు బెజవాడ వెడతాయి. ఇటువంటి పరిస్థితులలో ఉండవల్లినుంచి ట్రంకురోడ్డుదాకా ఉన్న మైలున్నర రోడ్డు మరమ్మతులేక చాలదుస్థితిలో ఉన్నది. దానిని బాగుచేయించవలసిందని కోరుతున్నాము.

తాడేపల్లిలో ఒక bridge కావలసిందని 6000 రూపాయలు ఇప్పటికి 15 సంవత్సరాలక్రితం జిల్లాబోర్డుకు రైతులు deposit చేశారు. అది ఇప్పటికీ పూర్తికాలేదు. ఇదివరకే sanction అయింది. Sanction అయినప్పటికి అప్పుడు వచ్చినటువంటి ప్రెసిడెంటుకు ఇష్టంలేక ఏదోవంకపెట్టి దానిని ఆపివేశారు. అవతల, ఇవతల జిల్లాబోర్డు రోడ్లుఉన్నాయి. మధ్యలో bridge ఉన్నది. అదంతా enquiry చేయించమని రైతులంతా నాగేశ్వరరావుగారికి ఒక petition పెట్టారు. దానికి ఇంతవరకు అతీగతీకూడా లేదు. చివరకు ఒక bridge ఉన్నది గదా ఇంకొకటి ఎందుకు? అని అడుగుతున్నారు. ఆ bridge వల్ల ఉపయోగం ఏమీలేదు, మధ్యలో రైల్వేబ్రిడ్జి అడ్డం ఉన్నది. ఆ రైల్వేబ్రిడ్జి ఎత్తులేదు. ఎత్తులేకపోవడంవల్ల దానిక్రిందనుంచి గడ్డిబళ్లువగైరాలు రావడానికి అవకాశంలేదు. అందువలన మాకు వేరే bridge కావాలని కోరాము. దానికి జిల్లాబోర్డు Engineer గారు కూడా

Sri M. Koti Reddi] [22nd March 1956

recommend చేసి పంపించారు. కాని ఇంతవరకు దానిని ప్రభుత్వం sanction చెయ్యలేదు. కాబట్టి దానిని వెంటనే sanction చేయవలసిందని ప్రార్థిస్తున్నాను.

Panchayati area లో చెరువులలోని చేపలను 10, 15 సంవత్సరాలనుంచి పంచాయతీబోర్డువారే గ్రామంలో వేలమువేస్తూఉండేవారు. ప్రతిసంవత్సరము 1000, 1500 రూపాయిల డబ్బు వస్తూఉండేది. దానిని ఇప్పుడు Revenue Board వారు hand over చేసుకొని వారే వేలమువేస్తున్నారు. పంచాయతీబోర్డుకు ఒక కానీ కూడా ఇవ్వడం లేదు. Revenue Board వారికైనా డబ్బు వస్తున్నదా అంటే ఇదివరకు 1000, 1500 రూపాయలు వస్తూంటే ఇప్పుడు revenue board వారు వేలముపెట్టడంతో రెండుమూడువందల రూపాయలకంటె ఎక్కువ రావడం లేదు. ఎందుచేతనంటే ఇదివరకు ఆడబ్బు గ్రామస్థుల సౌకర్యంకోసం ఖర్చు పెట్టబడుతూ ఉండేది. ఇప్పుడు ఆడబ్బులో ఒక కానీకూడా పంచాయతీబోర్డుకు ఇవ్వడంకాని, గ్రామస్థులకొరకు ఖర్చుపెట్టడంగాని లేదు. అటువంటప్పుడు మేమెందుకు పాడాలని ఎవరికి వాళ్లు వేలంపాట పాడడం మానివేశారు. పంచాయతీబోర్డు చెరువులను Revenue Board స్వాధీనంచేసికొన్నందువల్ల పంచాయతీబోర్డుకు చాల నష్టము వస్తున్నది. రెండుసంవత్సరాలనుంచి వేలమువేస్తున్నారు. ఇదివరకు 10, 15 సంవత్సరాలనుంచి పంచాయతీ స్వాధీనంలో ఉన్నది. అటువంటిదానిని Revenue Board వారు స్వాధీనంచేసుకొని ఆ డబ్బును పంచాయతీకి ఇవ్వకుండా అంతా వారే తీసుకోవడంవల్ల చాల నష్టమువస్తున్నది. దీనికోసం వాళ్లు దావాలు వేయాలనికూడా ప్రయత్నం చేశారు. కాని దానిమీద పంచాయతీకి హక్కు ఉన్నదో లేదో స్పష్టంగా తేలకపోవడంవల్ల ఆప్రయత్నం విరమించుకొన్నారు. దానిని రెవెన్యూబోర్డుకు స్వాధీనంచేసినా, పంచాయతీబోర్డుకు స్వాధీనంచేసినా ఎవరికి స్వాధీనంచేసినప్పటికి ఆ వచ్చే డబ్బుమాత్రం పంచాయతీబోర్డుకు ఇచ్చేటట్లు చేస్తారని ఆశిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

Sri Y. Channiah.—అధ్యక్షా మహాశయా, స్వపరిపాలనాశాఖా మాత్యులవారు ప్రవేశపెట్టిన Demand ను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. మా గుంటూరుజిల్లాలోకల్లా రేపల్లెతాలూకా చాలా వెనుకబడిన తాలూకా. కాని చవిటిభూములు, మెతకభూములు అవడంవల్ల మా జిల్లాబోర్డురోడ్లు పాడైపోయి ప్రజలు చాల అవస్థపడుతున్నారు. ప్రతిరోజు అక్కడనుంచి అనేక జాబులు వస్తున్నాయి. మీరు ఈ Demand చేయించండి చాలా బాధపడుతున్నామని చెప్తున్నారు. 52 వ సంవత్సరంలో మా తాలూకాలో లక్షలకొలది ఖర్చుపెట్టి రోడ్లువేసినారు. 52 సంవత్సరంలో తోలినరాయికూడా ఇంతవరకు పరచలేదు.

అది అలాగ నేడున్నది. జిల్లాబోర్డురోడ్లలో తుమ్మలమంచి శేపల్లెకు, అత్తివ్రల దీవినుంచి శేపల్లెకు—దూలిపూడినుంచి శేపల్లెకు, వెంగిపల్లెనుంచి శేపల్లెకు—ఈ రోడ్లు మా తాలూకాలో చివరరోడ్లు. అక్కడి ప్రజలు అనేకవిధాల బాధపడు తున్నారు. ప్రక్కనుంచి బురదరోడ్డుమీద గోతులు, రాళ్లలో పోవడానికి ప్రజలు చాల బాధపడుతున్నారు. ముఖ్యంగా ఆ రోడ్లను repair చేయించవలసిందిగా మంత్రిగారిని ప్రార్థిస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి నా అభినందన లను అర్పిస్తున్నాను.

* SRI S. RANGANATHA MUDALIAR :—Sir, I want to bring to the notice of the Hon. Minister the deplorable condition of the roads maintained by the District Board, Chittoor. The Hon. Minister in his recent tour must have seen some of these roads for himself and I do not want to speak about them. But there are roads on which he has not travelled and which he has not seen and I would particularly bring to his notice the following roads.—

(i) Melpadi firka road where a number of buses ply;

(ii) Kadirimangalam road, on the Renigunta-Arkonam road ;

(iii) Bangarupalayam—Gajulapalle road ;

(iv) Aragunta—Gajulapalle road ; and all village roads in general.

Sir, the condition of these roads is too bad and it is high time the Government takes up these roads for some improvement at least. From the condition of the roads, one is anxious to know whether any allotment has been made and granted to the District Board for the maintenance of these roads during the last 3 years and if allotments have been made, whether they have been spent. It is also not known whether these roads and also the village roads have been surveyed and road boundaries fixed to prevent encroachment. The village roads in the district were formed at a heavy cost by spending several lakhs of rupees in the shape of Government grants and under several other heads ; and permits were

Sri S. Ranganatha Mudaliar] [22nd March 1956

issued for buses to ply on almost all these roads. But no attention has been paid all these years for the maintenance of these roads and particularly to keep the surface and width of the roads to the standard width In many cases, the original formation has been reduced to cart-tract by allowing encroachments The result of this neglect will be that these roads will have to be formed at a very heavy cost to the Government. I therefore request that the Government should see to it that the District Boards are severely directed to maintain these roads, particularly the roads on which buses ply, on the same standard as major district roads. Thank you, Sir

SRI V. KODANDARAMA REDDI :—అధ్యక్షా, ఈ పద్దును నేను మనస్ఫూర్తిగా బలపరచలేక పోతున్నాను. మంత్రిగారు తెచ్చినటువంటి ఈ పద్దు చాలదని నామటుకు నేను కొన్ని సలహాలు ఇస్తున్నాను. ముఖ్యంగా ఈ రోజు జిల్లాబోర్డులయొక్క రోడ్లపరిస్థితి ప్రతివారికి తెలిసేఉన్నది. మిత్రులు కొండయ్యగారు చెప్పినట్లు నెల్లూరుజిల్లా గురించి ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. మన వాసుదేవన్ రిపోర్టుచూస్తే జిల్లాబోర్డుయొక్క ఆర్థికపరిస్థితి మనకు విశదమవుతుంది. ఈ పరిస్థితులలో ఈ జిల్లాబోర్డుల రోడ్లయొక్క అభివృద్ధి ఏ విధంగా చేయవలెననేది ప్రభుత్వంవారు ఆలోచించి ఒక నిర్ణీతమైన Scheme ను తయారు చేసి ఒక పంచవర్ష ప్రణాళికమాదిరిగా తయారుచేసి, ప్రతిసంవత్సరం కొంతకొంత రోడ్లు అభివృద్ధిచేస్తే తప్ప వీటిస్థితి నానాటికి హీనస్థితికి వస్తుందని నేను సలహా ఇస్తున్నాను. తరువాత ఈ సంవత్సరం ఈ రోడ్లకుగాను, జిల్లాబోర్డులకు కొంత Grant ఇచ్చారు. అదికూడ జనవరినెల ఆఖరులో ఇచ్చారు. నెల్లూరుజిల్లాబోర్డుకు 1,23,000 రూపాయలుఇచ్చి అది మార్చి 31 తేదీలోగా ఖర్చుపెట్టమని చెప్పారు. ఈ విధంగా జనవరి ఆఖరులోఇచ్చి, మార్చి 31 వ తేదీలోగా ఖర్చుపెట్టండిఅంటే, ఈలోగా ఇంత స్వల్పకాలములో ఏ విధంగా ఆ డబ్బు ఖర్చుపెట్టి రోడ్లఅభివృద్ధి చేయడానికి వీలుఅవుతుందనేది ప్రభుత్వంవారు యోచించారా లేదా అనేటటువంటి సందేహము నాకు ఉంటున్నది. ఈ రోడ్లకుగాను Grant Sanction చేసినటువంటి ఉత్తరువు Special officer కు వస్తే, ఆయన దాన్ని 15 రోజులు తన దగ్గరపెట్టుకొని, తరువాత ఇంజనీరు సలహాతీసుకోవడానికి February 15 తేదీ వరకు అవుతుంది. అటువంటప్పుడు ఈ మొత్తాన్ని మార్చి 31 వ తేదీలోగా వినియోగించలేము, ఇదివరలో District Board చేసినటువంటి పనులకు బాకీపడిన

ఆసాములకు ఈ మొత్తంఇస్తే సరిపోతుందని వారు తీర్మానంచేశారు. కనుక ఇది కేవలం అన్యాయంగా ఉంటున్నది. తరువాత నేను ప్రభుత్వముతోను, Special officer తోను, ఈ Grant పాతరోడ్లను అభివృద్ధి చేసేందుకుగాను ఇవ్వబడింది గనుక ఆ రోడ్లను బాగుచేయవలెనని చెప్పిన తరువాత, 50% ఈరోడ్ల క్రింద ఖర్చుపెట్టి, 50% బాకీలకు ఇవ్వవలసిందిగా తీర్మానంచేశారు. కాని, ఈ 50% కూడ మార్చి 31 తేదికి ఖర్చుపెట్టడానికి అవకాశంఉండదు. ఏ 10% మాత్రమే ఖర్చుపెట్టి కొదమ అంతాకూడ పాతబాకీలకు ఇచ్చేస్తున్నారు. కనుక ఈ విధంగా ఒక Grant ఇచ్చేటప్పుడు అది ప్రారంభములోనే ఇచ్చి, అది సద్వినియోగమయ్యేటట్లు ప్రభుత్వము చూడవలసియుంటుంది. అందులో ఈ సంవత్సరం మంత్రిగారు దీనికి చాలా కొద్ది మొత్తాన్ని కేటాయించారు. ఈ మొత్తములో జిల్లాబోర్డురోడ్లను ఏ విధంగా అభివృద్ధిచేయడానికి వీలుంటుందో అర్థంకావడంలేదు. ఈ జిల్లాబోర్డులగురించి ప్రభుత్వంవారు వీటి కాలపరిమితిని పెంచడం ఎన్నికలు జరపవలెనని ఆలోచించడం జరుగుతున్నది. ఈ ఎన్నికలు జరిగిన తరువాత, రేపు రాబోయే అధ్యక్షులు ఈ Deficit budget ను ఏ విధంగా సమకూర్చడానికి అవకాశముంటుందో నాకు అర్థంకావడంలేదు. ఇప్పుడు జిల్లాలో National Highways, Provincial Highways ఉన్నాయి. వాటిని జిల్లాబోర్డురోడ్లతో పోల్చిచూస్తే, జిల్లాబోర్డు రోడ్లు చాలా అధ్వాన్నపరిస్థితిలో ఉన్నాయి. కాబట్టి ఈ రోడ్లకుగాను, జిల్లా బోర్డులకు Grant ఎక్కువ చేయవలసిందని కోరుతున్నాను. తరువాత ఈ జిల్లా బోర్డులయొక్క కాలపరిమితిని మనము పొడిగించి, వాటికి Advisory committeesను నిర్ణయించబోతున్నాము. ఈ Advisory committees యొక్క functions గురించి మన మంత్రిగారు ఇటీవల ఒక Press Communique ఇచ్చారు. అటువంటి Advisory committees ఎందుకు పెట్టారో నాకు అర్థంకావడంలేదు. ఈజిల్లాబోర్డులకు కేవలం సలహాఇచ్చేందుకు ఒక P.A.ను ఇస్తే సరిపోతుందేమో అనుకొంటాను. ఇప్పుడు అనుకొన్న Advisory. committees ను నియమించినట్లయితే, ఈ సభ్యులు సూచించే సలహాలు వారు తీసుకొంటే తీసుకోవచ్చు లేకపోతే త్రోసి పుచ్చవచ్చు. అందువల్ల ఈ Advisory committees వల్ల ప్రయోజనంలేదని, ఇవి అక్కరలేదని నేను సలహాఇస్తున్నాను. ఒకవేళ ఆ సలహా సంఘాలనువేస్తే, అధికారముతోటి వేయండి. వారికి కొంత అధికారము ఇవ్వండి. అది లేనప్పుడు, అవి ఉండికూడ ప్రయోజనంలేదు. మనకు విశాలాంధ్ర రాబోతున్నది. ఇప్పుడు ఎన్నికలు మీరు అనుకొన్నట్లు జరుగబోతే, ఇంకా 2,3 సంవత్సరములవరకు, ఈ జిల్లాబోర్డులు Special officers చేతిలోనే ఉండబోతాయేమో

Sri V. Kodandarama Reddi] [22nd March 1956

అని అనుమానంగా ఉన్నది. ఇటువంటి పరిస్థితులలో ఈ Advisory committees అనేవి తీసుకువచ్చి, వాటికి ఏమి అధికారము ఇవ్వకుండా ఉండడమంటే, ఇది కేవలం ఒక Force క్రింద తయారవుతుందేగాని, మరొకటికాదు. ఈ విధంగా చేయడం ధర్మంకాదని నేను మనవిచేస్తున్నాను. తరువాత పంచాయితీబోర్డులకు ఈ సంవత్సరంఇచ్చిన Grant కూడ చాలా లోపంగాయున్నది. పంచాయితీ బోర్డుకువచ్చే వరుమానం అంతాకూడ ప్రభుత్వంవారు తగ్గించి వేస్తున్నారు. కోటి రెడ్డిగారు చెప్పినట్లు, ఇదివరలో పంచాయితీబోర్డులకు చేపలవేలములో కొంత డబ్బు వస్తూయుండేది. ప్రతిగ్రామంలోను చెరువు ఉంటుంది. దానిలోని చేపలు వేలము వేసుకొనడం మూలంగా కొంతడబ్బు వచ్చేది కాని అదికూడ ఇప్పుడు లేకుండా ప్రభుత్వంవారు Fishermen Co-operative society అని ఒకటి పెట్టి వాటికి ఈ చేపల విషయంలో first priority ఇచ్చి, పంచాయితీబోర్డులకు second priority ఇస్తున్నారు. ఈ విధంగా పంచాయితీబోర్డులయొక్క ఆదాయాన్ని తగ్గించడమే కాకుండా, వారికిఉన్న వసతులుకూడ లేకుండా చేయడమంటే, గ్రామరాజ్యం అనేది ఏ విధంగా నిర్మించగలరో, ఇటువంటి పంచాయితీ బోర్డులవల్ల ప్రజలకు ప్రయోజనమేమో నాకు అర్థంకావడంలేదు. కనుక పంచాయితీబోర్డులు ఈ విధంగా ఉండేదానికంటే, వీటిని రద్దుచేసి, అవన్నీకూడ ప్రభుత్వము స్వాధీనం చేసుకొని, ఏ తాశీల్దారుతోనో, డిప్యూటీ తాశీల్దారుతోనో సక్రమంగా పరిపాలనచేయిస్తే బాగుంటుందని నేను సలహాఇస్తున్నాను. ఏమైనప్పటికి, ఈ పంచాయితీబోర్డులకు Grant చాలా తక్కువగాఉన్నది. కాబట్టి, ప్రభుత్వము ఆర్థికంగా సరిగాలేదు, అనుకోకుండా, దీనిని అభివృద్ధి చేసేందుకు ఎక్కువ కృషి చేయవలెనని కోరుతున్నాను. ఇకమీదట ఈ రోడ్లుయొక్క పరిస్థితి కొంత బాగుచేస్తారని నేను ఆశిస్తూ ఇంతటితో సెలవుతీసుకొంటున్నాను.

Sri R.B.RAMAKRISHNA RAJU:—అధ్యక్షుమహాశయా, 1956-57 సంవత్సరం ఈ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో మొదటి సంవత్సరమైయున్నది. ఈ పంచవర్ష ప్రణాళికలో ముఖ్యంగా గ్రామాలకు అనేక సౌకర్యాలు కలుగజేస్తారని అందరు చెప్పుతున్నారు. ఇదంతా ప్రచారంచేస్తూ చాలా meetings జరిగినాయి. గ్రామాలలో ప్రజలంతా చాలా ఉత్సాహంతో, ఆశతో ఉంటున్నారు. ముఖ్యంగా మా చిత్తూరుజిల్లాలో, రాకపోకల సౌకర్యాలకు కావలసిన రహదార్లు చాలా ముఖ్యమైనటువంటివి. వీటి విషయమై ఈ బడ్జెటులో ఏమాత్రము డబ్బు కేటాయించబడింది అనే విషయంగురించి నేను కొంచెము ప్రస్తావించదలచాను. అంతకంటె విశేషంగా ఏమి నేను చెప్పదలచుకోలేదు. నిన్న civil worksను గురించి చర్చించే సందర్భంలో నేను ఈ విషయాన్ని గురించి ప్రశ్నిస్తే, ఇది నాకు

సంబంధించింది కాదు, Demand లో వస్తుందని సంజీవరెడ్డి గారు సెలవిచ్చారు. ఈ Demand లో చూస్తే "Grant for village communications" అని ఉన్నది.

"Local bodies are eligible for grants from State Revenues ordinarily equal to half the expenditure incurred on approved schemes of construction or improvement of village communications".

అని ఉన్నది. ఇందులో మూడు లక్షలా వెయ్యిరూపాయలు మాత్రమే village communications కు వేసి ఉన్నది. నిజంగా చూస్తే ఈ మొత్తమంతా ఒక firka కు కూడ చాలదు. ఈ కొద్దిమొత్తముతో 11 జిల్లాలలో ఎన్ని కొత్త రోడ్లు వేయబోతారో అర్థంకాకుండా ఉన్నది. అయితే, ఈ రోడ్లకుగాను జిల్లా బోర్డువారు గనుక ఖర్చుచేసినట్లయితే, అందులో half grant ఇస్తామని అన్నారు. కాని ఆ జిల్లాబోర్డుకూడ ఇప్పుడు జాస్తిగా ఖర్చుచేసే పరిస్థితులలో లేదని మంత్రిగారికి తెలుసును.

The Hon. Sri A. B. NAGESWARA RAO :— District roads కు 5.5 lakhs వేసే ఉన్నది. Village communications కు 3.01 అని ఉన్నది.

SRI R. B. RAMAKRISANA RAJU :—Village communications కు, ఈ డబ్బు ఎవరిద్వారా ఖర్చుచేస్తారు ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—Through the Inspector General of Local Administration.

SRI R. B. RAMAKRISHNA RAJU :—పోనీ ఎవరైతేయేమి. అంటె పంచాయతీవాళ్లు వీటికి ఖర్చుపెట్టుకొంటే, దాంట్లో సగము ప్రభుత్వం ఇస్తుందన్న మాట మేము చెప్పేది, ఒక గ్రామంనుంచి ఇంకొక గ్రామానికి పోయేందుకు కావలసిన రోడ్ల సౌకర్యంగురించి చెపుతున్నాముగాని, గ్రామం లోపలపోయేందుకు కాదు. ఒక గ్రామంనుంచి ఇంకొక గ్రామానికి రోడ్డువేసేందుకు ఈ పంచాయతీవాళ్లు ఆ పంచాయతీవాళ్లు కలిసి ఇచ్చినట్లయితే, ప్రభుత్వము అందులో సగము ఇస్తామని అంటున్నారు. దీనికి కూడ మూడులక్షలుమాత్రమే కేటాయించారు. ఈ మూడులక్షలు 11 జిల్లాలకు ఏమిచాలుతుందో ఆలోచించండి. పంచాయతీబోర్డులకు అసలే డబ్బులేదని అందరు చెప్పారు. వారికి ఇవ్వవలసినటువంటి 12½%కూడ ఇవ్వడంలేదు. అట్లాంటప్పుడు, ఈ రోడ్లకుగాను వారు ఏవిధంగా ఖర్చు

Sri R. B. Ramakrishna Raju] [22nd March 1956

పెట్టుకోగలుగుతారు ? వీరు దీనికి ఇచ్చేదికూడ మూడులక్షలుమాత్రమే అంటే ఈ village roads కు ఎక్కడా ఏమి ఆస్పదము ఉన్నట్లు నాకు కన్పించడం లేదు. అయితే "grants from Central Road Fund" అని ఇంకొక provision ఉన్నది. అందులో నుంచి 4 లక్షలు, 96 వేలు రూపాయలు వస్తుంది. ఈ డబ్బు ఏవిధంగా ఖర్చుపెడుతున్నారు అనేది ఇందులో కన్పడలేదు. ఈ సందర్భంలో నేను ఒకవిషయం మనవి చేస్తున్నాను. ప్రభుత్వము half-grant ఇస్తుందనే పద్ధతి లేకుండా, సాధ్యమైనంత వరకు ప్రభుత్వమే మొత్తంగా ఖర్చుపెట్టి . . .

THE HON. SRI A. B. NAGESWARA RAO :—Central Road Fund అనేదానికి roads estimates తయారుచేసి Central Government కు పంపించి, వారి approval వచ్చిన రోడ్లకే ఆ డబ్బు ఖర్చుపెట్టాలి.

SRI R. B. RAMAKRISHNA RAJU :—ఈ డబ్బు village roads కు ఖర్చుచేయండని మనవి చేస్తున్నాను. Village roads ఎక్కడెక్కడైతే ముఖ్యంగా అవసరమో, అటువంటివాటికి estimates తయారుచేసి వాటిని approve చేయించి, ఆవిధంగానైనా చేస్తే మంచిదని మనవిచేస్తున్నాను. ఈ డబ్బు వృధాకాకుండా, దాన్ని వినియోగించేందుకు ప్రయత్నిస్తే కొంతవరకైనా పని జరుగుతుందని అనుకొంటాను.

ఇకపోతే మరొకవిషయము ఉన్నది. major District Board roads కు మాత్రము అయిదులక్షలు అని అన్నారు. బహుశ ఇప్పుడు ఉన్నరోడ్లకే అది అంతా ఖర్చు అవుతున్నదని అనుకుంటున్నాను ఇక అందులో క్రొత్తరోడ్లు వేయటానికి ఆస్పదము యేమీలేదు. ఇప్పుడు ఉన్నరోడ్లుకే డబ్బు చాలకుండా పోతున్నది. కాబట్టి యిక ఏవైనా కొత్తరోడ్లు వేయాలంటేగాని, village roads సంగతిగాని యేమిటి అవుతుంది అనేది యీబడ్జటులో ఎక్కడ కన్పించడము లేదు. కాబట్టి యిది చాలా అసంతృప్తిగా ఉన్నట్లైనని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

మా జిల్లాలో యిదివరలో famine roads అనిచెప్పి ఒక గ్రామమునుంచి యింకొక గ్రామానికి రోడ్లు అనేకము వేశారు. అందులో ముఖ్యంగా అల్లూరు నుంచి దేవళంపేటవరకూ పోయే రోడ్డు ఒకటి ఉన్నది. తరవాత ఈ అల్లూరు నుంచే సురేంద్రనగరంకు యింకొక రోడ్డు వేశారు. ఇవి రెండూకూడ కొత్తగా వేసిన రోడ్లు. ఇవి వేసేటప్పుడు మొట్టమొదట మట్టిరోడ్డుగానే వేశారుకాని, తర్వాత అప్పటినుంచి యిప్పటివరకు వాటిమీద డబ్బు ఏమాత్రము ఖర్చుచేయలేదు. ఇక

22nd March 1956] [Sri R. B. Ramakrishna Raju

ఈ రోడ్లగతి యింతేనా ? అవి వేసినవి వేసినట్లుగానే ఉన్నవి. అవి వేయించి ఎన్నో సంవత్సరాలు అయినది. దీని విషయములో మంత్రిగారు ఏమి జవాబు చెబుతారు ? ప్రభుత్వంవారుయిచ్చే గ్రాంట్లు అన్నీగూడ ఏలాంటి సంబంధము లేని District Board roads కు, Panchayat Board roads కు ఖర్చు అయి పోతున్నాయి. ఇదేమాదిరిది యింకొక రోడ్డు ఉన్నది అది పాతగుంటనుంచి దోర్నకండాలవరకూ వేశారు. ఇదివరకు వేసిన famine roads లో యిది చాలా ముఖ్యమైన రోడ్డు-పాతగుంటనుంచి దోర్నకండాల పోయే రోడ్డు అడవులలోనుంచి, కొండలలోనుంచి పోతుంది. మధ్య మధ్య అక్కడక్కడ ghat ప్రాంతాలుకూడ ఉన్నవి. ఈరోడ్లను ప్రభుత్వము famine time లో ఎంతో డబ్బు ఖర్చుపెట్టి వేయించారు. ఈ రోడ్లువేసినవి వేసినట్లుగానే ఉన్నవి. మరల ప్రభుత్వంవాటి మీద దమ్మిడీ ఖర్చుచేయలేదు. కాబట్టి యీ రోడ్లు చెడిపోకుండా ప్రభుత్వం గమనించి, చేసేటటువంటి ఖర్చులువృధా అయిపోకుండా ఫలితముపొందేటట్లు చేస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

SRI P. GUNNAYYA :—అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ కొన్ని ముఖ్యమైన విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకొని రాదలచి మాట్లాడుతున్నాను. మా శ్రీకాకుళం జిల్లా పాతపట్టణం తాలూకాకు సంబంధించినంతవరకు, ఆ ప్రాంతములో పర్లాకిమిడి రాజాగారి హయాములో ఎప్పుడో 15 రోడ్లు వేయించారు. ఆ రోడ్లకు మరల యింతవరకు ఏలాంటి మరమ్మతులు లేకుండా అట్లాగే ఉండిపోయినవి. ఇప్పుడు ఆ రోడ్లు మరమ్మతు చేయవలసిన అవసరముఉన్నది. ఆ ప్రాంతములో ముఖలింగము అనే దేవాలయము ఉన్నది. పాతపట్టణమునుంచి, ముఖలింగం దేవాలయమునకు ప్రతివారము సుమారు ఏ అయిదారువందలమందో, యింకా ఎక్కువగానో వస్తూఉంటారు ఆ రోడ్డును జిల్లాబోర్డు వారిని వేయమని ఎన్నోసార్లు చెప్పాము. ఆ రోడ్డు చెడిపోయింది. ఇప్పుడు అయిదు ఆరువందల రూపాయలు ఖర్చుచేస్తే, ఆ రోడ్డుమరమ్మతు అవుతుంది. ప్రజలు ఆ దేవాలయానికి వెళ్లటానికి రావటానికి సౌకర్యము యేర్పడుతుంది. అటువంటి ముఖ్యమైన రోడ్డు యింతవరకు మరమ్మతు చేయించకుండా ఉండడము చాలా విచారకరముగా ఉన్నది. ఈ రోజులలో జిల్లాబోర్డుల రోడ్లు ఎంత అధ్వాన్నస్థితిలో ఉంటూన్నవో మంత్రిగారికిగూడ తెలుసును. మంత్రిగారుకూడా మునిసిపల్ చేర్మనుగా ఉండియున్నారు. రోడ్లవిషయములో వారికి బాగా అనుభవము ఉన్నదే. స్థానికపరిపాలన యొక్క కష్టసుఖాలు వారికి బాగా తెలుసును ప్రస్తుతము యీ జిల్లాబోర్డుల పరిపాలన ఏ విధముగా ఉన్నదంటే అంతా ఒక post office business గా ఉన్నది. అంతకుతప్ప మరేమి కన్పించదు. మా

శ్రీకాకుళం జిల్లాకు సంబంధించినంతవరకు యీ పరిపాలన post office మాదిరిగా నడుస్తున్నది. ఇప్పుడు special officer ను వేశారుగాని, పనులుయేమీ జరగడం లేదు. స్థానిక సంస్థలు అన్నీ ఇదివరకు ప్రజల పరిపాలనలో ఉండేవి, అలాంటివి యిప్పుడు special officer చేతులలో పెట్టారు. పరిపాలన సక్రమముగా జరగడము లేదు. అందువల్ల యీ special officer యొక్క పరిపాలన తగ్గించి, మరల ఎన్నికలు పెట్టించి, ప్రజాపరిపాలన సాగించమని అంటున్నాను. ఇదివరకే ఎన్నోసార్లు ఎలెక్షన్సు పెట్టించి ప్రజాపరిపాలన సాగించండని సభ్యులుకూడ ఎంతో మంది మనవిచేసియున్నారు. కాని ప్రభుత్వము వినిపించుకున్నట్లు తోచడములేదు. ప్రతి సంవత్సరము జిల్లాబోర్డుల కాలపరిమితి పొడిగిస్తూ వస్తున్నారు. Special officers యొక్క పరిపాలన యేవిధంగాఉన్నదో చెబుతున్నాను వినండి. మా జిల్లాలో ఎవరైనా పెద్దవారు పరాయి రాష్ట్రములనుంచివస్తే, వారు బసచేయటానికి బంగళాలు కట్టించిఉన్నారు. ఆ బంగళా విషయము special officer చేతులలోచాల మటుకు black-market జరుగుతున్నది. ఎట్లాగంటే, ఆ బంగళాలు ఇప్పుడు నెలల తరబడి అద్దెలకు ఇచ్చారు. అద్దెలకు యిస్తే, ఎవరువస్తారు? అద్దెలకు నెలల పర్యంతము, సంవత్సరాల పర్యంతము అద్దెకు యివ్వవద్దని M.L.A. లుగా ఉన్న మేము ఎన్నోసార్లు special officer గారికి చెబితే, ఆయన మామాట వినడములేదు. కాబట్టి జిల్లా బోర్డుల పరిపాలన special officers చేతులలో పెట్టి post-office business జరిపించే బదులు, ఈ special officers ను, యీ post office business ను వెంటనే ఎత్తివేసి, ఎన్నికలు జరిపించి ప్రజాపరిపాలనా సాగించవలెనని కోరుతున్నాను. ఈ special officers జిల్లా బోర్డులను పరిపాలించే సందర్భములో, పై ఆఫీసర్లు లగాయతు క్రింద ఉన్న ఆయుర్వేద మేస్టరువరకూ అందరికీ రాజకీయాలు నేర్పుతున్నారు. అక్కడకూడ పార్టీలు ఏర్పడుతున్నవి. ఇక్కడ మనకు ఎసెంబ్లీలో కాంగ్రెసుపార్టీ, కమ్యూనిస్టుపార్టీ, సోషలిస్టుపార్టీ, independents, ప్రజాపార్టీ, యిన్ని పార్టీలు ఉంటున్నప్పుడు, అక్కడకూడ పార్టీలు ఎందుకు? ఈ పార్టీలు చాలవా? పల్లె ప్రాంతాలలో చదువుకునే పిల్లలకు గూడ రాజకీయాలు నేర్పుతున్నారు. గ్రామాలలో యీ విధముగా జరుగుతున్నదని M.L.A. లు అయిన మేము వెళ్లి special officer కు చెబితే, ఆయన దానిని చెవిన పెట్టుకోవడములేదు. పోనీయండి, వారిమీద ఏదైనా action తీసుకొన్నారాంటే, అదికూడ కన్పించదు. Special officer వద్దకు వెళ్లి ప్రజాప్రతినిధులమైన మేముచెప్పినప్పుడైనా, వారు చర్యతీసుకోకపోవడము చాలా శోచనీయముగా ఉన్నది. అందువల్ల యీ రాజకీయాలు గ్రామాలలోకి ప్రాకిపోతున్నవి కాబట్టి, అవి అక్కడికి కూడ ప్రాకిపోకుండా జిల్లా బోర్డులకు ఎన్నికలు జరిపించి, ప్రజా పరిపాలన సాగే

టట్లు చేస్తారని మంత్రిగారిని కోరుతున్నాను. మా పాతపట్టణము ఏరియా ఇదివరకు జమీందార్ల చేతులలో ఉండేది. జమీందార్ల చేతులలో ఉన్నప్పుడే, యీ ప్రాంతాలలోని రోడ్లు బాగా ఉన్నవి అనుకొంటున్నారు. ఆనాడు జమీందార్లు వేసిన రోడ్లు యింతవరకు రిపేరు చేయబడలేదు. తరువాత నారాయణ పట్టణము వెళ్ళే రోడ్డు ఒకటి ఉన్నది. ఆ రోడ్డులోనే నేను ఉన్నాను. ఆ రోడ్డు వేయటానికి జిల్లా బోర్డువారు 26 వేల రూపాయలు యిచ్చారు. అందులో పదివేల రూపాయలు మాత్రమే ఖర్చు చేశారు. ఇప్పుడు ఆ రోడ్డు యావత్తు పోయింది. ఆ రోడ్డు ఎందువల్ల పోయిందో, అది ఇంజనీర్లయొక్క తప్పో, మరి యింకా ఎవరి తప్పో, లేదా contractors యొక్క తప్పో, విచారించినవారు లేరు. ఇంతవరకు దాని విషయములో ఏ విధమైన enquiry గూడ చేయలేదు. వీటినన్నింటినిబట్టి చూస్తే, జిల్లాబోర్డుల పరిపాలన యీ special officers చేతులలో అంత లక్షణముగా జరుగుతున్నదని మంత్రిగారు గ్రహిస్తారని ఆశిస్తున్నాను.

మా జిల్లాలోని టెక్కలి తాలూకాలో మన శాసనసభ అధ్యక్షులవారి constituency ఉన్నది. అందులో పాత తలగామ్ ఫిర్కా అనేది ఉన్నది. మా జిల్లా బోర్డుకు అధ్యక్షులవారు ఆనాడు ప్రెసిడెంటుగా ఉన్నప్పుడు ఆ జిల్లాలో ఎన్నో రోడ్డు, సుమారు 20, 30 రోడ్లవరకూ వేయించారు. జిల్లా బోర్డుల పరిపాలన ఆ రోజులలో స్వంత పరిపాలనగా ఉండేది గనుక, వారికి వీలు అయినన్ని రోడ్లు వేయించి, ప్రజలకు ఎంతో సౌకర్యము కలుగజేశారు. ఇప్పుడు ఆ రోడ్లు అన్నీ మట్టిపాలు అయిపోతున్నవి. ముఖ్యంగా టెక్కలి తాలూకా, మన అధ్యక్షుల వారి constituency వారి constituency లో ఉన్న రోడ్లే అంత అధ్వాన్నస్థితికి వచ్చినవి. ఆ రోడ్లు అన్నీ మట్టికొట్టుకొని పాడైపోతున్నవి నేను ఆ ఏరియాలో కోట బొమ్మలమీదుగానే వెళ్లుతూ ఉంటాను. రోడ్లను నేను చూచాను. అధ్యక్షుల వారి constituency లో ఉన్న రోడ్లనే ఆవిధముగా మరమ్మతు చేయించకుండా విడిచిపెట్టితే, యిక తక్కిన వారి సంగతి యేమి కావాలి? పెద్ద పెద్ద M.L.A. వారికి ఉన్న పలుకుబడిని ఉపయోగించుకుని వారి పనులు నెరవేర్చుకుంటున్నారు. ఇక మాబోటి చిన్న చిన్న M.L.A ల గోడు చూచేవారేలేరు కాబట్టి జిల్లా బోర్డుల పరిపాలన వృథాగా ఉన్నది. అంతా Post office business అంతకన్నా యేమీ కన్పించడములేదు. పరిపాలనలో యేమి జరుగుతున్నదని ప్రజలకు తెలియడమేలేదు. అందువల్ల జిల్లా బోర్డుల పరిపాలన యీ special officers చేతులలోనుంచి తొలగించి, త్వరలో ఎన్నికలు జరిపించి ప్రజాపరిపాలన ప్రవేశ పెట్టవలసిందిగా మంత్రిగారిని కోరుతూ అధ్యక్షులవారు నాకు యీ అవ

కాశము యిచ్చినందులకు వారికి నా అభివందనములు తెలియజేస్తూ యింతటితో విరమిస్తున్నాను.

Sri P. BAPAYYA.—ఉపాధ్యక్షు మహాశయా, సామాన్యముగా ప్రభుత్వానికి వచ్చే ఆదాయములో ఎక్కువ భాగము గ్రామాలనుంచే వస్తున్నది. అటువంటప్పుడు గ్రామాల పరిపాలనకు సంబంధించినంతవరకు ఎక్కువగా గ్రాంటు ప్రభుత్వము యివ్వకపోవడము శోచనీయము. గ్రామాలు యీ రోజులలో ఆరోగ్యము విషయములోగాని, రోడ్ల విషయములో గాని, యింకా అనేక యితర విషయాలలోగాని, ఎలాంటి పరిస్థితులు ఉంటున్నవో ప్రభుత్వం విచారించి అవి స్థానిక పరిపాలన శాఖద్వారా సరియైన స్థితిలో ఉంచవలసియున్నది. ఈ సౌకర్యాలు అన్నీ చేయవలసినది. స్థానిక పరిపాలనా సంస్థలే కాబట్టి అటువంటి విషయములలో ప్రభుత్వం గ్రామాలకు సంబంధించినంతవరకైనా ఎంత ఎక్కువగా గ్రాంటు యిస్తే అంత ఎక్కువగా గ్రామాలు బాగుపడుతాయి అని చెబుతున్నాను. గత సంవత్సరముకంటె యీ సంవత్సరము ప్రభుత్వము యిచ్చే గ్రాంటు తగ్గిందంటే, గ్రామాభ్యుదయము ప్రభుత్వ దృష్టిలో లేదన్నమాట. గ్రామాల విషయములో ప్రభుత్వము చేసే సౌకర్యాలను బట్టి చూస్తే ప్రభుత్వము గ్రామాలయందు చాలా చిన్నచూపే చూస్తున్నదని చెప్పక తప్పదు.

జిల్లా బోర్డుల పరిపాలన సంగతిచూస్తే, అవి Special Officers చేతులలో నిర్వహింపబడుతున్నది కాని, పరిపాలన ఏ మాత్రము బాగాలేదు. జిల్లా బోర్డుల ఆధీనములో ఉన్న ప్రాథమిక పాఠశాలలు, అక్కడ ఉండే భవనాలు, రోడ్లు అన్నీగూడ ఎంత అధ్వానపు స్థితిలో ఉన్నవో చెప్పటానికి వీలుకాకుండా ఉన్నది. గ్రామాలలో ఉండే పాఠశాలలకు చాలా చోట్ల Buildings లేవు. అద్దె యిళ్లలో ఉంటున్నవి లేకపోతే పూరిపాకలలో ఉంటున్నవి. కొన్ని చోట్లలో అవి ఇరుకు యిళ్లలో పెట్టియున్నారు. ఆ యిళ్లు చాలి చాలకుండా ఉంటే పూరి యిళ్లలో కొన్ని ఉన్నవి. సూర్య చంద్రాదుల రశ్మికూడా శోకనివిగా ఉన్నవి. అటువంటి గుహ్యాగారములుగా ఉండే చిన్నచిన్న యిళ్లలో ఉంచితే పిల్లలకు ఆరోగ్యము ఎట్లా ఉంటుంది ? ఏ మాత్రముగూడ గాలిరాని కొంపలలో యీ పాఠశాలలు ఉంచారు. చూడటానికే ఎంతో అసహ్యముగా ఉంటున్నవి. ఈ పాఠశాలలు ఎంతో ఆకర్షవంతముగా ఉంటే, చదువుకునే పిల్లలుకూడ ఎంతో ఉత్సాహవంతులై చదువు నేర్చుకుంటారు. చదువుకూడ రావటానికి అవకాశములు ఉంటాయి అట్లా చేయకుండా చీకటి యిండ్లలో యీ పాఠశాలలను పెట్టి, పిల్లలకు చదువురమ్మంటే, ఎట్లా వస్తుంది ? ప్రభుత్వం యీ విషయము గమనిస్తారని అనుకుంటున్నాను.

మా తిరువూరు తాలూకాలో ఉన్న రోడ్లను గురించి కొన్ని విషయాలు చెప్ప దలచాను. ఇదివరకు ఇరవై సంవత్సరములనాడు విస్సన్నపేట, పోలవరము నుంచి, పశ్చిమ గోదావరి జిల్లాలో ఉన్న తమ్మిలేరుకు కలిపే రోడ్డు ఒకటి ఉన్నది. ఇరవై సంవత్సరాల క్రింద వేసిన మట్టి రోడ్డు అదే విధముగా ఉన్నది. ఆ మట్టి రోడ్డుమీద యింతవరకు యీ ఇరవై సంవత్సరాలుగా ఒక పర్యాయముకూడ Metal వేసినట్లు కన్పించదు. 1953 వ సంవత్సరములో జిల్లా బోర్డులు అన్నీ Special Officers ఆధీనములోకి వచ్చినవి. వీరి చేతులలోకి వచ్చే లోపుగా ఈ రోడ్డుకు Metal వేయాలని రోడ్డుమీద metal తీసుకొని వచ్చిపోశారు. ఇంతలోగా ప్రజా పరిపాలనపోయి Special Officers పరిపాలన వచ్చింది. అటు తరువాత యీ రోడ్డును గురించి శ్రద్ధ తీసుకున్నవారే లేరు. మెటల్ వేయాలని తెచ్చిన metal అంత ఏమిఅయిపోయిందో, ఎవరు తీసుకొనిపోయారో, ఎవ్వరికీ ఏమి తెలియని పరి స్థితులు ఉన్నవి. అక్కడ తోలిన metal అంతా మాయమైపోయింది. రోడ్డు చూస్తే యథాప్రకారముగానే ఉన్నది. చివరికీ ఆ రోడ్డుకు మెటల్ వేసే పరిస్థితి వచ్చినాగూడా, తెచ్చిన metal గూడ కనబడకుండా పోయి, చివరకు రోడ్డుకు మెటల్ లేకుండా పోయిన పరిస్థితి ఏర్పడింది

తరువాత నూజివీడు, విస్సన్నపేట road లో, కొండపర్వమీదుగా చిత్తపూరుకుపోయే రోడ్డు ఒకటి ఉంది. అది మట్టిరోడ్డే. అది 15 సంవత్సరాల క్రింద పోశారు. ఆ రోడ్డు ఇప్పుడు ఉన్నదా లేదా అనేపరిస్థితులలో ఉంది. నూజివీడునుంచి గంపలగూడానికి 28 మైళ్ల రోడ్డు ఉంది. ఆ రోడ్డులో చీమలపాడు నుంచి 11 మైళ్లు road వేశారు. అదికూడా 15 సంవత్సరాలక్రితం అడవిలోనుంచి వేశారు. ఈనాడు చూస్తే అడవి పెరిగిపోయి రోడ్డనేది కనిపించకుండాపోయింది. ఆవిధంగా ఏదో చెయ్యాలని కొంతడబ్బు ఖర్చుపెట్టారేకాని ఆ ఖర్చంతా ఇప్పుడు వృథా ఐపోయింది. కొత్తగా ప్రారంభించిన రోడ్లుకూడా అదేస్థితిలో ఉన్నాయి. ఒకవైపున దేశాభ్యుదయానికి త్వరగా ప్రయత్నం చేస్తున్నామని చెబుతూ మరో వైపున ఈ గ్రామాలకు రాకపోకలకుగాని, వైద్య విద్యాసౌకర్యాలుగాని లేనప్పుడు, దేశం ఏవిధంగా ముందుకుపోతుందో నాకర్థంకావడంలేదు. గ్రామాలే మనదేశానికి వెన్నెముకవంటివి. కనుక గ్రామాలు బాగుపడి, అభివృద్ధి ఐతేగాని దేశం అభివృద్ధి కాదు. గ్రామాలు బాగా ఉంటేనే దేశంయొక్క బాగు మనకు కనబడుతుంది. ఇంతవరకూ పట్టణాల అభివృద్ధికే ఎక్కువశ్రద్ధ చూపిస్తున్నారుగాని గ్రామాల విషయమై అంతశ్రద్ధ చూపించడంలేదు. ఇకముందైనా గ్రామాల అభివృద్ధి నిమిత్తమై ఎక్కువశ్రద్ధ తీసుకోవాలని స్థానిక స్వపరిపాలనాశాఖామాత్యులను ప్రార్థిస్తున్నాను.

[22nd March 1956

SRI C. P. THIMMA REDDI :—అధ్యక్షా, ఈబిల్లు బలపరుస్తూ కొన్ని సూచనలు చెప్పదలచుకున్నాను అహోబిలం పెద్ద పుణ్యక్షేత్రమని మంత్రిగారికి తెలుసును. నిన్ననే వెళ్ళి వచ్చారు. ఆ road మీద ఆయన ఎలా పోయివచ్చారో నాకు విపరీతంగా కనిపిస్తోంది. ఆ road ఇదివరకు District Board క్రింద ఉండేది. 50 వేలరూపాయిలు sanction చేసి మట్టి road కొంతవరకూ వేశారు. ఈ District board road లన్నీ చాలా అధ్వాన్నపరిస్థితిలో ఉన్నాయి. ఇది వరకు ఉన్న road లను బాగా maintain చేసి, అభివృద్ధిచేస్తే సక్రమంగా ఉంటుందికాని, కొత్త road లు వేస్తూ పాతవి neglect చేసినందువల్ల ప్రయోజనం ఉండదు. ఇదివరకు కొంత మెటలువేసి వదలిపెట్టిన రోడ్లు వెంటనే అభివృద్ధిచేస్తారని మనవిచేస్తున్నాను. అదికాకుండా ఈ development scheme లో ఒక మార్పు తీసుకువస్తే బాగుంటుందని సలహాఇస్తున్నాను. ప్రజలదగ్గరనుండి contribution తీసుకుని గవర్నమెంటువారు ఇప్పుడు ఖర్చుచేస్తున్నారు. కాని ఇకముందు అర్ధభాగం District Board పెట్టుకునేలాగున అర్ధభాగం ఈ development scheme క్రిందగాని, వేరేరూపంలోగాని, గవర్నమెంటువారి అనుమతిపొంది తెచ్చించడానికి అవకాశంతీసుకుని, ఈ road లూ మిగిలినవి develop చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఏదైనా ప్రజలడబ్బే. ప్రత్యేకించి cess ఇస్తున్నారు. కాబట్టి ఆడబ్బును ఈవిధంగా వినియోగించడం తప్పుకాదు. పనులు మాత్రం కావాలి. road లు గాని, బిల్డింగులుగాని ఏవి అడిగినప్పటికీ డబ్బులేదని చెబుతున్నారు. డబ్బులేదని అందరకూ తెలుసును. కాని ఈ first Five Year Plan క్రింద Second Five Year Plan క్రింద కోటానకోట్లు ఖర్చుచేస్తున్నాము. అది అభివృద్ధిచెయ్యాలి, ఇది అభివృద్ధిచెయ్యాలని ప్రజలు కోరుతున్నారు. మా కర్నూలుజిల్లాకు సంబంధించినంతవరకూ railway cess 9 లక్షలుపైబడి 10 లక్షల వరకూ ఉంది. ఆమొత్తం ఈ road ల క్రింద ఉపయోగించి అభివృద్ధిచేస్తారని ఆశిస్తున్నాను, అహోబిలం road కూడా బాగుచేస్తారని నమ్ముతున్నాను. ఒక్కటేటిక్కి సగం bridge కట్టి వదిలేశారు. ఎక్కువ నీరు వస్తే పైన పారేటట్లుపెట్టారు. మట్టి రోడ్డువేస్తే floods వచ్చినప్పుడు కొట్టుకుపోతుంది. అందువల్ల కొట్టుకుపోకుండా rivetment కడితేనేగాని ఉపయోగంలేదు. రుద్రవరంనుండి నంద్యాల ఒక bus నడుస్తోంది. అక్కడ road లేకపోవడం విపరీతంగాఉంది. మహాదేవపురంమెట్ట మొదలు సుమారు 60 మైళ్లువరకూ కొండప్రాంతం. అక్కడ రోడ్డులేకపోవడం చాలా ఇబ్బందిగాఉంది. దానివల్ల గవర్నమెంటువారికికూడా లాభంఉంది. అటవీ సంపదంతా పైప్రదేశములకు రావాలంటే ఈ road చాలా అవసరం. అడవులలో కొాళ్లు contract తీసుకున్నవారు, వంటచెరుకు, కలప పైప్రదేశములకు తీసుకు

రావాలంటే ఆ road చాలా అవసరం అని మనవిచేస్తున్నాను. ఆలగడ్డలో హైస్కూలుకు మేము 50 ఎకరాల భూమి, లక్షరూపాయిల విలువచేసేది ఇన్నూ బిల్డింగు కట్టించి ఇచ్చాం. Donate చేసిన వ్యక్తి ఉన్నా, ఆ building take up చేయలేదు. అంత ఆస్తి donate చేసినా ఆ School take up చేయకుండా ఉన్నారంటే నాకు ఆశ్చర్యంగా ఉంది. దాన్ని వెంటనే take up చేసి అభివృద్ధి పరుస్తారని ఆశిస్తున్నాను.

SRI P. NARASIMHAPPA RAO :—అధ్యక్షా, మన స్థానిక పరిపాలన శాఖ మంత్రిగారు తెచ్చిన డిమాండును గురించి కొద్దిగా చెప్పదలుచుకున్నాను. వారి డిమాండును చూస్తే నాకు చాలా విచారం వేస్తుంది. కారణం ఏమిటంటే వారికి ఇచ్చిన రెండు Port folios అటువంటివే. Local board Port folio మీద అధికారం డిప్యూటి ముఖ్య మంత్రిగారికి ఉన్నది. Prohibition లోకూడా పోలీసుకు అధికారం ఇచ్చారు. District boards లో Works ఎందుకు వెనుకకు పోతున్నాయి ? డబ్బులేదని చెప్పడానికి కారణం ఏమిటి ? ఇదివరకు జిల్లా బోర్డులు ఎట్లా Function చేసాయి ? 1938 లగాయతు జిల్లా బోర్డులలో నేను వున్నాను, ముఖ్య మంత్రిగారు అప్పుడు Local Board Minister గా ఉండేవారు, ఈ మార్పుకు కారణం ఇంతవరకు చెప్పలేదు. Local Administration Minister గా ఉండి ఖచ్చితంగా కావలసిన డబ్బు అడిగి పుచ్చుకోవాలి. అలా ఎందుకు పుచ్చుకోవడం లేదు. District boards ఎందుకు ఇంత అధ్వాన్నంగా ఉన్నాయి, నా Port folio కు ఇంత డబ్బు కావాలని ఎందుకు అడుగలేదు. అంతా మెత్తదనంగా ఊరుకోవడంవల్ల అయిపోతోంది. ఇదివరకు District Board క్రింద ఎన్ని Powers ఉన్నాయి. ఇంజనీర్లు ఉండేవారు ; అన్ని రోడ్లు ప్రెసిడెంటు క్రింద ఉండేవి. High ways అని కొన్ని రోడ్లు తీసుకువచ్చి వీరికి పెట్టారు. దీనికి దిక్కూదివాణం లేదు. దీనిని చూసేవారు లేరు. Highways Department ఎందుకు పెట్టారు ? ఇదివరకు ఉండేదానిని మీరు ఎందుకు మార్చారు ? ఎందుకు వేరే Highwsys అని పెట్టారు ? ఈ రోడ్లు ఎట్లా బాగుండేవి ఇప్పుడు ఇట్లా ఉండడానికి కారణం ఏమిటి ? ఎందుకు ఈ District Boards ను ఇలా తగలబెడుతున్నారు. Minister గారికి పట్టుదల ఉంటే ఎలాగో కాలక్షేపం అవుతుంది అనుకోకుండా ఉంటే ఈ Port folio ఇంత అధ్వాన్నంగా ఎందుకు ఉండాలని ఆలోచించి ఎందుకు బాగుచేయకూడదని అడుగుతున్నాను. మా శ్రీకాకుళం జిల్లా బోర్డు ఉన్నది. Supersede కాక ముందు 7 లక్షల రూపాయల ఆదాయంతో Special Officer కు అప్పచెప్పారు. Special Officer చేతిలోనికి వచ్చిన తరువాత 3 లక్షల రూపాయలు లోటువచ్చింది.

Sri P. Narasimhappa Rao] [22nd March 1956

మంత్రిగారికి ఇదివరకే చెప్పాము. P.A. తో ఎంతబాధగా ఉన్నదో లంచగొండితనం ఎట్లా జరుగుతున్నదో చెప్పాము. అయినా ఇట్లా ఇంతవరకు ఎందుకు ఉంచారు. అక్కడ ప్రజలు అనుకోవడం ఏమిటంటే మంత్రి వర్గానికికూడా దీనితో ఏదో Link ఉన్నదని 20 మంది M.L.A.s ఏకగ్రీవంగా వెళ్లి చెప్పాము ఎంతవరకు Action తీసుకున్నారు? రోడ్లు ఇంత అధ్వాన్నంగా ఉన్నాయి. లేదంటే పూర్తిగా ఎత్తివేయండి, అన్నీ Highways Department కే ఇవ్వండి, ఇప్పుడు పని చేయించడానికి మనిషి లేడు, మేస్త్రీ లేడు, లేదా ఈ Port folio ఎత్తివేయండి, Education ను తీసి Education Department కు Health విషయాలు Health Department కు అప్ప చెప్పండి, మిగతావి పంచాయితీలకు ఇవ్వండి. బోర్డులు పేరేకాని వారికేమి అధికారాలున్నాయి. ఇప్పుడు సలహా సంఘాలు అంటూ పెట్టారు. మీ పార్టీలోని వాళ్ళ M.L.A.s ను పెట్టి కొన్నాళ్లు పరిపాలిస్తాము అన్నారు. మొదట Resolution Pass చేశారు. దీనిని అనుసరించాలనే నీతిఅయినా మీ పార్టీలో కన్పించదే. ఇది దోపుడువాసం మాదిరిగా ఉన్నది—దోపుడువాసం ఎప్పటికైనా ఉంటుందా? ఎండ ఎక్కగానే దిగువకు రాలుతుంది మరింత T.A. ఖర్చు అవడం మరింత show తప్ప ఏమిటి? ఏకగ్రీవంగా Special Officer నే పెట్టి పరిపాలన చేయించండి. ఇది చేతకాని తవంగా ఉన్నది. దీనిని మంత్రిగారు మార్చుకోవాలని మనవి చేస్తున్నాను.

*SRI VAVILALA GOPALAKRISHNAYYA:—అధ్యక్షా, అసలు జిల్లాబోర్డులు ఏర్పడి జిల్లాబోర్డు ప్రెసిడెంటులు తప్పులు చేసినందువల్ల డబ్బులేకుండా పోతుంది అన్నారు. శ్రీ అప్పారావుగారు చెప్పినట్లు శ్రీకాకుళం జిల్లాబోర్డు అధ్యక్షులుగా తమరు ఉండగా 3 లక్షలరూపాయలు మిగిల్చారు అది ఎందుకు deficit లో పడింది. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాబోర్డులకు ఇవ్వవలసిన educational grant 10 సంవత్సరాలనుంచి ఖచ్చితంగా ఇస్తున్నారా? గుంటూరు జిల్లాకు 5 సంవత్సరాల grant withhold చేసి డబ్బులేదని ఇప్పుడు అంటున్నారు. ప్రజలదగ్గర శిస్తు వసూలుచేయడంలో తగ్గిందా? లేదు. జిల్లాబోర్డు పరిపాలన ఎవరి చేతుల్లో ఉన్నది. Special officer చేతిలో, ఎవరికిపోయి చెప్పుకుంటారు? మంత్రివర్గం చేతులలోకూడ అధికారంలేదు. జిల్లాబోర్డుల ఇతర స్థానికసంస్థల పరిపాలన I. G. of local boards చేతిలోపెట్టారు. సర్వాధికారం ఆయనకే దత్తస్వీకారంచేసిన సంగతి మనం మరచిపోకూడదు. అన్నీ deligate చేసినామని, మంత్రిగారే చెప్పారు. జిల్లా అధికారి కలెక్టరు ఏమి చేస్తాడో తెలియదు. ఏ స్కూలు పెట్టాలన్నా డబ్బు ఇవ్వాలి అంటారు. డబ్బు వసూలుచేసి తమ ఇష్టే ఇష్టం

వచ్చిన masters ను వేసి ఎవరూ రాకపోతే ఎవరికి చెప్పాలో అర్థంకాదు. ఏమిటి అని అడిగితే మీరు administration లో interfere అవుతున్నారంటారు. మీరు దూరంగా ఉండండి అంటారు. బడిలోనికి పిల్లలు రాకపోతే రాకపో నివ్వండి. పిల్లలు రాకపోతే ఎవరికి చెప్పాలి? స్థానికులు బాధ్యతవహించటం లేదంటారు. Education department కు పోతే ఇచ్చే grant వాటికి ఇవ్వరు. ఖర్చు జాస్తి అవుతుంది. ఇది జిల్లాబోర్డో, అధ్యాపన్నంబోర్డో, బ్లాకుబోర్డో తెలియని స్థితిలో ఉన్నది. Advisers వేస్తే ఏమిటి వీరు చేయగలిగేది? Special officers కు ఇష్టమయితే అమలు జరుగుతుంది. Regional Inspectors వారం దరు జిల్లాబోర్డు ప్రసిడెంటు వెంట తిరుగుతుంటారు. ఇప్పుడు Municipal Chairmen, వారుకలిసి మునిసిపాలిటీల ఖర్చులలో తిరుగుతుంటే ఎవరితో చెప్పుకోవడం? ఏరోడ్లకు అడిగినా డబ్బులేదు అంటారు.

THE HON. SRI A. B. NAGESWARA RAO:—Municipal Chairmen తో వెళ్లినవారెవరు?

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Inspector-General of local boards మద్రాసులో ఉంటారు. ఆయనపేరు నాకు తెలియదు. ఆయన గుంటూరు Municipal Chairmen Rajam Company యజమానునితో కలసి బొంబాయివెళ్లి అజంతా గుహలు చూచిఅలా తిరిగివచ్చారు. దీనిని గురించి అడిగాము. మీరు జవాబు ఇవ్వలేదు ఇంతవరకు.

THE HON. SRI A. B. NAGESWARA RAO :—ఈవిషయమై ప్రభుత్వానికి ఇంతవరకు ఏమీ తెలియదు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—అయితే information ఇస్తున్నాను. దయచేసి తీసికోండి. పత్రికలలో పడింది. గుంటూరులోని ప్రజావాణిలో పడింది ఆవార్త. అడిగితే గుంటూరు మునిసిపాలిటీవారు సమాధానం ఇస్తారు. రోడ్లు పాడైపోయాయి. అచ్చంపేట సత్తెనపల్లి రోడ్డు వంతెనలో slab పడిపోయింది. రాత్రిపూట కారుపోతే అమాంతంగా దెబ్బలుతిన్న పరిస్థితి ఉన్నది. బాగుచేసిన దిక్కులేదు: జనానికి చీకటిలో కనిపించేపద్ధతి అయినా చేయండి అంటే లేదు. రు. 50 లు ఖర్చుచేసినా ఆ రోజు accidents జరగకుండా ఉంటాయి. ఆసుపత్రుల్లో మందులు లేవు. సత్తెనపల్లి ఆసుపత్రిలో 8 మంది inpatients కు అవకాశం వుంది. ఆసుపత్రి ఉన్నది కాని inpatients లేరు. ఏమంటే—డబ్బు మాకు ఇవ్వలేదు, మందులు లేవు అంటారు. జిల్లాబోర్డు డబ్బు పనులు చేయడం మానుతున్నారా? సత్తెనపల్లి తాలూకాలో ఎన్ని feeder

రోడ్లకు apply చేశారు ? ఎన్నింటికి sanction చేశారు? Government gran ఇవ్వరు. శ్రీ నాగిరెడ్డి చెప్పినట్లు ఆఖరురోజుల్లో ఇస్తారు. తీసుకోలేదుకాబట్టి ఏమిచేస్తాము అంటారు. మొదట్లోనే allot చేసినది ఎంతో తెలియచేయరాదా? అన్నీఅడ్డంకులే. జిల్లా పంచాయతీ ఆఫీసరువద్దరకుపోతే అక్కడ జరిగేది అంతా అన్యాయంగా ఉన్నది. క్రిందనుంచి పైదాకా లంచాలే. పంచాయతీబోర్డు పరిపాలనలో పై అధికారివద్దకుపోతే ప్రతిదానికి లంచాలే. ఏ పంచాయతీ ప్రసిడెంటు లంచం ఇవ్వకపోతే పంచాయతీ అధికారిపని చేస్తున్నాడు ? వర్షానికి కొట్టుకుపోతోంది అంటే పనిలేదు అంటాడు. ఇది స్థానిక స్వపరిపాలనో లంచాల పరిపాలనో అర్థంకాకుండా ఉన్నది. దురదృష్టవశాత్తు ఈ portfolio నాగేశ్వరరావుగారి చేతిలోనికి వచ్చింది. సత్తెనపల్లి అచ్చంపేట రోడ్డుసంగతి ఆలోచిస్తే నాలుగుబస్సులు నడుస్తున్నాయి; బస్సులు ఆపేయండి; ఎవరూ వెళ్లకూడదని బోర్డు కట్టండి. Accidents జరిగే ప్రమాదాన్నిమాత్రం తీసుకురావద్దని కోరుతున్నాను.

*SRI P. GOPALU REDDI :—అధ్యక్ష మహాశయా, మంత్రిగారు తెచ్చిన డిమాండు చాలా స్వల్పమొత్తమని సలహాఇస్తూ ఈ డిమాండును నేను బలపరుస్తున్నాను. Special officer జిల్లాబోర్డు వ్యవహారాలను నడిపే విషయమై సభ్యులందరూ ఏకముఖంగా విన్నవిస్తున్నారు. జిల్లాబోర్డురోడ్లు ఎంత అధ్వాన్నంగా ఉన్నవి. విపులంగాకూడా చెబుతున్నారు. ఆర్థికంగా వెనుకబడిపోయిన ఈ జిల్లాబోర్డుల ఆర్థికపరిస్థితులను చక్కబెట్టడానికి ప్రభుత్వంవారు కావలసిన Grants పెంచకపోతే కలెక్టరువారు, Special officer గా చేసేది ఏమిఉండదని నేను మనవిచేస్తున్నాను. నేను Local Board మంత్రిగారికి ఈ విషయాన్ని పదే పదే విన్నవిస్తున్నాను. నగరి-నెదియంరోడ్డు ఒకటి నా Constituency లో ఉన్నది. ఆరుమైళ్ళపొడవు ఆ రోడ్డుపైనుంచి 20 బస్సులు నిత్యం పోతుంటాయి. దానివల్ల వచ్చేవరుంబడి ఎంతఉంటుందో ప్రభుత్వంవారు ఆలోచించవచ్చును. 10 సంవత్సరాలనుంచి ఎలాంటి repair లేకుండా ఉంచారు. గర్భిణీస్త్రీ నగరిలో బస్సు ఎక్కితే 4 వ మైలులో ప్రసవించేస్థితి ఉంటుంది.

ఇట్టి పరిస్థితుల్లో నగరి, నాగాలాపురం బస్సురూటుఉన్నది. అచ్చట సుమారు ఎనిమిది బస్సులు పది సంవత్సరములనుండి నడుస్తున్నవి. ఆ రోడ్డుజిల్లాబోర్డు రోడ్డు కావడంచేత అవి రిపేరుచేయని పరిస్థితులలో ఉంటున్నవి. అయితే ఈ రోడ్లకుగాను డబ్బు వెచ్చించడానికి విశేషమైనటువంటి ఆదాయం District Board కు లేదనే కారణం చెప్పుతూఉంటారు. వేరే విధమైనటువంటి సలహాను మేము అప్పుడప్పుడు కలెక్టరుకు ఇస్తూఉన్నప్పటికీ, దానికి ప్రభుత్వం ఎంతమాత్ర సహాయము చేయలేదు. ఆ చుట్టుప్రక్క ప్రాంతాలవాళ్ళందరుకూడ మేము 25% ఇస్తాము జిల్లా Board

25% ఇచ్చేటట్లయితే 50% Development Departmentలో తీసుకొని ఆ రోడ్డును మరామత్తు చేయించవలెనని అంటున్నారు. కాని ఇదివరకు Existence లో ఉండే రోడ్లకు Development-grant ను ఉపయోగపరచకూడదని ప్రభుత్వంవారు వాదన చేయుచున్నారు. ఇలాంటి పరిస్థితులలో ఆ ముఖ్యమైనటువంటి రోడ్లు అటు జిల్లాబోర్డు తరపునగాని, ఇటు ప్రభుత్వంతరపునగాని రిపేరుచేయబడక ఎంతో అధ్వాన పరిస్థితుల్లో ఉన్నాయి. ఇక స్కూళ్లసంగతి. ఇదివరకు పశువులనుకాస్తే దొడ్లను అనేకచోట్ల గ్రామస్తులు ఈ మధ్య క్రొత్తగాపెట్టిన Single teacher schools కు గాను ఇస్తున్నారు. వాటిని సక్రమమైనటువంటి పద్ధతులలో బాగు చేయించి, బాలురకు వసతిగా ఉండేటట్లుగా చూడటానికి ప్రభుత్వంవారు ఏ విధమైన చర్యతీసుకోలేదు. ఆ Schools కు Grant ఇవ్వటంగాని, సహాయం చేయటంగాని జరుగలేదు. గ్రామస్తుల సహకారాన్ని కొంతవరకు తీసుకొని ప్రభుత్వము కొంత సహకరించినట్లయితే ఆ Schools అభివృద్ధి కావడానికి, భవనాలు కట్టుకోవడానికి అవకాశం కలుగుతుందని మనవిచేస్తున్నాను. Districtboard hospitalsలో ప్రస్తుతం Supply చేస్తూఉండేటటువంటి మందులు వాడినట్లయితే ఏ మూడు నెలలకుకూడా చాలకుండా ఉండేపరిస్థితులు ఉన్నవనే విషయమును ప్రస్తావనగా ప్రభుత్వానికి మనవి చేయుచున్నాను. అందుచేత జిల్లాబోర్డు ఆస్పత్రులకుకూడ తగుమైనటువంటి grant ను యిప్పించి ఆ hospitals కూడా ప్రజలకు ఉపయోగపడేరీతిగ ఉంచవలసిందిగా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

THE HON. SRI A. B. NAGESWARA RAO.—అధ్యక్షా, పదహారు మంది గౌరవసభ్యులు జిల్లాబోర్డులయొక్క, పంచాయతీబోర్డులయొక్క పరిపాలన వాటిరోడ్లయొక్క దుస్థితి, పాఠశాలలు, భవనాలు లేని దుస్థితి ఇవన్నీ వివరంగా చెప్పారు. చాల సంతోషం. నాకున్న ఈకొద్ది అనుభవములో నేను తిరిగిన గ్రామాల్లోకూడా చూశాను. వారు చెప్పినదికాదు అనేస్థితిలో లేను. కాని ప్రభుత్వంయొక్క ఆర్థికస్థితినిబట్టి మాత్రమే ఇటువంటి దుస్థితిలో ఉన్నామని తమందరికి మొదట నేను మనవిచేశాను. ఏదైనప్పటికికూడా ఆ అభిప్రాయముతోనే జిల్లాబోర్డులు లోటులోనే నడుస్తున్నాయి అనే అభిప్రాయంతోనే "surcharge on transfer of property" ని 4% నుంచి 5% కు పెంచి ఆవిధంగా పెంచిన 1% ను తెచ్చి జిల్లాబోర్డులకు ఇస్తున్న కారణంకూడా అదే అని మనవి చేస్తున్నాను. తర్వాత మామూలుగా క్రిందటి సంవత్సరం roads and bridges కు Government 4,85,100 రూపాయలు grants గా ఇచ్చింది. తర్వాత central road fund నుంచి 4,96,000 రూపాయిలు ఇచ్చింది. Major District Roads కింద 5,50,000 రూపాయలు ఇచ్చింది. Famine Roads క్రింద 2,00,000

Sri A. B. Nageswara Rao] [22nd March 1956

రూపాయలు ఇచ్చింది. ఇవన్నీ కాకుండా జిల్లా బోర్డులు Special Officers చేతుల్లోకి వచ్చేముందు చేయబడిన works కు contractors కు pay చేయవలసిన దానిక్రింద 9,00,000 రూపాయలు, 1954-55 వ సంవత్సరములో 9,79,814 రూపాయలు, 55-56 వ సంవత్సరములో 9,90,000 రూపాయలు ఇచ్చింది. వీలైనంతవరకు రోడ్లను బాగుచేయాలనే అభిప్రాయమే, పాఠశాలలు బాగు చేయాలనే జిల్లాబోర్డు ఆధీనములో నుండేటటువంటి Hospitals లో మందు లివ్వాలని ప్రజలకు సౌకర్యములు కలుగచేయాలనే అభిప్రాయంతోనే ప్రభుత్వం ఉంది. ప్రభుత్వం వీలైనంతవరకు ప్రయత్నము చేస్తున్నది కూడా. నాకు చేతనైనంతవరకుకూడా ప్రయత్నముచేస్తానని, గౌరవసభ్యులకు హామీ ఇస్తున్నాను. నాకు తెలుసు ఈరోడ్లు బాగులేవని. నేను చాలా గ్రామాదులు కార్లో తిరిగినపుడు, నడచివెళ్ళినపుడు పల్లెటూళ్లు చూచినప్పుడు రోడ్లు ఏవిధంగా ఉన్నవో చూచాను. అవి బాగాలేవు అన్నమాట నిజమే. ఇది డబ్బులేక పోవటం మూలాన ఏర్పడినస్థితి. సోదరుడు నరసింహాఅప్పారావు చెప్పుతూ "ఈయనయొక్క మెత్తదనముచేత ఆర్థికమంత్రిగారిని నా portfolio కు డబ్బు ఎందుకు ఎక్కువ ఇవ్వలేదు" అని అడుగలేదన్నారు. అడిగినంతమాత్రాన డబ్బు వస్తుందని నేను అనుకోను. ఇతరమంత్రుల portfolios కు subject ను బట్టి డబ్బు కేటాయించబడిందిగానీ ఏదో నాగేశ్వరరావుగారు ఎక్కువ అనిగాని లేకపోతే నాగేశ్వరరావు మెత్తనివాడనిగాని ఆర్థికమంత్రిగారు తక్కువచేయలేదని ఉన్న పరిస్థితులనుబట్టి అన్ని అంశాలక్రింద వేరేవేరే కేటాయించబడిందని మనవి చేస్తున్నాను. ఆర్థికపరిస్థితి బాగున్నట్లయితే ఈరోడ్లకోసం ఇంక ఏమైనా అదనంగా డబ్బుతీసుకొని బాగుచేయాలనే ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఈవిషయాన్ని నిన్న శ్రీ సంజీవరెడ్డిగారు తమ ఉపన్యాసములో మనవిచేసినారు. State roads క్రింద ఖర్చుచేసే amounts లో కూడ వీలైనంతవరకు కొంతభాగాన్ని జిల్లాబోర్డు వాళ్ళకిస్తామని వారు చెప్పారు. నాకుతెలిసిన సమాచారాన్నిబట్టి సుమారు నూటికి పది వంతులు జిల్లాబోర్డు రోడ్లకోసం ఖర్చుపెట్టబడుతున్నది అదికూడా వచ్చి నట్లయితే ఇంకా ఎక్కువగా పనిచేయటానికి వీలుంటుంది. నాగిరెడ్డిగారు మాట్లాడుతూ పంచాయతీబోర్డు విషయంలో Deputy Panchayat Officer ను Special Officer గా పెట్టి 60, 70 పంచాయతీలను వారి ఆధీనములో పెట్టితే నాశనం చేస్తారని సెలవిచ్చారు. ప్రభుత్వంయొక్క అభిప్రాయం అదికాదు. వాటి term అయిపోయేలోపుగానే వీలైనంతవరకు elections జరిపి term అయిపోయినతరువాత మళ్లీ President కొత్త Members వచ్చేలోపలగా వ్యవధి లేకుండా ఒక Deputy Panchayat Officer ను Special Officer గా

ఉంచి, వెంబడే election జరపటానికి ఈ ఏర్పాటు చేయబడుతున్నది. term అయే లోపలనే గనుక elections జరిగిఉంటే ఆ members లోనుండి president election జరపడానికి మాత్రమే ఆ deputy panchayat officer ను పెట్టుతున్నారుగాని ఇంవంతా ప్రజాస్వామికముగా ఉన్నట్టి సంస్థలను తీసుకొనివెళ్లి ఎవరో special officers చేతుల్లో పెట్టి అదుపులో ఉంచాలనేది మాత్రం ప్రభుత్వంయొక్క ఉద్దేశముకాదని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ఏదైన Specific instance లో గనుక అన్యాయం జరిగినట్లు తోచినట్లయితే గౌరవ సభ్యులుకనుక ప్రభుత్వంయొక్క నోటీసుకు తీసుకొనివస్తే తప్పకుండా అలాంటి వారిమీద action తీసుకోవడానికికూడ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని మనవిచేస్తున్నాను.

తర్వాత Land revenue వాటాసంగతి మాట్లాడుతూ నూటికి పన్నెండున్నర వంతులు పంచాతీలకు ఇవ్వటంలేదని మనవిచేశారు. ఇతర provinces లో ఇస్తున్నారనికూడ మనవిచేశారు నిజమే. సిమ్లాలో, ఢిల్లీలో, conferences జరిగినప్పుడుకూడా ఈ వ్యవహారాలు వచ్చాయి. కాని ఒక్కటే మనవిచేస్తున్నాను. మనం land revenue లో నుంచి వాటా ఇవ్వటంలేదుగాని entertainment tax నుంచి మన ప్రభుత్వం grants ఇస్తుంది. ఇతర ప్రభుత్వాలు అలా ఇవ్వటం లేదనికూడ వారిని తెలుసుకోమని కోరుతున్నాను. ఒక విధంగా ఒక రాష్ట్రంలో డబ్బు ఇస్తుంటే మనరాష్ట్రంలో ఇంకోవిధంగా డబ్బు ఇస్తున్నారని మాత్రం మనవి చేస్తున్నాను. మనం యిచ్చే grants కూడ వారు ఇవ్వటంలేదు. మనం entertainment tax పంచాయతీలకు మునిసిపాలిటీలకు ఇస్తున్నాము. కొన్ని రాష్ట్రాలలో అది ఇవ్వటంలేదు. ఆంధ్రరాష్ట్రం వచ్చిన తర్వాతలోటు బడ్జెటుతో నడుస్తుందని అందరికి తెలుసు. కొన్ని కోట్ల రూపాయలు అప్పు వుందనికూడ తెలుసు. తెలిసినప్పటికికూడ వీలైనంత, వరకు ఏదైనా అప్పు అయినప్పటికికూడ ప్రజలకు ఏదోవిధంగా సేవచేయాలనే విధానంతోనే ఈ కొద్ది మొత్తమైన ఏర్పాటు చేయబడిందననీ ఈ సభవారు కనక ఆర్థికమంత్రి అడిగినప్పుడు ఆర్థికస్తోమతులో అభివృద్ధి కలుగటానికి ఒప్పుకొన్నట్లయితే, అదనంగా కనుక డబ్బు వచ్చినట్లయితే ఈ రోడ్లకు మా చేతనైనంతవరకు కొంత హెచ్చు మొత్తాలను కేటాయించి రోడ్ల మరమ్మతుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మీకు విన్నవించుకుంటున్నాను. తర్వాత ఈ గ్రాంట్లు ఇవ్వడంలో ఒకరికి ఎనభైవేలు ఇచ్చారు. ఒకరికి అరవైవేలు ఇచ్చారు. కొన్నిటికి ఇవ్వలేదన్నారు. అలాంటి అక్రమాలు ఉన్నట్లయితే అది తప్పకుండ సవరించడానికికూడా ప్రభుత్వము పూనుకొంటుంది. కాని నిర్దుష్టమైన సూచనలు ప్రభుత్వంవారికేమి ఇవ్వలేదు. అచ్చటచ్చటి పరిస్థితులనుబట్టి

Sri A. B. Nageswara Rao] [22nd March 1956

work estimates ను బట్టి ఆ grants ఇవ్వబడుతున్నాయి. తర్వాత డిసెంబరు లోను, జనవరిలోను నోటీసులు ఇస్తున్నారు " మీరు application పంపించుకోవ మని " మళ్లీ జనవరి ఆఖరయ్యేటప్పటికి Final bills పంపించాలి అంటున్నారు. ఇవన్నీ చాలా మందికి తెలియవు. ఆ విషయంలో తగుచర్యలు ప్రభుత్వం తీసుకొని అవసరమైన orders ను I. G. L. A. గారికి పంపించి సక్రమమైన పద్ధతుల్లో ఆ గ్రాంటులను పంచిపెట్టడానికి ప్రభుత్వంతగిన శ్రద్ధతీసుకొంటుందని కూడ నేను మనవిచేస్తున్నాను.

తరువాత Class I పంచాయతీల President లు అయిపోయిన తరువాత executive officer లను special officer లుగా వేయాలన్నారు. ఒకటే మనవిచేస్తున్నాను. Executive Officer లను గాని లేకపోతే ఎవర్నో special officers ను గాని Deputy Panchayat Officer ను గాని President,ల నెత్తి మీద ఎక్కించుకొమని ప్రభుత్వం అభిప్రాయంకాదు. Provincial Panchayat union pass చేసిన తీర్మానంకూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఈ Panchayat లకు వారిని subordinates గా ఉంచవలెననే సూచనఉన్నది. Commissioner ను chairman కు subordinate గా చేయాలని ఉన్నది. కాని ఒకటే వున్నది దీంట్లో. ఒక పంచాయతీ విషయంలో మాట ఎల్లా వున్నా పురపాలక సంఘాలలో whole time workers అయితే తప్ప అక్కడ పని చేయడానికి సావకాశం ఉండదు. ఈ executive officer లు సక్రమంగా నడవనప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే నడిపించే విధానం ప్రభుత్వం చేతిలోవున్నది వారిని నడిపించడానికి సావకాశం ఉన్నది. ఏ కొద్దిమంది executive officer లో President తో ఏకీభవించక పోయినంత మాత్రాన రాష్ట్రం మొత్తమీద executive officer లు అలా వున్నా రనుకోవడం భావ్యంకాదు. ఏమైనప్పటికి ఒక సూచన యిచ్చారు కొబట్టి యిది వరకు రాష్ట్రపంచాయతీల సంఘం దగ్గరనుంచి వచ్చిన ఒక తీర్మానం ఉన్నది కొబట్టి అదికూడ ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ప్రజాస్వామికంలో నమ్మకం ఉన్నవాడినే నేను, నేనేకాదు యిక్కడున్న మంత్రులందరూ ప్రజాస్వామికంలో నమ్మకం వున్నవాళ్ళే. అటువంటివాకే Ministers గా work చేస్తున్నారు. ప్రజాస్వామికంను కాదని చెప్పేవారు ఎవరూలేరు. కొబట్టి నాయందు అపోహపడక non-officials ను తీసేసి officials ను ఏర్పాటు చేయాలనే దురుద్దేశం యీ ప్రభుత్వానికి ఎంత మాత్రంలేదని మనవిచేసుకుంటున్నాను. తరువాత. కొండయ్యగారు మాట్లాడుతూ ప్రభుత్వం యిచ్చే గ్రాంటులు class II Panchayats కు ఉపయోగకరంగా ఉండడంలేదు అందులో delta areas కంటె backward areas కు, లేకపోతే మెరక ప్రాంతాల్లో సన్న పంచాయతీలకు ఎక్కువ డబ్బు యివ్వవలెననని

చెప్పారు. అదికూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నది. తరువాత District Board Engineers సంగతి చెప్పారు. ఇంజనీర్లుకూడా జిల్లా బోర్డులు ఏ రోడ్లు వేసినా అవికూడా Highways శాఖ Engineers చేతనే చేయబడుతున్నాయి. District Board Engineers వేరుకాదు. ఇప్పుడు రెండూ ఒకటే. Highways Engineers కూడా పనిచేస్తున్నారు కాబట్టి works త్వరగానే చేయించాలనే అభిప్రాయం ప్రభుత్వానికికూడా ఉన్నది. జాప్యం ఉన్నట్లయితే జరుగకుండా చేస్తాం అని మనవిచేస్తున్నాను.

తరువాత జిల్లా బోర్డులలో పాఠశాలలులేవు buildings లేవు, ఆసుపత్రులలో మందులులేవు డాక్టర్లు లేరు. అని చెప్పారు. ఆసుపత్రుల విషయం సోదరుడు వెంకట్రావుగారు వివరంగా మీకు మనవిచేస్తారు. వీటన్నిటికీకూడా ఒకటే కారణం. డబ్బు లేకపోవడంవల్లనే ఈవిధంగా జరిగిందని మనవి చేస్తున్నాను. జిల్లా బోర్డులలో ఏవిధంగానైనా ఆర్థిక స్తోమతు కలుగజేయాలనే ప్రభుత్వం ఆలోచిస్తున్నది. శ్రీకాకుళం జిల్లాలో 7 లక్షలు అప్పుచెప్పాం, 7 లక్షలు అయిపోయింది యింకో 3 లక్షలు అప్పు అయినదని అప్పారావుగారు చెప్పారు. కారణమేమో తెలియదు. కాబట్టి ఎందుకయిందో తెలుసుకొని తరువాత సావకాశంగా మనవిచేస్తాను. తరువాత తిమ్మారెడ్డిగారు కర్నూలు District board విషయంలో 10 లక్షల రూపాయలు railway cess ఉన్నదని, ఆ railway cess ఈ road లకు ఎందుకు ఖర్చుచేయకూడదని చెప్పారు. ఆ విషయంలోకూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మనవిచేస్తున్నాను. రామకృష్ణరాజుగారు మాట్లాడుతూ Central Road Fund నుంచి యీ village roads కి ఎందుకు ఖర్చుపెట్టకూడదన్నారు. Village roads కు యిచ్చే 4,96,000 కూడా క్రొత్తగా ప్రారంభించే road ల కోసం ఏ రోడ్లయినా Central Government యొక్క approval పుచ్చుకున్న తరువాత ఖర్చు పెట్టడానికి సావకాశంవుంటే-ఖర్చుచేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మనవిచేస్తున్నాను. తరువాత గౌరవసభ్యులు చాలమంది వారివారి నియోజక వర్గాలలోని రోడ్లనుగురించి చెప్పారు. 1955-56 లో 10 లక్షల రూపాయలు post-war development క్రింద incomplete గా వున్న roads ను ఒక stage కి తీసుకురావాలని complete చేసే అభిప్రాయంతో grants యివ్వబడ్డాయి. రామిరెడ్డిగారు మాట్లాడుతూ నెల్లూరు జిల్లాకు ఏదో grant ఇచ్చారన్నారు. సుమారు రు. 1,20,000 grant యిచ్చారు. తరువాత యింకో grant క్రింద 50,000 రూపాయలు యిచ్చారు. ఏ రోడ్లు మరమ్మతులోవున్నాయో ఏరోడ్లు maintain చేయాలో ఆలోచించవలసినది అక్కడి special officer గారు. ప్రభుత్వంకు పూచీలేదని చెప్పడంలేదుగాని ప్రభుత్వంకంటె అక్కడి జిల్లాబోర్డుల

Sri A. B. Nageswara Rao] [22nd March 1956

వాళే ఎక్కువ పూచీవహించి కార్యక్రమాలు ఏది ముందుచేయాలి ఏది వెనుకచేయాలన్నది ఆలోచించాలి. 3-4 సంవత్సరాలు ఒక programme వేసుకుని ఒక list తయారుచేసి urgency ప్రకారం చేయాలని కొందరు గౌరవసభ్యులు సూచన యిచ్చారు. ఆ సూచనకూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మనవిచేస్తున్నాను. వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ పంచాయతీబోర్డులలో లంచగొండితనం వున్నదని గుంటూరు chairman తో I. G. L. A. బొంబాయి, అజంతా గుహాలు ఎల్లోరాగుహలు యివన్నీ తిరిగారని మనవిచేశారు. ఇది నాయొక్క notice కు మొట్టమొదటిసారి వచ్చింది. తప్పకుండా విచారించి చర్యతీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. తరువాత అప్పారావుగారు మాట్లాడుతూ మేము 20 మంది M.L.A. లం శ్రీకాకుళం P. A. ను transfer చేయాలని చెప్పాము; చేయలేదని చెప్పారు. ఒకటే చెబుతున్నాను. Administrative గా transfer చేయవచ్చునుగాని సంవత్సరం మధ్యలో transfer చేసినట్లయితే—వారికి భార్యాపిల్లలున్నారు. చదువుకుంటున్నారు—వారికి inconvenience cause చేయాలనే అభిప్రాయం ప్రభుత్వానికి లేదు. April లో పిల్లల చదువులైనతరువాత transfer గురించి ఆలోచిస్తాం అని అప్పారావుగారికి వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. తరువాత కొన్ని జిల్లాబోర్డులలో కొన్ని ఎకరాల పొలంయిచ్చి డబ్బుకట్టినా యింతవరకు schools ప్రారంభించలేదని తిమ్మారెడ్డిగారు చెప్పారు. ఆ విషయంలో కూడా వివరాలు నాకు తెలియవు..ఆ schools ఎందుకు ప్రారంభించలేదో కనుక్కొని ప్రారంభంచేయించడానికి ప్రయత్నంచేస్తానని మనవిచేస్తున్నాను. కోటిరెడ్డిగారు మాట్లాడుతూ తాడేపల్లి దగ్గర road సంగతి bridge సంగతి చెప్పారు. దానికి 6 వేలు deposit చేశామని ఆ road సంగతి ఆలోచించమని చెప్పారు. అది అవసరమేనని అభిప్రాయంలో ఉన్నాను. Special Officer కు వ్రాసి తప్పకుండా ప్రయత్నంచేస్తాను. తరువాత Advisory councils ఎందుకని కొందరు అన్నారు. చాలమంది special officer లు మాట్లాడడం లేదు; P. A. లు పలకరించడంలేదు అని చెప్పారు. Simla లో Delhi లో Conference జరిగినప్పుడు యితరరాష్ట్రాలలోవున్న పద్ధతులుకూడా discuss చేయడం జరిగింది District board అనేది intermediary body between the panchayat and the government గా ఉండాలని తీర్మానంచేశారు.

Sri P. NARASIMHAPPA RAO :—ఇతరరాష్ట్రాలలో మనరాష్ట్రాలలో మాదిరిగా advisory councils ఎక్కడైనా వున్నాయా?

The Hon. Sri A. B. NAGESWARA RAO:—నాకు తెలియదు. నేను నిర్దుష్టంగా చెప్పలేనుగాని క్రిందటి assembly సభ్యులు మనవిచేసినతరువాత

వారికి కొంత సౌకర్యం కలుగజేయాలనే అభిప్రాయంతో advisory councils ను ఏర్పాటుచేశాము. నేరారోపణకాకుండా రాష్ట్రంలోని కష్టసుఖాలను తీర్చడానికి special officer లు సలహా సంఘసభ్యులతో చర్చించి పనిచేయవచ్చు. ఇది advisory body కదా ఏమి అధికారం వున్నదని కాదు. Advisory అయినప్పటికీకూడా తీర్మానాలు పాటించవద్దని మాత్రం ప్రభుత్వం చెప్పలేదు. చట్టబద్ధమైనంతవరకూ advisory council సూచనలను పాటించాలని orders పంపినాము. ఇవి నామమాత్రపు సంఘాలుకావనీ మనస్ఫూర్తిగా ఏర్పాటుచేసినవేననీ ఎవరి మొహమాటంతోగాని ఎవరినో తృప్తిపరచడానికిగాని ఏర్పాటుచేసినవికావని మనవి చేస్తున్నాను. జిల్లాబోర్డు ఎన్నికలవిషయంలో తప్పకుండా April లో మంత్రివర్గం ఆలోచించబోతున్నది. December 10 దాకా special officer ను ఉంచడానికి మీదగ్గర అనుమతిపుచ్చుకున్నాం. District boards లేకుండా చేయాలనే అభిప్రాయం ప్రభుత్వానికి లేదని మనవిచేస్తున్నాను.

వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ అచ్చంపేట, సత్తెనపల్లి రోడ్డు సంగతిచెప్పారు. దీనికి సుమారు 6 లక్షలరూపాయలు ఖర్చవుతుందని 11 crossings ఉన్నాయని, మనవి చేస్తున్నాను. దీని విషయంలో Public works department ఆలోచిస్తున్నది. దీనికి యిదివరకు కొంత grant ఇవ్వబడింది. తరువాత మామూలుగా grant రు. 50,000 యివ్వబడినవి. ఇవన్నీ జిల్లాబోర్డు special officer ఆలోచించవలసిన విషయాలు. అయినప్పటికీ వారుకూడా special officer తో ముచ్చటిస్తే చాలాబాగుంటుందేమో. ప్రభుత్వానికి చేతనయినంత వరకు ఈపనికి డబ్బు కేటాయిస్తుంది. రు. 6 లక్షలు కావలసిన ఒక work ఉన్నది కాబట్టి వీలయినంతవరకు bit by bit అయినా ఇవ్వడానికి సావకాశం వున్నదేమో ఆలోచిస్తారని మనవి చేస్తున్నాను.

స్థానిక స్వపరిపాలనాశాఖను, నాచేతనైనంతవరకు కష్టపడి నిర్వహిస్తున్నాను. ఆర్థికవిషయములోమాత్రము ప్రభుత్వము మంత్రివర్గము అంతా పూచీవహించి ఎంత డబ్బు కేటాయిస్తే ఆడబ్బునే నేను ఖర్చుపెడతాను. అప్పారావుగారు చెప్పినట్లు ఆర్థికమంత్రిగారిని మొహమాటపెట్టడము గాని, బలవంత పెట్టడముగాని, నేను చేయలేను. వారు ఇచ్చిన డబ్బుతో చేతనైనంతవరకు సేవచేస్తానని హామీ ఇస్తూ, మీ cut motions అన్నీ withdraw చేసుకొని, ఈ పద్దును ఏకగ్రీవంగా ఆమోదించవలసినదిగా కోరుతున్నాను.

SRI M. NAGI REDDI :—ఇప్పుడు జిల్లాబోర్డులకు advisory councils ఏర్పాటుచేసేటప్పుడు, అందులో ఒక హరిజనుడు, ఒక మహిళ backward classes కు చెందినవారొకరు ఉంటారని చెప్పినారు. ఎన్నికలు కావాలి

సిన పంచాయతీలకు Deputy panchayat officers ను కొత్తసభ్యులు, అధ్యక్షులు ఎన్నిక అయ్యేవరకు special officer గా ఏర్పాటుచేస్తామని చెప్పారు. వారిని 3, 4 నెలలు పెడితే ఈమధ్య పంచాయతీబోర్డులలో చేయాల్సిన పనులు ఆగిపోతాయి. జిల్లాబోర్డులయొక్క advisory council లో పంచాయతీబోర్డుల ప్రెసిడెంట్లను ముగ్గురిని తీసుకుంటాము అని చెప్పారు. మరల కొత్తగా ఎన్నికలు జరిగినప్పుడు ఈ ముగ్గురు మరల ఎన్నుకోబడక పోవచ్చును. అప్పుడు వారిని మారుస్తారా ? వారినే ఉంచుతారా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—Deputy panchayati officers తాత్కాలికంగా నయినా ఎందుకు special officers గా వేయాలని నాగిరెడ్డిగారు అంటున్నారు. వారు ఏమిపనిచేస్తారు అంటున్నారు. వీలయినంతవరకు term అయిపోయేలోపుగానే ఎన్నికలు జరుపవలయునని ప్రభుత్వముయొక్క యుద్దేశ్యము. ఏ పరిస్థితుల్లో అయినా ప్రభుత్వము జరుపలేకపోతే Deputy panchayat officers సభ్యుల ఎన్నికకూడా జరపాలనే అభిప్రాయం ఉన్నది. సభ్యులయొక్క ఎన్నిక జరిపినట్లయితే, ఆ officers ఆ పీరియడ్ అంతా కూడా special officer గా ఉండి ప్రెసిడెంటు ఎన్నికజరిపి, వారికి charge hand-over చేసి వెళ్లుతారు. అంతేకాని, special officers ను తీసుకువచ్చి ఎక్కించవలయునని ఉద్దేశ్యములేదని నేను ఇందాక మనవిచేశాను. వారుకాకుండా advisory council లో జిల్లాబోర్డుల మాజీప్రెసిడెంట్లు, ముగ్గురు పంచాయతీ బోర్డులు అధ్యక్షులు, ఒక woman, ఒక హరిజనుడు ఉంటారు. గవర్నమెంటు ఆర్డరు ఇంతవరకే ఉన్నది. Files అన్నీ వచ్చినతరువాత మిగిలినవన్నీ చెప్పడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను.

MR. SPEAKER :—Now, I put the cut motions to the vote of the House.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—I am not pressing my cut motion (No. 478).

The cut motion was, by leave of the House, withdrawn.

MR. SPEAKER :—Now, I put Mr. Nagi Reddi's cut motion (No. 479) to the vote of the House.

The question is—

To reduce the allotment of Rs. 21,34,600 for Civil Works—Grants-in-aid by Rs. 100.

(వయోజన ఓటింగుపద్ధతిపై ఎన్నికలను వెంటనే జరుపుటకు ప్రభుత్వము పూను కొననందుకు.)

The motion was lost.

MR. SPEAKER .—Now I put the cut motion of Sri M. Nagi Reddi (No. 482) to the vote of the House.

The question is—

> To reduce the allotment of Rs. 21,34,600 for Civil Works—Grants-in-aid by Rs. 100.

(పంచాయితీ ఎగ్జిక్యూటివు ఆఫీసర్ల పదవులను రద్దుచెసి పంచాయితీబోర్డులకు సబార్డినేటులుగా నుండునట్లు చేయనందులకు)

The motion was lost.

MR. SPEAKER :—I now put the main Demand to the vote of the House.

The question is—

> That Government be granted a sum not exceeding Rs. 21,34,600 under Demand No. XXVI—Civil Works —Grants-in-aid.

The motion was carried and the grant was made.

(2) DEMAND No. XVI—MEDICAL.

(3) DEMAND No. XVII—PUBLIC HEALTH.

(4) DEMAND No. XXXV—CAPITAL OUTLAY ON IMPROVEMENT OF PUBLIC HEALTH.

THE HON. Sri K. VENKATA RAO :—Mr. Speaker, Sir, on the recommendation of the Governor, I beg to move—

> " That Government be granted a sum not exceeding Rs. 1,08,57,500 under Demand No. XVI—Medical ; "

> " That Government be granted a sum not exceeding Rs. 95,01,300 under Demand No. XVII—Public Health; "

> " That Government be granted a sum not exceeding Rs. 41,03,900 under Demand No. XXXV—Capital Outlay on Improvement of Public Health."

Sri K. Venkata Rao] [22nd March 1956

గతపర్యాయము బడ్జెటు అయినతరువాత, ఇంకా ఒక సంవత్సరముకూడా కాలేదనేసంగతి అందరికీ తెలుసు. గతించిన 9 మాసములలో Public Health, Medical శాఖలలో జరిగినటువంటి ప్రోత్సాభివృద్ధికరములైన విధానములను తమకు మనవిచేస్తున్నాను. Medical, Public health, Education ఇవన్నీ కూడా social services అనే పద్దుక్రింద వస్తాయి. అందువల్ల ప్రభుత్వానికి వచ్చే రివెన్యూ పద్దునుంచే, వీటికి ఖర్చుపెట్టవలసి ఉన్నది. అందువల్ల ఈ శాఖలలో వేగంగా అభివృద్ధి సాధించలేకుండా ఉన్నాము. మన రాష్ట్రములోని రివెన్యూ ఖర్చుకు సరిపోయేటంతలేక కష్టంగా ఉన్నసంగతి అందరికీ తెలుసు. అందువల్ల ఈ 9 మాసములలో చేయగలిగినంత యత్నం చేయబడ్డది అని మరొకమారు నిరూపించడముకోసం కొన్ని విషయములు మనవిచేస్తున్నాను.

విశాఖపట్టణము మెడికలు కాలేజీలో ఇదివరకు 85 మంది విద్యార్థులకు స్థానముఉంటే ఈ సంవత్సరం 110 మందికి స్థానము కల్పించాము. అంతేకాకుండా కేంద్రప్రభుత్వమువారు ఇచ్చేసహాయముతో పెథాలజీశాఖను ఒకదానిని ఏర్పాటు చేశాము. దానికి వేరేడైరెక్టరు, వేరేడిపార్టుమెంటు, రీసెర్చి, ఇవన్నీకూడా ఉంటాయి. మన ఆంధ్రరాష్ట్రములో ఇదివరకు Up-graded department ఏదీ లేదు. అందువల్ల ఈ యేడు పెథాలజీ డిపార్టుమెంటును అక్కడ ప్రారంభిస్తున్నాము. పిల్లల వ్యాధులకు, అక్కడ కాలేజీలో ప్రత్యేక లెక్చరరునుకూడా వేయడము జరిగినది. కొత్తగా, హానరరీ మెడికలు యూనిట్సును పెట్టారు. రిటైరు అయిన మెడికలు ఆఫీసర్లలో అనుభవజ్ఞులను తీసుకొని, వారికి అసిస్టెంటు సర్జనుల ఉద్యోగములుఇచ్చి, ఇంకెక్కువ సహాయముచేస్తే ఏర్పాటుచేయడము జరిగింది. అలాంటివారిని విశాఖపట్టణము కాలేజీలో ముగ్గురిని పెట్టాము. అప్పుడే సుప్రసిద్ధమైన లేడీడాక్టరు అనిపించుకున్న డా॥ లాజరస్‌గారి అధీనముక్రింద ఆడవారి జబ్బులకు సంబంధించిన శాఖకూడా ప్రవేశపెట్టబడింది. T. D. D. కోర్సులు కొత్తగా విశాఖపట్టణము కాలేజీలో పెట్టారు. ప్రస్తుతము మన ఆంధ్రరాష్ట్రములో వైద్యబోధన చేసేవారిసంఖ్య చాలా తక్కువగాయున్నది. కాబట్టి, పోస్టు గ్రాడ్యుయేటు కోర్సునుపెట్టి, అందులో M. B. B. S, ప్యాసుఅయినవారికి, M.S , M.D., అలాగే శిక్షణ ఇప్పిస్తున్నారు. 4 సంవత్సరములు Teaching experience ఉంటేగాని, Professor అయ్యేందుకు వీలులేదు. అది యూనివర్సిటీవారి రెగ్యు[illegible] వారిని ఎక్కువమందిని తయారుచేసే ఉద్దేశ్యముతో ఈ సంఖ్య చాలా [illegible]. [illegible] కాలేజీలో Administrative block పూర్తిఅయింది.

History of medicine, వైద్యంయొక్క చరిత్రను గురించి, ఒకపెద్ద Department కూడా అక్కడ పెట్టడంజరిగింది. ఇది వరకటికంటే ఇప్పుడు ఆధునిక వైద్యవిధానములు చాలా వచ్చినాయి కాబట్టి, ఇదివరకు చదువుకున్న అసిస్టెంటు సర్జనులకు రిఫ్రెషర్ కోర్సులుపెట్టి, 3, 4 నెలలు కొత్త వైద్యవిధానములను నేర్పించడానికికూడా ఏర్పాటుజరిగింది. ఇంకా అధునిక విద్యకోసం ఇద్దరు పోస్టుగ్రాడ్యుయేటుకోర్సు డాక్టర్లను విదేశములకుకూడా పంపించడము జరిగినది. ఇండియాలో థురాసిక్ సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ, చర్మవ్యాధులు, క్షయవ్యాధికి Clinics లో Training ఇవ్వడము కోసము ఇండియాలో, ఇంకా ఇతర ప్రదేశములలో పెద్ద పెద్ద ఆస్పత్రులలో, సంస్థలలోఉన్నచోటకు Training కు పంపించారు. మనము తినేపదార్థములలో, జీవకణములు ఎన్నిఉన్నయో, లెఖ్ఖకట్టేందుకు ప్రత్యేకంగా డైటీషియనులనుకూడా, ఇండియా ప్రభుత్వమువారి సహాయముతోటి, విశాఖపట్టణం ఆస్పత్రిలో ఏర్పాటు చేయడము జరిగింది.

గుంటూరు కాలేజీలో సీట్లు 50 నుంచి 55 వరకు పెంచడము జరిగింది. అక్కడ Clinical course కూడా పెట్టారు. మొట్టమొదట 2 సంవత్సరముల పెథాలజీకోర్సు, తరువాత Clinical courses ల్లోకూడా వారికి శిక్షణ ఇవ్వడం ఈ సంవత్సరంనుంచి ప్రారంభిస్తున్నాము. ఈ Clinical courses ను మనంతట మనమే పెట్టడానికి వీలులేదు. కేంద్రప్రభుత్వమువారి ఆమోదము కావలయును. అఫీలియేషన్ ఇవ్వవలయును. మొన్ననే దానికి వారి ఆమోదమును తెలిపారు. ఇది వరకు విశాఖపట్టణములో మెడికలు కాలేజి పెట్టినప్పుడు 10 సంవత్సరములకుగాని వారి అఫిలియేషన్ రాలేదు. ఆ 10 సంవత్సరములలో చదువుకున్నవారంతా ఉద్యోగములు దొరకక చాలా కష్టములు పడినారు. దానికి సంబంధించిన సిబ్బంది వగైరాలు కూడా Sanction అయినవి. గుంటూరు వైద్యకళాశాలకు స్త్రీలహాస్టల్ భవనం కూడా పూర్తిఅయింది

విశాఖపట్నములో 3 Honorary Medical units ఇప్పటికి పెట్టగలిగినాము. వైద్యమునకు, శాస్త్రవైద్యమునకు, స్త్రీలవ్యాధులకు 3 Medical units పెట్టడం జరిగింది. ఇది ఈ 9 నెలలలోనూ జరిగినటువంటి అభివృద్ధి. ఒక Medical college ని కర్నూలులో స్థాపించుటకు ప్రభుత్వం నిర్ణయించింది. దానికి కావలసినఖర్చులో హెచ్చుభాగం భరించి మనకు సహాయపడవలసినదిగా కేంద్రప్రభుత్వమును అభ్యర్థించాము. ఈ సంవత్సరములో ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఆరు క్రొత్తకాలేజీలను స్థాపించవలెనని కేంద్రప్రభుత్వంవారు అనుకొంటు

Sri K. Venkata Rao] [22nd March 1956

న్నారు. ఇక్కడ కాలేజీ పెట్టుటవలన వచ్చే లాభములను గురించి వారికి వివరించాము. విశాలాంధ్ర ఏర్పడిన తరువాత ఇక్కడ మనం కట్టించినటువంటి భవనములను సద్వినియోగం చేయుటకొరకు ఏదో ఆఫీసులు పెట్టడం కాకుండా చాలామందికి వైద్య విద్యను నేర్పించవలసిన అవసరం ఉన్నది. ఇప్పుడు ఆంధ్రరాష్ట్రంలో ఉన్న 2 Colleges లోను Pass అయ్యేటటువంటి Graduates కు 5½ సంవత్సరముల Course అవసరం. ఈ 5½ సంవత్సరములు కాలేజీకి వెళ్ళినవారిలో నూటికి 10 మందికంటె ఎక్కువ Pass అగుటలేదు. మిగిలిన 90 మందిలోను 6,7,9 సంవత్సరములలోను, Honours degrees తో 10 సంవత్సరములలో Pass అయినవారు కూడా ఉన్నారు. అందువల్ల మనకు Annual supply of medical graduates సంఖ్య పరిమితంగా ఉన్నది. దానిని హెచ్చుచేసుకొనవలసిన అవసరం ఉన్నది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఈ శాఖకుగాను 8 కోట్ల రూపాయల ఖర్చును గురించి రేపువచ్చే Debate లో చెబుతాను.

ఈ 8 కోట్ల రూపాయలతోటి Public health Medical పద్దుల క్రింద మనం క్రొత్త స్కీములను అమలు పెట్టుకొంటున్నాము. దానికి ముఖ్యంగా డాక్టరులు ఉండాలి. ఇప్పటి పరిస్థితులను బట్టి Dispensaries లో డాక్టరులు చాలా తక్కువ మంది ఉన్నారు. డాక్టరులు తక్కువగా ఉండే Rural dispensaries లో L.I.M. లను, G.C.I.M. లను వేసుకొనేటటువంటి అధికారం జిల్లా బోర్డులకు ఇచ్చే పరిస్థితి ఏర్పడినది. ఇంతే కాకుండా లేడీ డాక్టరులు చాలా అరుదుగానున్నారు ఈ పరిస్థితుల నన్నింటిని చూసినట్లయితే కర్నూలులో Medical College పెట్టడం అవసరమై ఉన్నదని తెలుస్తుంది దానికి తగిన కృషి జరుగుతున్నది. దీనిని గురించి ఏప్రిల్ 1 వ తేదీనాటికి సమాధానం పంపిస్తామనే సూచన ఢిల్లీ నుంచి వచ్చినది. ఒక వారం రోజులు పోయినట్లయితే ఇంతకన్నా సుఖవార్త మీకు చెప్ప గలిగేవాడినేమో అనుకుంటున్నాను. మన రాష్ట్రంలోని అన్ని హాస్పటలుల కంటె King George hospital పెద్దది. కలకత్తా మదరాసుల మధ్య అంత పెద్ద హాస్పిటల్ మరొకటి లేదు. ఇప్పుడు దానిలోని మంచముల సంఖ్య 837 వరకు పెరిగింది. 120 మందికి ఒక Children ward క్రొత్తగా పెట్టారు. ఇటువంటి పెద్ద Children ward దేశం మొత్తంమీద ఎక్కడాలేదు. అక్కడ అమెరికాలో Training అయి వచ్చినటువంటి వారిని Professors గా నియమించినారని ఇదివరకు మనవి చేసినాను. ఊపిరి తిత్తులు, మెదడు కొంత దెబ్బలకు భాగాలకు శాస్త్ర చికిత్స చేసేటటువంటి ఏర్పాటు [illegible] ఒక కొత్తవిధానం. దానికి ఒక Unit పెట్టినాము. 12 Beds

పెట్టినాము. ఒక డాక్టరుకు Training ఇచ్చి అక్కడ ఉంచినాము. చిన్న పిల్లలకు వైద్యంకోసం ఒక పెద్ద Centre ను ఏర్పాటు చేసినాము. అక్కడ 120 Beds ఉన్నాయి. (Interruption) రక్త దానకేంద్రం ఎక్కడ ఏర్పాటు చేశారో ఆయనకు బాగా తెలుసును.

Mr. SPEAKER :—ఆ పేరులను ఇంగ్లీషులో చెప్పండి. తెలుగు పేరులు ఎందుకు ?

THE HON. SRI K. VENKATA RAO :—నాకు ఇంగ్లీషులో చెప్పటకేమీ అభ్యంతరం లేదు. కాని మధ్యన గున్నయ్యగారు తెలుగులో చెప్పలేదంటారేమోనని శ్రమపడి తెలియనివాటికి Dictionary చూచుకొని వచ్చి చెబుతున్నాను. ఈ Blood bank ఒకటి పెట్టినారు. దానికి ఒక Special Officer ను నియమించారు. ఆయన మద్రాసులో Training అయినారు Training పూర్తి అవ్వడంకోసం ఆయనను ఆస్ట్రేలియా పంపించారు.

ఆయన తిరిగి 10 రోజులలో వస్తారు. అక్కడ blood bank బాగుగానే పనిచేస్తున్నది. అది ఇంకా అభివృద్ధిలోకి రాలేదు. Leprosy మున్నగు వ్యాధులకు ప్రత్యేకమైన unit ఒకటి క్రొత్తగా పెట్టినారు. ఈమధ్య న్యూరో సర్జికల్ యూనిట్ అని ఒకటి క్రొత్తగా పెట్టినారు. 4 వ surgery unit అక్కడ క్రొత్తగా పెట్టడం జరిగింది. అంతేకాకుండా స్త్రీ వ్యాధులకు సంబంధించిన ప్రత్యేకమైన ఒక institute పెట్టవలసియున్నది. ఇప్పుడు ఉన్నటువంటి ఇద్దరు డాక్టరులు బాగా పనిచేస్తున్నారు అని పేరుపొంది ఉన్నారు. అందువల్ల దానిని పెడదామని 2 వ పంచవర్ష ప్రణాళికలో నిర్ణయమైంది. ఆ ఊరిలో Victoria Hospital, Meternity Wing రెండూ కలిపి ఒకే సంస్థగా చేయాలని నిర్ణయించాము. ఒకటి క్రొత్తగా కట్టడం జరిగింది. గుంటూరు ఆస్పత్రిలో buildings పూర్తి అవుతున్నాయి. Beds యొక్క strength 350 కు మార్చినాము. Chemical theatre, out-patient ward పూర్తి అవుతున్నాయి. ఇదివరకు అక్కడ పాఠం చెప్పేవారు లేక, surgeons లేక చాలా కొరతలు ఉన్నాయి. అవన్ని పూర్తి చేశాము. ప్రత్యేకంగా పొట్టను exray తీసేటటువంటి ఖరీదైన మరలను కొని అక్కడ పెట్టినాము. కర్నూలులోని Medical Hospitalకు దాదాపు 20 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఇంకా ఎక్కువ అభివృద్ధిలోనికి తెచ్చే ప్రయత్నం జరుగుతున్నది. District Head-Quarters Hospitals లో గుంటూరు, విశాఖపట్టణం, కాకినాడ, ఏలూరులలో కొంచెం పెద్ద హాస్పటల్లు ఉన్నాయి. ఇతర

Sri K. Venkata Rao] [22nd March 1956

జిల్లా కేంద్రాలలో పెద్ద హాస్పిటలులు లేదు. శ్రీకాకుళంలో అసలు లేదు. మిగిలిన చోట్ల పురాతనమయిన హాస్పిటలులున్నాయి. వాటిని వృద్ధిచేయుటకు ప్రయత్నం చేశాము. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో హాస్పిటలుల అభివృద్ధికిగాను 40 లక్షల రూపాయలు కేటాయించబడినది. ఈ సంవత్సరం మన budget లో token grant అనంతపురం జిల్లా హాస్పిటలులో కావలసిన స్థలమును acquire చేయడం కోసమని పెట్టాము. అందువలన మిగిలిన Head-Quarters Hospitals ను కూడా అభివృద్ధి చేయుటకు వ్యవహారం జరుగుతున్నది. వీలు ఉన్న చోట్ల accommodation ఎక్కువ చేస్తున్నాము. కడపలో ఉన్న 102 beds ను 140 చేశాము. ఏలూరులో 95 ఉంటే వాటిని 150 వరకు పెంచినాము. ఆవిధంగా అభివృద్ధి జరుగుతున్నది. ఏలూరు ఆస్పత్రి బాగ పెద్దది, క్రొత్త పద్ధతిలో కట్టినారు. రెండు, మూడు నెలలలో అక్కడపని పూర్తయి ఎక్కువగా వినియోగించు కుందుకు వీలవుతుంది. తాలూకా Head-Quarters Hospitals 102 ఉన్నాయి. వాటిలో 66 హాస్పిటల్స్ను ప్రభుత్వంవారు నడిపిస్తున్నారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో మిగిలిన 36 హాస్పిటలులనుకూడ ప్రభుత్వంవారు తీసుకునేందుకు నిర్ణయం జరిగింది. వెంటనే 3 హాస్పిటల్స్ను తీసుకుందుకు ఈ budget లో provision చూపబడింది. కొద్దిరోజులలోనే ఆ మూటిని తీసుకొనుట జరుగుతుంది. ఇవిగాక 'National Health Centres' అనే స్కీము ఉన్నది. అక్కడ వైద్యము, ఆరోగ్యము-ఈ రెండు విషయములలోనుకూడ వ్యవహారం జరుగుతున్నది. పల్లెటూరులలో ఈ రకమైన వ్యవహారమే జరుగుతుంది కాబట్టి ఎక్కువగా అమలులోకి వస్తుంది. మనకు ఇంతవరకు 25 National Health Centres ఉన్నాయి. క్రొత్త కమ్యూనిటీ బ్లాక్స్ అయినటువంటి చోట నిన్ననో, మొన్ననో 11 sanction చేసినాము. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో 145 స్థాపింపబోతున్నాము అందువల్ల గ్రామీణ పరిస్థితులు బాగుపడుటకు వీలున్నది. Rural dispensaries జిల్లా బోర్డుల అధికారంలో ఉన్నాయి. వాటినిగురించి మిత్రులు కొంచెం విమర్శచేసినట్లు కనిపిస్తోంది. అసలు ఈ Rural dispensaries అనేవి ఒకరికి ఉద్యోగమిచ్చి, సరియైన జీతమిచ్చి వారిని అక్కడ పెడతామనేటటువంటి సిద్ధాంతం మీద పెట్టినవి కావు. ఎవరైనా పరీక్ష పాసయినవారికి ఒక వెయ్యి రూపాయలు ఇచ్చి కొన్ని వసతులు కల్పిస్తే వారు గ్రామాలకుపోయి అక్కడ కాపురం ఉండి తమ practice ను అభివృద్ధి చేసుకుంటూ ఉచిత వైద్యం చేస్తారనే సిద్ధాంతంమీద ఏర్పాటుచేశాము. ఈనాడు Medical Graduates వారి course పూర్తిఅయిన తరువాత వారు పల్లెటూరులలో నివసించుటకు ఆసక్తి లేకపోవడంవల్ల చాలా rural dispensaries ఖాళీగా

ఉండే పరిస్థితులు ఏర్పడినాయి. ఇప్పుడు రెండు విషయములలో మనం శ్రద్ధ తీసుకోవలసి ఉన్నది. ఉద్యోగం చేసే ప్రతి డాక్టరూకూడా పల్లెటూరిలో ఉన్నటువంటి అది rural dispensary గా ఉన్నా, health centres గా ఉన్నా ఏజన్సీలలో నైనా అక్కడ 2 సంవత్సరములు compulsory గా పనిచేయవలెనని నిర్ణయం చేయాలి. లేకపోతే అటువంటి service చేసినవారికి ఉద్యోగములు ఇస్తామనో నిబంధన పెట్టుకోవలసిన ఆవశ్యకత ఏర్పడుచున్నది. మద్రాసులో ఇదివరకు G C.I.M , L.I M. లు ఉన్నారు ఇప్పుడు. L I.M. course తీసేశారు. G.C.I.M course జరుగుతున్నది. మన రాష్ట్రినుంచి ముప్పది ముగ్గురుని అక్కడకు పంపిస్తున్నాము.

ఆ వెళ్లినటువంటివారికి ఇంగ్లీషు వైద్యవిధానం కొంతవరకు తెలుసును. అటువంటివారికి కొంత ప్రత్యేకత చూపవలసిన అవసరంవున్నది. ఇంకా ప్రత్యేకమైనటువంటి hospitals రాష్ట్రింలో ఉన్నాయి. మదరాసులో ఉన్నటువంటి శానిటోరియంలో 50 మంది T. B. patients ను చేర్పించుకొనుటకును, బళ్లారిలోనున్న sanitorium లో నూరుమందిని చేర్పించుకొనుటకు మనకు Andhra act క్రింద హక్కు ఉన్నది. ఇంతేకాకుండా నెల్లూరులో ఒక T. B. Sanitorium పెట్టినారు. అక్కడ ఉన్నటువంటి దాతలు కొంతడబ్బు ఇస్తుండడంవలన extra గా 2, 3 sheds వేసే యత్నం జరుగుతున్నది. గుంటూరులో మంగళగిరిదగ్గర దాదాపు 8 లక్షలు ఖరీదుచేసి పెద్ద హాస్పటల్ పెట్టుటకు భవనములు కట్టినతరువాత దానిని ప్రభుత్వం తీసుకొనుటకు ఏర్పాటుజరిగింది. అప్పుడే దానికి 3, 4 లక్షల డబ్బు వసూలు అయింది. ఏలూరు హాస్పటలులో 100 beds ను T. B. Patients కోసమని ప్రత్యేకంగా పెట్టడానికి, దానికి అక్కడఉన్న social welfare Board వారు డబ్బు ఇవ్వడానికి నిర్ణయించారు. తరువాత అన్నిజిల్లా Head quarters Hospitals లోనూ కూడ T. B. Clinics పెట్టుటకొరకు నిర్ణయం జరిగింది. అప్పుడే కొన్ని ప్రారంభమయినాయి. విశాఖపట్టణంలో ఒక T. B. Training centre పెట్టడానికి నిర్ణయం జరిగింది.

మోడిగారనే ఒక గొప్ప నేత్రవైద్యుడు ఇదివరకు government వారి ఆధ్వర్యంక్రింద 2 camp లు పెట్టారు. Private గా 2 camp లు పెట్టారు. ఇంకా కొన్ని camp లు పెట్టడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. వీటివల్ల చాల మంది ఉపయోగాన్ని పొందుతున్నారు. ఈమధ్య పల్లెటూళ్ళలో చాల గొడవగా ఉంది. Ex-compounders పెద్ద డాక్టర్లయిపోయారు. ప్రతివాడు జేబులో

Sri K. Venkata Rao] [22nd March 1956

ఒక:procaine pencillin tube వేసుకొని కనిపించిన ప్రతిమనిషికి ఏజబ్బైనా సరే injection చేయడం అలవాటైపోయింది. ఈ రకమైనటువంటి వ్యవహారం జరగడం వల్ల దేశంలో అరిష్టము ఎక్కువ అవుతున్నది. దానిని ఆరికట్టేవిధానాన్నికూడా అమలులోకి తీసుకొచ్చే ఏర్పాట్లుచేస్తున్నాము. డాక్టర్లు ఒక్కరే సరిపోరు. nurses కావాలి auxiliary midwives కావాలి. Compounders కావాలి. auxiliary midwives అంటే midwives లేనప్పుడు సహాయపడేవాళ్లు. వీటన్నింటికీకూడా ఏర్పాట్లు జరుగుతున్నాయి. రెండో పంచవర్ష ప్రణాళికలో చాలమందికి training ఇచ్చే ఏర్పాటుకూడా జరుగుతోంది. కాని రామకృష్ణరాజు గారివంటి స్నేహితుల ప్రోత్సాహం లేకపోవడంవల్లను, ప్రచారంలేకపోవడంవల్లను nurses దొరకడంలేదు.

ఈ విషయంలో సభ్యులందరు తోడ్పడి Trainig కు అందుబాటులో ఉంకేటట్టువంటి Nurses చేత ధరఖాస్తుచేయిస్తే చాల బాగుంటుందని మనవి చేస్తున్నాను Regional laboratoryని విశాఖపట్టణంలో పెట్టడానికి నిర్ణయమైనది. Sanction కూడా అయినది. Chemical examiner post కూడా ఒకటి క్రొత్తగా Sanction అయింది. ఇదికూడా అమలులో పెట్టాము. ఇదంతా వైద్య విధానానికి సంబంధించిన విషయము.

ఆయుర్వేద, హోమ్యోపతి, యూనానిగురించి ప్రకాశం ప్రభుత్వంవారు 3 కమిటీలు వేశారు. ఈ కమిటీలవారు వారియొక్క నివేదికను ప్రభుత్వమువారికి పంపించారు. Special officer ను వేసి అదంతా విచారణచేయించి Section notes అన్నీ తయారు చేయించాము, విశాఖపట్టణంలో నేను జబ్బుతోనే ఈ కాగితాలన్నీ తిరగవేసి Orders వేయడంకూడా జరిగింది. బిల్లు తయారౌతున్నది. వీలుంటే విశాలాంధ్రకు వెళ్ళేలోపలనే ఈ శాసనాలన్నీ చేసేదానికి ప్రయత్నంచేస్తున్నాం. గుడివాడలో హోమ్యోపతి Medical college కు Government of India వారు సహకారం చేయడంకోసం సిఫార్సుచేశాము. ఆయుర్వేదయూనాని Colleges పెట్టేటటువంటి పరిస్థితిలో మనంలేము. మనదగ్గర డబ్బులేదు. అందువల్ల కొన్ని Private సంస్థలను Recognise చేయడంద్వారా ఈ Colleges ను ప్రోత్సహించవలసి ఉన్నది. Registers create చేసి వీరందరిని Unqualified practice చేయకుండా చేసేవిషయంలో ఇంకా కొన్ని Privileges ఇవ్వవలసిన అవసరం ఉన్నది. హోమ్యోపతికి, ఆయుర్వేద యూనానికు సంబంధించి త్వరలోనే బిల్లు ప్రవేశపెట్టేటటువంటి యత్నం పూర్తిఅవుతుందని తమకు మనవి చేస్తున్నాను.

ఇంకొక ముఖ్యవిషయం ఏమిటంటే Hospital లో Corruption ఉన్నదనేది. Patient ను Admit చేసుకోవడంలో ఇంటిదగ్గరకు రమ్మని ఇంటిదగ్గర కొంతడబ్బు పుచ్చుకొని Hospital లో చేర్పించి Hospital ఖర్చుక్రింద వ్యవహారం చేయడం జరుగుతున్నది. ఇటువంటి Corruption ఎక్కువగా జరుగుతున్నది. దానిని అరికట్టడానికి యత్నంచేశాము. ఈ సందర్భంలో ఒక Lady-doctor ను కూడా Dismiss చేశాము. ఇంకా ఇద్దరి ముగ్గురిమీద Police enquiry, Tribunal enquiry జరుగుతోంది. తగినచర్య తీసుకొంటున్నాము, కాని ఈ బెదరింపులవల్ల ఏమీకాదు. ఎందువల్లనంటే ఇచ్చే Patient కూడా ఇష్టపడే ఇస్తున్నాడు. కొంతమంది ఇవ్వలేక బలవంతంగా ఇస్తున్నారు. కొంతమంది దానాలలో ఇదికూడా ఒకటి అని ఇస్తున్నారు. దీనిని అరికట్టడానికి ఇతర రాష్ట్రాలలో ఒకక్రొత్తసిద్ధాంతాన్ని కనిపెట్టారు, అంటే ఎవరైన డబ్బిస్తే డాక్టర్ల ఇంటిదగ్గర తప్ప ఇంకెక్కడా Examine చేయకూడదు. ఎవరైన Hospital లో వైద్యం చేయిందుకోవడానికి ఇష్టంలేక మేము Private డాక్టర్లచేతే పరీక్షచేయించుకొంటాము అన్నట్లయితే Government వారు నిర్ణయించిన Fees చెల్లించి ఆ చీటిపుచ్చుకొని వెళ్ళినట్లయితే వాళ్లు కోరిన డాక్టరువచ్చి పరీక్షచేసి మందుఇచ్చి పంపించివేస్తాడు. ఈ విధంగా వచ్చిన Fees లో సగం Government వారికి సగం డాక్టరుకుపోతుంది. Operation చేసిన డాక్టరుకు 50 రూపాయలుఇస్తే అందులో కొంతభాగం Surgeon కు వెడుతుంది. ఇందులో ఏ పద్ధతి అవలంబిస్తే Corrruption తగ్గుతుందనే విషయం ఆలోచించి నిర్ణయం చేయవలసిఉన్నది. ఇంతవరకు ఏ నిర్ణయం జరగలేదు. కాని ఈ విషయం ఆలోచనలో ఉన్నది. దానికి సంబంధించిన సలహాలు ఎవరైనచెప్పితే వాటినికూడా ఆలోచిస్తాము. Public health ను గురించి చెప్పవలసిన విషయాలు ఇంకా కొన్ని ఉన్నాయి. ఇదివరకు Public Health క్రింద ఖర్చుపెట్టేసొమ్ము, Medical కు ఖర్చుపెట్టేదానిలో 100 కి 40 మాత్రమే ఉన్నది. ఈనాడు మనం Medical కు ఎంతఖర్చు పెడుతున్నామో, Publichealth కూ అంతే ఖర్చుపెడుతున్నాము. వచ్చే పంచవర్ష ప్రణాళికలో Medical కంటె Public health కు ఎక్కువఖర్చు పెట్టాల్సి ఉన్నది. చుట్టుప్రక్కల ఉన్నటువంటి పరిస్థితులు బాగుచేసుకొన్నట్లయితే మందిచ్చే అవసరంతగ్గుతుందని, అటువంటి అవకాశాలు ఎక్కువగా కల్పించాలనే భావం ప్రపంచమంతటిలోను వచ్చింది.

National-Water-Supply Scheme లో కూడా రెండుపద్ధతులున్నాయి. అందులో పట్టణాలకు సంబంధించినది ఒకటి. దీనికి 2 కోట్ల 89 లక్షల

రూపాయలు రెండో పంచవర్ష ప్రణాళికలో ఖర్చు పెట్టవలసిఉన్నది. 100 లక్షల రూపాయలు మాత్రమే ఈ సంవత్సరం Budget allot చేశాము. అది చాలవరకు ఖర్చుఅవుతూనేఉన్నది.

కాని rural water supply మాత్రం కొంచెము మందగమనంలోనే ఉన్నది ఇందాక నాగిరెడ్డిగారి ప్రశ్నవేస్తే ఎదో వేళకోళంగా జవాబుచెప్పాను. కాని అసలు వ్యవహారం వేరే ఉన్నది. దీనికి చాలడబ్బు Government of India వారు ఇస్తున్నారు. ఆ ఇవ్వడం చాల ఆలస్యమైనది. జనవరిదాకా మాకే direct communication రాలేదు. తరువాత ఊళ్లలో ఏర్పాటుచేయడం జరుగుతుంది. ఇప్పటికీ scheme లు తయారయ్యాయి. వేరే engineer ను వేశాము. Subordinate staff ను కూడా Sanction చేశాను. రెండవ పంచవర్ష ప్రణాళికలో ప్రతి జిల్లాలోను ఒక్కొక్క centre వచ్చేటట్లుచూచే ఏర్పాటు జరుగుతోంది.

మలేరియా నివారణకు 2 యూనిట్లు పనిచేస్తున్నాయి. క్రొత్తగా పల్లపు ప్రదేశాలలో ఒకటి తెరవబోతున్నాం. ఏజన్సీప్రాంతాలలో రెండింటిని తెరవబోతున్నాము. వాటి ఖర్చుకూడా Government of India వారు భరిస్తున్నారు. అందువల్ల maintenance ఖర్చుతప్ప మనకేమి ఉండదు. ఒకపర్యాయం మలేరియా తగ్గాక maintenance ఖర్చుకూడా తగ్గుతుంది.

ఫైలేరియా అంటే బోదకాలు వగైరా జ్వరాలకు రెండు control units ఉన్నాయి. రెండు survey units ఉన్నాయి. వీటికిగాను Government of India వారు 8 లక్షలరూపాయలు ఇచ్చారు. వీటినికూడా అమలులోపెట్టి పని చేస్తాము. Municipalities కు, జిల్లాబోర్డులకు, meternity child welfare centres కు గాను Government వారు 4 వ వంతు ఇస్తారు. మిగిలినది వారు పెట్టుకొంటున్నారు. ఈ సంవత్సరం 25 క్రొత్త centres తెరవడానికి budget లో ఏర్పాటు ఉన్నది. ఇదివరకుకంటెకూడా చాలచోట్ల ఈ centres పెట్టేటటువంటి ప్రయత్నం జరుగుతోంది. B.C.G. Compaign ఒకటి ఉన్నది. 14లక్షల case లు ఈ ఏడాది test చేశారు. 5 లక్షలమందికి vaccination వేశారు. ఎటువంటి నిరోధకంలేకుండా పనిజరుగుతోందని చెప్పడానికి సంతోషంకలుగుతోంది. సింహాచలంలో rural health centre ఒకటి అక్కడ పనిచేయడమేకాక M.B.B.S. చదువుకునే విద్యార్థులకు Public health course అక్కడ నేర్పించేటటువంటి ఏర్పాటు చేశాము. ఈ work అంతా చూచుకోవడంకోసం additional Director of Public health ను వేయడంకూడా తటస్థించింది. Health Visitors train-

ing లో S.S.L.C. pass అయి midwifery pass అయినవారిని చేర్చుకుంటారు. వారికి జీతం, allowances బాగానే ఉంటాయి. అది అక్కడవారికి 18మాసాలు training ఇవ్వవలసి ఉంటుంది. ఇలాంటివాళ్లను 40 మందిని ముందు తయారు చేయవలసిన అవశ్యకత ఉన్నవి. దాదులుఅంటే వృత్తివిద్యక్రింద ఈపనిచేసేటటువంటి వాళ్లు. అటువంటివాళ్లను రెండో, ప్రణాళికలో 630 మందిని తయారుచేయ బోతున్నారు. Sanitary inspector కుకూడా మన రాష్ట్రంలోనే course పెట్టుకొని విశాఖపట్టణంలో 100 మందికి గుంటూరులో 50 మందికి training ఇస్తున్నారు. Maternity and child welfare centres కు మన రాష్ట్రంలో 115 లక్షల రూపాయలు ఖర్చుపెట్టబడుతున్నది. ఈ కోటి 15 లక్షలలో కొంత World Health Organization వారు ఇవ్వబోతున్నారు. వచ్చే 3 సంవత్సరాలలో 100 centres తెరవబడుతాయి. వానిలోనే internal personnel ఉచితంగా వారికి ఇస్తున్నారు. దానిని గురించి ఇంతవరకు మాకేమి official communication రాలేదుకాని united nation's child and welfare relief Fund నుంచి వారు కొంత మొత్తము ఆంధ్రకు sanction చేసినట్లు telegram మాత్రం వచ్చినది. Nutrition research ఒకటి సామర్లకోటలో పనిచేస్తున్నది. Family planning medical side లోను ఉన్నది. Public health centres లోను ఉన్నది. దానికి కొంచెము వయసుమల్లిన రామకృష్ణ రాజు మొదలైనవారు సహాయంచేస్తే propaganda ఎక్కువచేసి దేశంలో ఉన్నటువంటి ప్రధానమైన సమస్యను కొంచెము నిరోధించేటటువంటి యత్నం చేయడానికి వీలవుతుంది.

ఈ పరిస్థితులలో family planning clinics చాలా పెట్టాము. ఇంకా పెట్టబోతున్నాము. వాటియొక్క ఉపయోగాన్ని దేశము తీసుకోవలసియుంటుంది. ఇక మూడవ Demand, "capital outlay." ఉన్నది. విశాఖ పట్టణమునకు సంబంధించినటువంటి నీటిసప్లయికి డబ్బు మన గవర్నమెంటువారు ఇస్తున్నారు. Railways, Port Department, Defence department మున్నగు కలిసి 32 లక్షలు మనకు ఇస్తున్నారు. ఒక joint board క్రింద ఈ వ్యవహారం నడుస్తున్నది. అప్పుడే పని జరుగిపోతున్నది. 1-1-1955 నాటికి ఒక కోటి, 16 లక్షల రూపాయల ఖరీదు అయినటువంటి ఈ స్కీము విశాఖపట్టణంలో తయారు అవుతున్నది. ఈ 7, 8 నెలలలో చేసినది, తక్షణం చేయబోయేటటువంటి కార్యక్రమము వీలైనంత వివరాలతోటి మనవిచేశాను. మీరు దీన్నిగురించి చర్చించి తమసలహాలను ఇవ్వవలసిందిగా నా కోరిక. ఊరికే అస్తమానం ఇది జరుగలేదు. అవి

జరుగలేదని అనకుండా, దీన్ని ఏరకంగా చేస్తే ముందుకు తీసుకుపోయేదానికి వీలవుతుందో, దానిమీద ఎక్కువగా తమరు మనస్సును పెట్టి చేస్తారని ఆశిస్తూ నేను ఈ డిమాండును move చేస్తున్నాను.

Mr. SPEAKER :—Motion moved—

"That Government be granted a sum not exceeding Rs. 1,08,57,500 under Demand No. XVI—Medical"

"That Government be granted a sum not exceeding Rs. 95,01.300 under Demand No. XVII—Public Health"

"That Government be granted a sum not exceeding Rs. 41,03,900 under Demand No. XXXV—Capital Outlay on Improvement of Public Health."

SRI R. B. RAMAKRISHNA RAJU :—Sir, I beg to move—

To reduce the allotment of Rs. 1,08,57,500 for Medical by Rs. 100.

(for lack of medical facilities in villages.)

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—I beg to move—

To reduce the allotment of Rs. 1,08,57,500 for Medical by Rs. 100.

(సత్తెనపల్లి జిల్లాబోర్డు వైద్యశాలను రాష్ట్రీయం యీ ఏప్రిల్ నుండి చేయవలెనని.)

SRI V. VISWESWARA RAO :—Sir, I beg to move—

To reduce the allotment of Rs. 1,08,57,500 for Medical by Rs. 100.

(ప్రజానీకానికి కవీక వైద్య సదుపాయములు కూడా ప్రభుత్వము చేయ నిరాకరిస్తున్నందుకు.)

SRI M. NAGI REDDI.—Sir, I beg to move—

To reduce the allotment of Rs. 1,08,57,500 for Medical by Rs. 100.

(పేదలకు ఆస్పత్రులలో వసతి దొరకునట్లు చేయనందుకు—అవినీతిని అరికట్టనందుకు.)

SRI S. RANGANATHA MUDALIAR :—Sir, I beg to move—

To reduce the allotment of Rs. 1,08,57,500 for Medical by Rs. 100.

(to discuss the policy of the Government in regard to the introduction of family planning clinics.)

SRI M. NAGI REDDI :—Mr. Speaker, Sir, I beg to move—

To reduce the allotment of Rs. 1,08,57,500 for Medical by Rs. 100.

(అంటువ్యాధి యగు కుష్ఠురోగులకు చికిత్సనిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రులకు లోకల్ ఫండు డిస్పెన్సరీలకు యింజక్షన్లు, మందులు సప్లయిచేయుటకు ప్రభుత్వం పూనుకోనందుకు.)

SRI S VEMAYYA :—Mr. Speaker, Sir, I beg to move :—

To reduce the allotment of Rs. 1,08,57,500 for Medical by Rs. 100.

(for the failure of the Government to accord grants to keep adequate medicines in the Local Fund hospitals in the State as most of the hospitals are without medicines.)

SRI M. SATYANARAYANA RAJU :—Mr. Speaker, Sir. I beg to move .—

To reduce the allotment of Rs. 1,08,57,500 for Medical by Rs. 100.

(for the failure of the Government to supply the bare necessities to the taluk headquarters hospital at Cheepurupalle.)

SRI A. YERUKU NAIDU :—Mr. Speaker, Sir, I beg to move :—

To reduce the allotment of Rs. 1,08,57,500 for Medicial by Rs. 100.

(to discuss the need for opening of more rural dispensaries in Salur taluk)

SRI A. YERUKU NAIDU .—Mr. Speaker, Sir, I beg to move .—

To reduce the allotment of Rs. 1,08,57,500 for Medical by Rs. 100.

(for the failure of the Government to open primary health centres in Salur Taluk)

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Mr. Speaker, Sir, I beg to move :—

To reduce the allotment of Rs. 95,01,300 for Public Health by 100.

(పంచాయితీలు తాహతువున్నప్పుడు తమ పాకీవారికి అదనంగా అలవెన్సు యిచ్చుటకు అనుమతించవలసినదిగా కోరుతూ.)

SRI PILLALAMARRI VENKATESWARLU :—Mr. Speaker, Sir, I beg to move :—

To reduce the allotment of Rs. 95,01,300 for Public Health by Rs. 100.

(to discuss the failure of the Government to make adequate provision for the maternity and child welfare centres in backward areas.)

SRI PILLALAMARRI VENKATESWARLU :—Sir, I beg to move :—

To reduce the allotment of Rs. 95,01,300 for Public Health by Rs. 100.

(to discuss the failure of Government to make adequate provision for the supply of water schemes in important municipalities).

SRI P. NARASIMHA APPA RAO.—Sir, I beg to move :—

To reduce the allotment of Rs. 95,01,300 for Public Health by Rs. 100.

(పాలకొండ వాటర్ వర్క్సు ప్రారంభించవలెనని.)

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Sir, I beg to move :—

To reduce the allotment of Rs. 41,03,900 for Capital Outlay on Improvement of Public Health by Rs. 100.

(సత్తెనపల్లి తాలూకా బెల్లంకొండ పబ్లిక్ హెల్తు సెంటరు యేర్పాటు చేయించవలెనని.)

MR. SPEAKER :—Now the main Demand and the cut motions are before the House for discussion.

SRI V. VISWESWARA RAO :—అధ్యక్షా, మంత్రిగారు, గత తొమ్మిది నెలలలో మంత్రివర్గము చేసినటువంటి కార్యక్రమాలను గురించి వివరించారు. ఈ సందర్భమున ఒక చిన్న విషయము మనవిచేయవలసిన అవసరమున్నది. గతసారి అసెంబ్లీలోవారు చేసినటువంటి ఉపన్యాసమును ఈ ఉపన్యాసాన్ని ఒకచోటచేర్చి చూసినట్లయితే, ఆ ఉపన్యాసములోచెప్పిన విషయాలే ఇక్కడకూడ చాలాఉన్నాయి. అప్పుడే విధంగా చెప్పారో, ఇప్పుడుకూడ ఆ విధంగానే అది చేశామని, ఇది చేయబోతామని అదేవిధంగా చెప్పారు.

THE HON SRI K. VENKATA RAO :—Medical క్రింద, Public Health క్రింద, కొత్త subjects రావు. అవి permanent subjects గా ఉంటున్నాయి. దానిలో, ఎంతవరకు అభివృద్ధి జరిగిందని మాత్రము చెప్పగలను. గత సంవత్సరముదే కాదు, 30 ఏళ్ల క్రితంచేసిన ఉపన్యాసాన్ని పట్టుకువచ్చినా, దాంట్లోకూడా ఇవే ఉంటాయి.

SRI V. VISWESWARA RAO :—ఆ అభివృద్ధిగురించికూడా ఆనాడు ఏదైతే వర్ణించారో, అదే ఈనాడుకూడ వర్ణించడం జరుగుతున్నది.

THE HON SRI K. VENKATA RAO :—ఆ హంశముకే మళ్ళీ పెట్టాము.

Sri V. VISWESWARA RAO :—ఆ రూపాయలుకూడ పెట్టలేదని మనవిచేస్తున్నాను. Hospitals and dispensaries, Demand No. XVIలో మంత్రిగారు నాకేదో తాళమువేసి నాకేదో చెప్పబోతున్నారు. మంత్రిగారు ఈ Demand No. XVI. Hospitals and dispensaries క్రింద 1955 సంవత్సరంలో 71 లక్షల రూపాయలకు Estimate చూపించి 67 లక్షలుమాత్రమే ఖర్చుపెట్టారు. Hospitals లోను, Dispensaries లోను ప్రజలకు మందులు ఎక్కువ ఇవ్వాలని, మందులు ప్రజానీకానికి అందుబాటులో ఉండవలెనని చెప్పేటటువంటి ప్రభుత్వమే, తమ బడ్జెటులో దీనికి తగినంత మొత్తాన్ని కేటాయించడం లేదు. అసలు estimate మొత్తాన్నికూడ కనీసం ఖర్చుపెట్టడానికి పూనుకోవడం లేదుఅని చెప్పవలసియున్నది. ఈ సంవత్సరం 69 లక్షలు కనపరచారు. అయితే ఇది గతసంవత్సరంలాగానే కనపరచడంక్రిందనే, అలాగే ఉండిపోతుందా లేకపోతే ఖర్చుచెయబోతారా అని ప్రశ్నిస్తున్నాను. కాని విశాఖపట్టణము hospital గురించి ఏదేదోచేశామని చెప్పారు. బహుశా మంత్రిగారు లేవలేకపోవడంవల్ల అక్కడేఉండి, కొంత విశ్రాంతి తీసుకొనికొద్దిగా పైకి లేవగలిగిన తరువాత ఆ list దగ్గర ఉండడంవల్ల అదంతా ఎక్కువగా చదివారేమో అనుకొంటాను. మన రాజులను, మన Emperors ను అందరిని పోగొట్టుకొన్నా, ఆ King George hospital పేరుమాత్రము పోగొట్టుకోలేదు. కాని దాంట్లోనే రాజేంద్రప్రసాదు బ్లాకు అని ఒక Ward మాత్రము open చెసివచ్చారు. ఈ మధ్యన, వీధులపేర్లు పట్టణాలుపేర్లు మార్చడానికి మాత్రం ప్రభుత్వము పెద్ద ప్రయత్నంచేసి G. O. లు పంపించిందిగాని, ఇంతపెద్ద Hospital లో రాజేంద్రప్రసాదు బ్లాకుఅని ఒక Ward open చేయడానికిమాత్రం పూనుకొన్నారుగాని, ఆ Hospital పేరు మాత్రం మార్చడానికి పూనుకోవడంలేదు. తరువాత ఇక్కడ కర్నూలులో ఒక Medical College స్థాపించబోతున్నామని ప్రకటించారు. ఈనాడు ఆంధ్ర దేశములో ఉన్నటువంటి రెండు Colleges సరిపోవు, మూడవది Colleges అవసరమని, దానికోసం ప్రభుత్వము చర్యతీసుకొంటున్నదనుకొన్నాము. కాని బడ్జెటులో చూస్తేమాత్రం దానికి ఎక్కడా provision లేదు. ఈ మధ్యన ప్రశ్నల సందర్భంలో అడిగితే, దాన్ని మేము recommend చేశాము, తమ శక్తికొలది ప్రయత్నంచేస్తామని చెప్పారు. అసలు స్థాపిస్తాముఅనే దగ్గరనుంచి ఇప్పుడు శక్తికొలది ప్రయత్నంచేస్తాము అనేవరకు వచ్చారు. ఈ ప్రయత్నాలనేవి చివరికి ప్రయత్నాలుగానే ఉండిపోతాయేమోఅనే అనుమానం ఏర్పడుతున్నది. ఈ బడ్జెటులో దానికి ఏమీ provision చూపించలేదు. కాబట్టి ఈ విధంగా చెప్పు

వలసినవస్తున్నది. ప్రభుత్వము ఒకప్రక్కన వాగ్దానాలుమాత్రం చేయడం జరుగుతున్నదిగాని, వాటిని నిలబెట్టుకోడానికి, బడ్జెటులో అటువంటి సదుపాయాలేవి కలుగజేయడానికి పూనుకోవడంలేదు. ఇక్కడ కర్నూలులో Medical College పెట్టవలసిన అవసరం చాలాఉన్నది. అందుచేత ప్రభుత్వము వెంటనే తగినచర్యలు తీసుకోవలసిందని కోరుతున్నాను. ఇప్పటికి అప్పుడే మార్చికూడ అయిపోతున్నది. ఇంకా రెండు, మూడు నెలలలో అది స్థాపించవలసిన అవసరమున్నది. ఈ లోపల, దానికి కావలసిన ఏర్పాటులు పూర్తిచేసుకోవలసిన అవసరమున్నది. కనుక ఈ విషయంగురించి ప్రభుత్వము ప్రత్యేకశ్రద్ధ తీసుకొని పనిచేయవలసిందని మంత్రిగారిని మరొకసారి కోరుతున్నాను.

అదే విధముగా King George Hospital ను గురించి మంత్రిగారు చాలా చెప్పారు. అక్కడ ఏవేవో developments చేస్తున్నామని, ఏవో Wards కూడా కట్టావని చెప్పారు. అయితే సంతోషమే. ఇప్పుడు నేను ఆ వివరాల లోనికి పోదలచలేదు. కాని అక్కడ కార్మికుల సమస్య ఒకటి ఉన్నది. వారి విషయము యేమిటి ? అక్కడ పనిచేసేవారు యిప్పటికి రెండు సంవత్సరాలుగా ఏవేవో కోరికలను కోరుతూ ఉన్నారు. అందులో వారియొక్క కష్టాలను గురించి చెబుతూ, అవి సామాన్య ప్రజానీకానికి ఉండే కష్టాలు కాబట్టి అవి తీర్చవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు ఆ కోరికలు చూస్తే, అవి సామాన్యమైనవే. అవి గ్రాంటు చేయుటానికి ప్రభుత్వానికి ఏలాంటి అభ్యంతరము ఉండనివే. ఆ హాస్పిటల్‌లో మామూలుగా పనిచేసే కార్మికులకు వారము రోజులకు ఒక రోజు అయినా శెలవు కావాలని అంటున్నారు. ఏ వ్యక్తిఅయినా వారము రోజులు పనిచేస్తే, ఒక రోజు అయినా విశ్రాంతిక్రింద శెలవు యివ్వకపోవడము న్యాయమేనా ? ఈ విషయములో ప్రభుత్వము తీసుకున్న శ్రద్ధ ఏమిటి ? ఈ ఒక్క రోజు అయినా శెలవు యివ్వకపోవడమువల్ల యిప్పటికి సంవత్సరము క్రిందట వాళ్లు సమ్మె నోటీసు యిచ్చారు. నోటీసు యిచ్చారంటే, ప్రభుత్వమును ఎన్ని సార్లు అడిగినా, జవాబు చెప్పకపోతే సమ్మె నోటీసుయివ్వక యేమి చేస్తారు ? విశ్రాంతిలేకుండా ఎంత కాలము పనిచేయగలరు ? చివరకు ఆ సందర్భములో ప్రభుత్వము ఏదో హామీ యిచ్చింది. తరువాత Labour Tribunal, Conciliation Board, Labour Officer, హాస్పిటల్ అధికార్లు, కార్మికుల యూనియన్‌లో, బాధ్యత వహించేవారు, అందరూ చేరి ఒక సమావేశము జరిపి, ఏవో కొన్ని నిర్ణయాలు చేశారు. నిర్ణయాలు చేశారేగాని, అవి ఎంతవరకు అమలు జరుపుతున్నారనేది ప్రభుత్వం విచారించి తా

అంటే, అదేమి జరగలేదు. పైగా ఆ నిర్ణయాలన్నీ మృగ్యము అయినవి. ఇంత వరకు ఆ విషయములో ప్రభుత్వం ఏలాంటి చర్య తీసుకోలేదు. కనీసము Conciliation Officer చేసిన సూచనలుగాని, Labour Officer వ్రాసిన Report ప్రకారముగాని, అమలు జరపటానికి ప్రభుత్వము పూనుకున్నదాంటే, అదేమీ కన్పించదు. దీనినిబట్టి చూస్తే యీ యూనియన్‌ను విచ్ఛిన్నము చేయాలనే ప్రయత్నాలు ఒక సంవత్సరమునాడే జరిగినవి. ఈ ఉద్దేశ్యముతోనే, కార్మికుల యూనియన్‌లో బాధ్యత వహించి పనిచేసేవారిని అరకువ్యాలీ ప్రాంతానికి విశాఖపట్టణము నుంచి transfer orders పంపించారు. తరువాత ఆ ఆర్డర్ల విషయములో ప్రభుత్వము జోక్యము కలుగజేసుకుని, అవి రద్దుచేసిందనుకోండి. ఆ ఆర్డర్లు రద్దుచేసినందువల్ల హాస్పిటల్ అధికార్లు, యూనియన్ మీద ఎలాగైనా దెబ్బతీసి, విచ్ఛిన్నము చేయాలనే ప్రయత్నాలు యింతవరకూ గూడ జరుగుతూనే ఉన్నవి. ఈ కార్మికులలో నలుగురిని dismiss చేశారు. కొంత మందిని suspend చేశారు. వీరిని dismiss చేయడము suspend చేయడం ఎందువల్లనంటే యీ కార్మికుల యూనియన్‌లో బాధ్యత వహించి పనిచేస్తున్నారనే కార్పణ్యముతో, హాస్పిటల్ అధికార్లు వారిని ఆ విధముగా చేశారుగాని, మరొకటికాదు. ఇటువంటి సందర్భాలు యింకా అనేకము అనేక రూపాలలో ఉంటున్నవి. ఈ కార్మికులు ఏదో ఒక యూనియన్ రూపములో వాళ్ల కనీస కోర్కెలను విన్నవించుకుంటున్నప్పటికినీ, హాస్పిటల్ అధికార్లు ఎన్నాళ్లకుగూడా grant చేయకుండా ఊరుకుంటే, యిక వాళ్ల సంగతి యేమి కావాలి ? ఆ యూనియన్‌లో పనిచేస్తున్న President ను, కార్యదర్శులను, యీ మాత్రము స్వల్ప కోరికలు, అందులో అవి కనీస కోరికలు, సాధారణముగా grant చేయతగినవి. అటువంటివి యివ్వకుండా నిరాకరిస్తున్నందుకు, వారు యూనియన్ ద్వారా represent చేసుకుంటే, వాళ్లమీద charges frame చేయడము, dismiss చేయడము, suspend చేయడము, transfer చేయడము, యీ విధమైన చర్యలు తీసుకున్నారు. ఇటువంటి స్వల్పమైన కోర్కెలకోసం అడిగితే, charges frame చేయడము action తీసుకోవడము జరిగింది. ఇది సరియైన పద్ధతి కాదని మనవి చేస్తున్నాను. ఒక వైపున హాస్పిటల్‌ను అభివృద్ధి చేయాలి అని చెబుతూ, మరొకవైపున అందులో పనిచేసేవారికి సరియైన సౌకర్యాలు కలుగజేయక పోవడము, జరుగుతూంటే, యిది ఒకదానికొకటి సంబంధములేకుండా పోతున్నది. ఈ విధముగా చేస్తే హాస్పిటల్ అభివృద్ధికి రావాలన్నా, అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరగాలన్నా, ఏ విధముగా జరుగుతుందో నాకు అర్థముకావడము

లేదు. అందులో ప్రభుత్వమువారు నియమించిన Labour Officers, Conciliation Board యిచ్చిన తీర్పులను అంగీకరించ అవసరములేదని చెప్పినట్లు తెలుస్తున్నది. ఇదిగాక యూనియన్‌కున్నూ, హాస్పిటల్ అధికార్లకు మధ్యఒక agreement కూడ జరిగింది. ఇది జరగకపూర్వమే, ఒక సమావేశము జరగడము, కొన్ని ఒడంబడికలు జరగడముకూడ అయింది. అందులో హాస్పిటల్ అధికార్లు Conciliation Board వారు, కార్మికసంఘము తరఫున బాధ్యత వహించి పనిచేసే వారు, వీరందరూ ఉన్నారు. ఆ ఒడంబడికలు యింతవరకు ఏవైనా అమలు జరిగినవా ? వాటిపైన ప్రభుత్వముతీసుకొన్న చర్యయేమిటి ? ఇలాంటి పరిస్థితులు ఉంటున్నప్పుడు, చివరికి ప్రభుత్వముకూడ జోక్యము కలుగజేసు కోకపోవటము శోచనీయము. ఉదాహరణకు ఒక ఆమె regular గా పెళ్లి చేసుకొని, హాస్పటల్‌లో పనిచేస్తున్నది. ఆమె భర్తకూడా అక్కడనే పనిచేస్తున్నాడు. ఇద్దరికి కొంత సర్వీసుకూడ అయింది. ఆమెకు యిప్పటికి ఆస్పిల్‌లో ఉండగానే మూడు నాలుగు కాన్పులు అయినవి, హాస్పటల్ అధికార్లు పెళ్లిచేసుకున్నట్లు certificate తెమ్మంటె, యిచ్చింది. శెలవుయిచ్చారు. మరల యిప్పుడు అయిదవ కాన్పుకు శెలవుకావాలని ఆమె కోరితే, "నీవు నీభర్తకు మొదట పెండ్లాము" అని certificate తెమ్మని బాధిస్తూ, శెలవు యివ్వకుండా, నిరాకరిస్తున్నారు. ఆమె కోరేది న్యాయమైన కోరిక అవునో కాదో ప్రభుత్వమే గ్రహించాలి. ఇటువంటి న్యాయమైన కోర్కెలుకూడ హాస్పిటల్ అధికార్లు grant చేయకుండా, ఏదో సాకుతో శెలవు యివ్వకుండా కాలయాపన చేయడము జరుగుతున్నది. ఇలాంటి పరిస్థితులు ఉన్నందువల్ల మరల కార్మికులనందరిని అప్పుడప్పుడు సమావేశపరచుకుని, వాళ్లయొక్క కనీసకోర్కెలను grant చేయమని ప్రభుత్వాన్ని ఆర్థూరి అనేకసార్లు memorandum లు కూడ యిచ్చారు. దీనికిగూడ జవాబు రానందువల్ల, చివరికి వాళ్లకు వేరే గత్యంతరము లేక, సమ్మెచేయడముదాకా వెళ్లింది. వాళ్లకు నిజముగా సమ్మె చేయాలనే తలంపు లేనేలేదు. వాళ్లు కోరేవాటిల్లో, కనీసమైనవి, న్యాయముగా యివ్వతగినవి. యీ సమ్మెద్వారా ప్రభుత్వము పరిష్కారము చేస్తారని కాదు, తద్వారానైనా వాళ్లయొక్క కనీసకోర్కెలు గ్రాంటుచేయమనీ ప్రభుత్వాన్ని కోరుతూ, ప్రభుత్వముయొక్క దృష్టికి తెచ్చారు. ఇవి కాకుండా యింకా ఎన్నో విషయాలు చెప్పవలసిన అవసరము ఉన్నది. నాకు టైము లేనందున కొద్దిగా చెబుతున్నాను.

Sri V. Visweswara Rao] [22nd March 1956

మా కృష్ణా జిల్లాకు District head quarters hospital ఒకటి బందరులో ఉన్నవి. ఆ హాస్పిటల్ యొక్క పరిస్థితి ఏ విధముగా ఉన్నదంటే, అది ఎండాకాలము హాస్పిటలేగాని, వానాకాలమునకు హాస్పిటల్ కాదు. వానకురిస్తే, హాస్పిటల్‌లోని beds అన్నీ తడిసిపోతాయి. Building అంతా కురుస్తుంది. ఒక్క bed మీద అయినా రోగి పడుకోటానికి వీలు ఉండదు. రోగుల వాటితో బాటు తడిసిపోతూ ఉంటారు. ఈలాంటి hospital జిల్లా headquarters లో ఉన్నది. ఈ హాస్పిటల్‌ను improve చేయమని ఎన్నోసార్లు ప్రభుత్వాన్ని కోరడము జరిగింది. అదే విధముగా విజయవాడలో ఒక హాస్పిటల్ పెట్టారు. ఇది సాధారణముగా ఆంధ్రరాష్ట్రములో ఒక పెద్దపట్టణమని చెప్పుకోతగ్గదే. ఇటువంటి చోటవున్నది సరియైన హాస్పిటల్ కాదు చుట్టుప్రక్కల ఎన్నోచోట్లనుంచి రోగులు వస్తారు. పైగా రైల్వేకూడలిగలచోటు. ఇక్కడ మంచి స్థాయిగల హాస్పిటల్ కట్టించవలసిందిగా ఎన్నోసార్లు కోరిఉన్నాము. విజయవాడ పౌరులుగూడ యీ హాస్పిటల్ కోసము కొంత డబ్బుకూడ వసూలుచేశారు. ఈ హాస్పిటల్‌ను త్వరలో improve చేయ్యండి అని కోరితే, ప్రభుత్వము ఏదోసాకును అడ్డమువేసుకొని కాలయాపనచేస్తున్నది. ఆ హాస్పిటల్ విషయములలో సత్వరచర్యలు ప్రభుత్వము తీసుకుంటారని ఆశిస్తున్నాను.

తరువాత మునగాలలో హాస్పిటల్ కట్టించమని గత సంవత్సరము తీర్మానాలు చేశారు. దానికోసము కొంత allotment కూడ చేయడం జరిగింది అందుకు మేము చాలా సంతోషించాము. మునగాలకు దగ్గరగా నలభై యాభై మైళ్ళవరకూ హైదరాబాదు స్టేటులోగూడ హాస్పిటల్ లేదు. ఆ కారణముచేత అక్కడి ప్రజలు అక్కడ హాస్పిటలు పెట్టించమనికోరారు. ప్రభుత్వము అక్కడ హాస్పిటల్ కట్టుతామని చెబితే మేము ఎంతో సంతోషించాము. కాని, యింతవరకు ఆవిషయమేకనబడదు. ఏనాడో border instances జరిగినప్పుడు, అక్కడఉన్న రహదారి బంగాళలో ఒక హాస్పిటల్ పెట్టారు. కానివేరే చోట్లులో దాన్ని ఏర్పాటుచేయలేదు దానికి వేరే స్థలముకూడ ఉన్నది. హాస్పిటల్ కట్టించమని యింతవరకు ఎన్నోసార్లు మంత్రిగారికి విజ్ఞప్తులుకూడ చేశారు చివరికి ఏ కారణము చేతనోగాని, ఆ హాస్పిటల్ కట్టించకుండా వాయిదాలు వేయడము కనబడుతున్నది. హాస్పిటల్ అక్కడ నివశిస్తున్న ప్రజానీకానికి ఎంతో అవసరముగా ఉన్నది. ఏదైనా సమయములో హఠాత్తుగా హాస్పిటల్‌కు వెళ్లవలసివస్తే, యిక అక్కడ ఉండేవారికి ఉండే యిబ్బందులు చెప్పటానికి అలవికాదు. కాబట్టి యీ విషయములో ప్రభుత్వము కాలయాపన చేయడము సరియైనదికాదని అంటున్నాను.

ఇకపోతే rural dispensaries విషయము తీసుకుంటాను. డాక్టరు పరీక్ష ప్యాసు అయినవారికి సంవత్సరానికి వెయ్యి రూపాయలు జీతము క్రింద, తరువాత మందులు వగైరాలకు వేరే ఏడు వందలు ప్రభుత్వము యిస్తున్నది. మందులకోసము యిచ్చే యీ 700 రూపాయలలో, సుమారు రెండు వందలదాకా మందులకు packing charges క్రిందనే ఖర్చు అవుతాయి. ఇకపోతే సంవత్సరము పొడుగూనాగూడా యీ అయిదువందల రూపాయల ఖరీదుగల మందులతోనో, అంతకు తక్కువ వాటితోనో జరపాలన్నమాట. ఈ వచ్చే మందులుకూడ సరియైన టైములోరావు. డాక్టరు indent చేసిన నాలుగు అయిదు మాసాలకుగాని మందులురావు. ఈలోపుగా ఆ హాస్పిటల్‌కు ఏరోగి వెళ్లినాకూడ హాస్పిటలులో మందులు ఉండవు. భాగ్యవంతులు అయితే, ఎక్కడనుంచి అయినా కొనుక్కొని తెచ్చుకోగలరు. ఇక పేదవాళ్లు సంగతి యేమిటి? భాగ్యవంతులకు హాస్పిటల్ సౌకర్యము, పేదవాళ్లకు లేకపోవడమేగాని, యీ dispensaries పెట్టడమువల్ల పేదవాళ్ళకు ఎంతవరకు ఉపయోగపడుతున్నదా అనేది ప్రభుత్వము ఆలోచించినట్లు కన్పించదు. నేను యీ మాటలు చెబుతూఉంటే, వైద్యశాఖను నిర్వహిస్తున్న కళా వెంకట్రావుగారు నవ్వుతున్నారు. ఈ విషయములో మాత్రము వారు నవ్వవలసిన పనిలేదు. ఏ రోగి వెళ్లినప్పటికినీ, సమయానికి మందులు లేకపోతే దానియొక్క ప్రయోజనము యేమిటో గుర్తించాలి. ప్రభుత్వం సుమారు 7, 8 వందల రూపాయలు మందులకోసము యిస్తున్నారు (Interruption.)

ఈ సొమ్ములో 1/4 కు పైన 1/8 కు లోపు packing charges క్రింద ఖర్చు అవుతున్నట్లు తెలుస్తున్నది. ఇది సరియైన పద్ధతికాదని అంటున్నాను. కాబట్టి యిప్పుడు ఉండే సౌకర్యాలకంటే, ఎక్కువగా ఏర్పాటు చేయాలని అంటున్నాను

తరువాత మా కృష్ణా జిల్లాకు అనుకునియున్న కొండపల్లి forest area లో మలేరియా జాస్తిగా ఉంటున్నది. ఇతర అడవి ప్రాంతాలలో మలేరియా ఉన్న చోట్లలో ప్రభుత్వము ఏవిధముగా సౌకర్యాలు కలుగజేశారో యీ ఏరియాలోకూడ Anti-Malarial drugs ప్రత్యేక శ్రద్ధవహించి సప్లయి చేయవలసిందిగా కోరుతున్నాను. అక్కడకూడ ఒక mobile unit ను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

THE HON. SRI K. VENKATA RAO :—రెండు units ఏజన్సీ ఏరియాలో ఉన్నవి. మరి రెండు యీ Second Five Year Plan లో ఏర్పాటు అవుతాయి.

SRI V. VISWESWARA RAO :—రెండు units యిదివరకే వున్నవి. ఇంకా రెండు Agency area లో పెట్టుతారని చెప్పారు. Public Health మీద ఎక్కువగా ఖర్చుచేయ్యబోతామని చెప్పారు. గత సంవత్సరము 85 లక్షలు అడిగారు. కాని అందులో ఖర్చుచేసింది యాభై లక్షలు మాత్రమే ఈ విధానము అంతా చూస్తే యీ Public Health అనేది curative గా ఉండేదానికంటె preventive గానే ప్రాముఖ్యత యివ్వాలని చెబుతున్నారు. కాని ప్రభుత్వము చెప్పేది మాత్రము మాటలుగానే ఉండిపోతున్నవిగాని అవి ఆచరణలో పెట్టే టప్పటికి, దానికి allot చేసిన సొమ్మును తగ్గించడమే అవుతున్నది. ఈ విషయము యీ సంవత్సరపు బడ్జటు figures వల్లనే రుజువు అవుతుందని మంత్రిగారి దృష్టికి తెస్తున్నానని చెబుతూ, అధ్యక్షులవారు నాకు యీ అవకాశము యిచ్చినందులకు వారికి నా అభివందనలు తెలియజేస్తూ యింతటితో విరమిస్తున్నాను.

SRI V. C. CHUDAMANI DEO :—పార్వతీపురానికి నీటి సరఫరా నిమిత్తం water works చాలా అవసరం. దాన్నిగురించి రాజాజీ Minstry అధికారంలో ఉన్నప్పటినుంచి ఆందోళన జరుగుచున్నది. ఆ town population 25 వేలు. సుమారు 10 వేలు floating population ఉంటుంది. మంత్రిగారు సంజీవయ్యగారు ప్రతినూతినీ examine చేశారు. రెండు నూతులలో నీళ్లున్నాయి. మిగతానూతులలో నీళ్లులేవు. ఈ సంవత్సరమైన sanction చేస్తారని ఆశిస్తున్నాను. ఆప్రాంతం దగ్గరనున్న ఏజన్సీ ప్రాంతాలలో medical aid అసలే లేదు. అక్కడ yaws అనే జబ్బు ఉన్నది. దాన్నిగురించి మేము చాలారోజులుగా ఆందోళన చేస్తున్నాము. అనేకమంది ఆ జబ్బుతో బాధపడుతూ కాళ్లు, చేతులు పోతున్నవి. ఈ విషయం దృష్టిలోపెట్టుకుని, మంత్రిగారు శ్రద్ధతో అక్కడ వెంటనే ఆ జబ్బుకు treatment facilities కల్పిస్తారని ఆశిస్తున్నాను.

*SRI S. BRAHMAYYA :—మాననీయ అధ్యక్షా! ఆరోగ్యశాఖా మంత్రిగారు ప్రతిపాదించిన, ఈ వైద్యసౌకర్యాల పద్దు, ఆరోగ్యసౌకర్యాలపద్దు రెండింటినీ నేను బలపరుస్తున్నాను. ఆంధ్రరాష్ట్రంలోని పెద్ద ఆసుపత్రుల అభివృద్ధి పనులనుగురించి మంత్రిగారు ముచ్చటించారు. అది సంతోషింపదగిన విషయమే, ఒక విషయం యదార్థమని వారు ఒప్పుకున్నారు. క్షేమందరమూ

కూడా ప్రతిపర్యాయం ఆ విషయాన్నిగురించి చెబుతూనేయున్నాం. ప్రతి ఆసుపత్రిలోనూ పక్షపాతం, లంచగొండితనం పెచ్చుపెరిగి పోతున్నవి. సిఫార్సుల మీదే రోగులను ఆసుపత్రిలో admit చెయ్యడం, మందివ్వడం జరుగుతోందనే విషయాన్ని వారిదృష్టికి అనేకసార్లు తీసుకువస్తున్నాం. ఈ విషయమై మేము వింటున్నాం ఆలోచిస్తున్నాం అని జవాబుచెప్పకుండా వెంటనే అవి అరికట్టడానికి చర్యతీసుకోవాలని మనవిచేస్తున్నాను. అటు కలకత్తాకు ఇటు మదరాసుకూ మధ్యగా ఉన్న పెద్ద ఆసుపత్రి విశాఖపట్నంలోని King George ఆసుపత్రి. అక్కడ జరుగుచున్న విషయాలు వారి దృష్టికి అనేకసార్లు తీసుకువచ్చాం. ఆ ఆసుపత్రి పెద్దదైన కారణంచేత రోగులు వేలకువేలుగా చికిత్సకోసం వస్తారు. అక్కడ సామాన్యులకు ప్రవేశం దొరకదు. చికిత్స పొందాలంటే పెద్దపెద్ద సిఫార్సులైనా ఉండాలి. లేకపోతే ముడుపు చెల్లించుకోవాలి. లేకపోతే admit చేసుకోరు. అక్కడ Medical college ఉన్న కారణంచేత విద్యార్థులువచ్చి రోగులను పరీక్షచేస్తున్నామంటూ వారిని యమయాతన పెడతారు. పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణపోకటలా ఉంటుంది రోగులస్థితి. రోగులను సాయంత్రం వరకూ పరీక్షచేస్తామని కూర్చోబెట్టి ఇంటికి పొమ్మంటారు. మందూ, మాకు ఇవ్వరు. అక్కడి అధికార్లను మంత్రిగారు కొంచం హెచ్చరిస్తారని నమ్ముతున్నాను.

THE HON. SRI K. VENKATA RAO :—Medical College ఉన్న ప్రతిచోట్లా అట్లానే ఉంటుంది. ఆ పద్ధతినిగురించి బ్రహ్మయ్యగారు బాధపడవలసిన అవసరంలేదు. రోగి అడిగిన మందుఇస్తే అతడు వైద్యుడే కాదు.

SRI S. BRAHMAYYA :—మంత్రిగారు సమర్థులుగనుక ఏదో సమాధానంచెప్పి మమ్మల్ని తృప్తిపరుస్తారు. మంత్రిగారు ఏలూరు ఆసుపత్రి అభివృద్ధిని గురించి చెప్పారు. అక్కడున్న bed strength 90 నుంచి 150 వరకూ పెంచామన్నారు. అందుకు వారిని అభినందిస్తున్నాను. 35 లక్షల రూపాయలు పెట్టి భవననిర్మాణంచేశారు. అక్కడ equipment సరిగాలేదు. Staff కూడా తక్కువే. Doctor లు తక్కువగానే ఉన్నారు. ఏలూరు పట్టణంలో ఉండేవారే కాకుండా, జిల్లాలోయున్న అనేక ప్రదేశాలనుంచి, చుట్టూయున్న పల్లెల నుంచి అనేకమంది చికిత్సకొఱకై నిత్యం వస్తూ ఉంటారు. వారిలో అనేకమంది సాయంకాలంవరకూ కాచుకునిఉండి మందు లేకుండా తిరిగిపోవలసి వస్తుంది. Doctor లు రోగులను సరిగా చూడడంలేదనీ, మందులులేవనీ రోజూ complaints

వస్తున్నవి. లక్షలు వెచ్చించి భవనం కట్టడమే కాకుండా అక్కడ చికిత్సకు తగిన వసతులు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నది. మంత్రిగారు ఆయుర్వేదాన్నిగురించి మాట్లాడుతూ ద్వితీయపంచవర్ష ప్రణాళికలో ఆయుర్వేదానికి లక్షరూపాయలుమాత్రమే చూపించారని చెప్పారు. Travancore-Cochin మన కంటె చాలా చిన్న State. మన జనాభాలో సగంకంటె తక్కువజనాభా గలది. అక్కడ ఆయుర్వేద అభివృద్ధికి 40 లక్షల రూపాయలు ఈ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో కేటాయించారు. మనది ఇంత పెద్ద రాష్ట్రమైయుండి 2 కోట్ల జనాభాకల్గినదానికి లక్షరూపాయలుమాత్రమే చూపించడం ప్రశంసనీయంకాదు. డిసెంబరు నెలాఖరులో ఇక్కడ జరిగిన అఖిలభారత ఆయుర్వేద పరిషత్తులో మంత్రిగారు గంభీరోపన్యాసం ఇస్తూ ఎన్నోవాగ్దానాలు చేశారు. ఆ వాగ్దానాలలో ఒకటికూడా ఇంతవఱకూ నెరవేర్చలేదు.

THE HON. SRI K. VENKATA RAO :—తప్పకుండా చేయబోతున్నాను. నేను చెప్పని విషయాలనుగురించి ఊహించి, బ్రహ్మయ్యగారు విమర్శించడం ధర్మంకాదు.

SRI S. BRAHMAYYA :—సంవత్సరంలోపల పట్టభద్రులను register చేయడం పూర్తిచేస్తాం అన్నారు. అది సాధారణమైన విషయం. అదికూడా పూర్తిచేయలేదు. నేను ఆయుర్వేద వైద్యుణ్ణికాదు. ఆయుర్వేద పట్టభద్రుణ్ణి కాదు. ఈ ఆయుర్వేద వైద్యరంగంలో వచ్చిన ఆందోళనను పురస్కరించుకుని ఆ విషయమై మాట్లాడుతున్నాను.

THE HON. SRI K. VENKATA RAO :—నేను చెప్పింది వినిపించుకోకుండా బ్రహ్మయ్యగారు మాట్లాడితే ఏమిలాభం. ఇప్పుడే చెప్పాను bill తయారైనది, శాసనం చేస్తున్నామని.

SRI S. BRAHMAYYA :—నిర్ణయాలు చేస్తున్నామనడమేకాని ఆచరణలో పెడతారా?

THE HON. SRI K. VENKATA RAO :—Resolutions pass చేసి, ఆ చరణలో పెట్టకపోవడం మ్యునిసిపల్ Chairmen ల కలవాటు. గవర్నమెంటుకు అటువంటి అలవాటులేదు.

SRI. S. BRAHMAYYA:—Public Health సౌకర్యాలనుగురించి కుంటుపడుతోందని మంత్రిగారు సెలవిచ్చారు. నిజంగానే కుంటుపడింది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో 50 లక్షలు చూపించబడింది. Eluru drainage scheme నిమిత్తం ప్రథమ పంచవర్ష ప్రణాళికలో 9 లక్షలు కేటాయించబడింది. ఐతే budget speech లో మాత్రం Eluru drainage scheme ని గురించి ఒక్క మాటకూడా చెప్పలేదు. విశాఖపట్టణం scheme పూర్తి ఐంది. Bezwada scheme ఈ సంవత్సరంనుంచి అమలులోపెడుతున్నామన్నారు. Eluru drainage scheme ఏమయిందో అర్థంకావడంలేదు. Priority ఇచ్చిన ఆ scheme ఈవిధంగా అడుగునపడిపోయింది. స్థానికస్వపరిపాలనాశాఖామంత్రిగారు అది ఏదశలో ఉన్నదో విచారించి చెబుతామన్నారు. ఈవేళ investigation లో ఉన్నదన్నారు. ఈ Investigation అని చెప్పి సంవత్సరాల తరబడి జరిగిపోతోంది. ఇంకా ఎంతకాలం పడుతుందో తెలియడంలేదు.

THE HON. SRI A. B. NAGESWARA RAO:—దానికి తగిన సమాధానం వెంకట్రావుగారు చెబుతారు.

SRI S. BRAHMAYYA:—సమాధానం చెబుతారండి. ఐతే ఆచరణలో పెట్టమని కోరుతున్నాను. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో National rural water supply and sanitation programme అని 100 లక్షల రూపాయిలు చూపించారు. Pilgrim centres లో నాలుగులక్షల రూపాయిలు కేటాయించబడింది. ఏలూరుకు 20 మైళ్ళదూరంలో ద్వారకాతిరుమల అని పెద్దక్షేత్రం ఉన్నది. ఆ పుణ్యస్థలానికి నిత్యం వందలాది యాత్రీకులువచ్చి దేముణ్ణి దర్శిస్తూ ఉంటారు. ఆ గ్రామంలో జనాభా 5, 6 వేలుంది. అందరికీ ఒకటే చెరువు. నీళ్లు త్రాగినా, బట్టలు ఉతికినా, మలమూత్రాలు విసర్జించినా అదేచెరువు. ఈమధ్య గౌరవనీయులైన రెవిన్యూ మరియు దేవాదాయశాఖ మంత్రిగారు అక్కడకు వెళ్ళినారు. అక్కడ protected water-supply scheme వీలైనంతత్వరలో ఏర్పాటుచేయమని కోరుతున్నాను. అక్కడకువచ్చిన యాత్రీకులు రోగపీడితులు కాకుండా ముందే preventive measure గా తగినజాగ్రత తీసుకోవాలని మనవిచేస్తున్నాను. దేముడికి మూలధనం ఉన్నది. సంవత్సరానికి దాదాపు లక్షరూపాయిలవరకూ ఆదాయం వస్తుంది. ఇప్పుడు మూలధనం లక్షరూపాయిలు ఉంది. ఈమధ్య మంత్రి చంద్రమౌళిగారు అక్కడిపరిస్థితులు చూచి చాలా బాధపడ్డారు. వెంటనే ఆ scheme అమలుజరిపేటట్లు చూస్తామన్నారు. ఆ scheme అమలుజరుపుటకు పూనుకోవలసిందని మనవిచేస్తున్నాను.

ఈ సందర్భంలో మరొకవిషయం చెబుతున్నాను. కర్నూలులో medical collegeనిర్మాణం జరుగుతోంది అన్నారు. అది అందరికి సంతోషం కలిగించే విషయం. విశాలాంధ్ర ఏర్పడినతరువాత ఇక్కడ ఉండే భవనాలన్నీ వ్యర్థంకాకుండా ఇటువంటి కళాశాల స్థాపించడం అవసరమని అందరమూ గుర్తించాము. ఇప్పుడు బడ్జెటులో 17 లక్షలరూపాయిలు భవననిర్మాణాలకు కేటాయించారు. దీనిని ఆయుర్వేద కళాశాల భవనాలకు ఉపయోగిస్తే అందరికీ తృప్తిగా ఉంటుందని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. Family planning clinics గురించి చెప్పారు.

MR. SPEAKER :— That is for old people; not for young men.

SRI. S. BRAHMAYYA :—మొదట ఏలూరులో ఇటువంటి clinic ఒకటి start చేయబడింది. నా అనుభవాన్ని పురస్కరించుకుని మనవిచేస్తాను. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ 10 కేంద్రాల ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో స్థాపించబోతున్నాము అని చెప్పారు. కర్నూలులో ఒక కేంద్రం స్థాపనకు పూనుకున్నట్లు తెలుస్తుంది. Central Government aid ఇస్తున్నారు. రు 11,700 లు ఖర్చు అవుతుంటే రు 6,800 లు కేంద్రప్రభుత్వంనుంచి ముదరా వస్తుంది దీనిని ఎక్కువగా ప్రోత్సహించాలని మనవి చేస్తున్నాను. కొంతమంది వ్యతిరేకంగా మాట్లాడవచ్చును. భారతదేశంలో—ముఖ్యంగా వెనుకబడిన ఆంధ్ర రాష్ట్రంలో—దుర్భరమైనపరిస్థితులలో నిర్వీర్యమైన సంతానాన్ని కనడంకంటె ఇటువంటి family planning clinics ఏర్పాటుచేయడం అవసరమని మనవి చేస్తున్నాను.

*SRI M. RANGAYYA :—Mr Speaker, Sir, Allow me in the first place to congratulate the Hon. Minister for Public Health for being with us to-day in sound health and good cheer. I wish to say on behalf of myself and on behalf of my other friends that he bestows a little more attention on his personal health. I thank him for the fund of information that he has placed before us to-day. Now, Sir, the amount under the Demand for Medicine this year has gone up by 13½ lakhs and that under Public Health by forty lakhs as compared with last year. That is good, but all the same, not good enough. Still I rise to support the Demands under the several heads wholeheartedly, and I wish to make a few observations in this connection.

Next to food and raiment come Medicine and Public Health They are the two subjects that have the first claim on our funds. The two subjects are so dovetailed and interlocked that very often their boundaries overlap, and so one cannot help dealing with the other subject when he is dealing with one subject Attempts are being made to improve medical facilities in our State. If we want to improve medical facilities in our State, first we should have the necessary medical personnel, and for having an increase in the medical personnel we should have more medical colleges and more educational institutions Of all the technical education that is imparted, medical education is) the costliest education That everyone here knows. I am very glad that the Government are doing their very best, with the very limited resources at their command, to improve medical education It is a matter of pride for us to-day to hear from the Hon Minister for Public Health that the Medical College at Vizagapatam is being improved in every direction. The Pathological section is being upgraded; the M S and M D courses are already opened, and the Pediatrics section is being opened, and also the thorasic surgery section is being opened, and in short in several directions the hospital and the college are being improved. So also with the college at Guntur. Clinical courses are being opened at Guntur They are all very happy news for us to note. All the same, I feel, this is not merely enough.

Sir, we are now wedded to the socialistic pattern of society, and we want a socialistic State; and if we want a socialistic State we should have all the amenities to the poor or at least amenities with regard to public health and with regard to medicine. For that, the oft-repeated objection is lack of funds. It is true that we are lacking in funds and that there is so much of deficit. But how to meet the deficits? For that we have to increase taxation. Taxation measures we have had in the past, and we have to whole-heartedly

support all taxation measures proposed by Government. Tax the people and provide them with amenities. Tax the rich and provide amenities to the poor. That is the principle we have to keep in mind. I request all my friends to keep in mind the salutary principle of taxing the rich, of taxing ourselves sufficiently to provide all the amenities to the poor, so that the objective of a socialistic State can be attained by us very soon.

Turning to the subject, I see that a separate chemical examiner department and a regional laboratory are being established in our State. That is all good news The bed strength in the Guntur hospital is being increased and the bed strength in the Vizagapatam hospital is also being increased At the same time on the Kurnool General Hospital seventeen lakhs is to be spent by way of constructing additional buildings I see also some additional buildings are to be put up in the Headquarters Hospital at Eluru. In this connection, may I ask the Hon. Minister 'what about the medical college to be opened at Kurnool ?' We are not getting a very definite answer for this question from the Government. We have got a hospital and college at Vizagapatam ; we have got a medical college at Guntur ; and is it not proper and is it not fair to have a medical college at Kurnool ? I think our Government will keep on pressing the Union Government for the opening of a medical college at Kurnool. Sir, the hospital at Eluru is constructed at a cost of 34 lakhs and it is designed to hold 200 beds. But till yesterday, I am told, it is holding only 95 beds, and to-day I am happy to be informed that the strength has been raised to 150. Though it is good news, all the same, I have to say, it is not enough, as it is designed to hold 200 beds. So let the 200 beds be provided. The daily attendance of out-patients in that hospital is about a thousand. People from the neighbouring districts of Krishna and East Godavari are coming to the Eluru Hospital for medical help. Next the equipment in that hospital is not sufficient. The medical

personnel is not sufficient. But we are fortunate in recently having an honorary surgeon, an honorary physician and an honorary opthalmic surgeon. What is required now is, that the staff in the hospital in other respects has to be increased and the medical supplies should be made adequate We have got a chest clinic at Eluru, and just now our friend Hon. Minister says that the strength of the chest clinic is proposed to be increased. I am happy to note it, but I am constrained to remark that so far as the chest clinic at Eluru is concerned, all is not going on well. That has been the information received by us till recently. Probably conditions may improve and there may be no complaints hereafter.

Now, coming to the subject of Public Health, I have to state that so far as B C.G vaccination work is concerned it is quite satisfactory. One unit is working in Rayalaseema and one other unit is working in Vizagapatam and East Godavari. So far as leprosy centres are concerned, there are only two centres in the State, one at Tirupati and the other at Ramachandrapuram, East Godavari. I feel that two centres for leprosy are not enough for Andhra State. Leprosy filariasis and tuberculosis are the three feel diseases which have leaped up in bounds from the time I began my career as a medical man. To-day these diseases have increased in volume from what it was in my early days. So I think it is high time Goverment pay sufficient attention to see that these diseases are kept in proper check. Then about malaria units, there are only two malaria units and the Hon. Minister promised us to have four more malaria control units, two in the Agency area and two in the plains. Of course, that is good enough progress and we may be very well satisfied with it. As for filaria, there is only one control unit and that is in East Godavari. I beg to submit that is not enough. For filaria is rampant in East Godavari, in Vizagapatam and in West Godavari. There is a fear that it may spread to the

neighbouring coastal districts. So I request the Hon. Minister to take immediate measures to see that filaria is kept in control. Then, Sir, with regard to tuberculosis, there is only one tuberculosis Government hospital in our State and that is in Nellore. The citizens of Nellore came forward with munificent donations, raised funds from private persons for constructing buildings and then handed over the buildings to the Government, and to-day the Government are running the institution. There are now about 90 beds. While talking of this subject I am reminded of a proposal in the past to build a tuberculosis sanatorium in West Godavari. The Director of Medical Service and other high dignitaries visited the district for the fixation of a suitable site at Tadepalligudem or at Bhimadole. I don't know what has become of that and of their final recommendations. In this connection I may request the Government to appeal to the several industrial magnates and bankers that are here in this Assembly; I mean to our friends like Sri. M H. Harischandra Prasada Rao and Addepalli Satyanarayanamurthy, who are both industrialists and bankers, coming from West Godavari. I request them to take the initiative and start a tuberculosis sanatorium in West Godavari itself. If they did that, their names will be inscribed in letters of gold, for posterity to remember not merely on marble Plaques but also in the warm hearts of the poor people, who form part and parcel of the suffering humanity.

Coming to water-supply, only about seventeen areas in the whole State are to have protected water-supply. Of these nine have already been taken up and eight are being taken up now. Among these, the Gosthani scheme of water supply in Vizagapatam is the most important and I hope the present Government will see that the scheme is completed before the end of the year. Regarding rural water supply I hope Government will take all the necessary measures to see that drinking water supply is made to all rural areas.

In this connection I wish to say one thing. Vizagapatam is a beautiful spot carved out by Nature in Andhra and let our Government make it a more beautiful and healthier and useful city for the citizens of Andhra. In this connection allow me to thank the Hon Minister for Public Health for putting Eluru in the list of drainage schemes to be provided for with Drainage schemes.

Sir, allow me to say a few words about Ayurveda and Homeopathy. About Ayurveda, let it be revived, I have no objection. But before you take serious measures about it, I have to say one thing about it. Whenever Ayurveda is talked of I am reminded of the Red Indians of North America They are a good race , they are a sturdy race , but still they are getting extinct , because the Whites have colonised and the Red Indians have not adopted themselves to the present day life and present day customs. Even so, our Ayurvedic was a good system ; but now it is an out-moded system. It does not move with the times Ayurveda cannot hope to be revived and it cannot hope to be developed unless it has absorbed and imbibed present day theories of diseases and cure, especially if it does not include in its curriculam subjects like anatomy, physiology and pathology These are most important things. Also it has to accept the germ theory of disease, that all diseases are due to three factors, due to disorderly functions, organic defect or germs. There is also the fourth one, namely, lack of vitamin. Of all these, though last but not the least in importance is the germ theory of disease. All diseases, whether it be malaria, leprosy or tuberculosis or filaria—they are all due to germs. There are also other diseases like pneumonia & typhoid and also the infectious diseases of small-pox, chicken-pox, influenza, mumps poliomyelitis. All these are virus diseases, and Ayurveda cannot hope to cope with the present day system of modern medicine unless it imbibes research and the theory of germs. Especially in the last three years modern system of medicine has taken very rapid strides. Till yesterday we were having only

microscopes up to the magnifying power of a thousand or a thousand and two hundred. But to-day we have electronic eyes that will magnify disease germs to the extent of thirtyfive to fifty thousands. It is only with the advent of electronic eyes or electronic microscope, as you might call it, that these virus diseases—their origin—have been traced and now influenza and poliomyelitis are being successfully treated. Is Ayurveda to-day prepared to imbibe and absorb this virus and germ theory of diseases. If so, there is a good day for Ayurveda. If it is not prepared, alone should help it.

As for Homeopathy, I think, I know very little. But it is a good system by itself. Even as modern system of Medicine is for the rich, Homaeopathy is for the poor. Where modern medicine cannot find its way, I think, Homeopathy can be encouraged so that poor people may be able to help themselves with the medicine available in Homoeopathy. Sir, for want of time I am not able to speak further. I thank the Speaker for the courtesy of giving me an extension of time to speak so long. Thank you, Sir.

SRI B. RAMA REDDI :—అధ్యక్షా మహాశయా, Public Health మంత్రిగారు ప్రతిపాదించిన డిమాండును నేను మనస్ఫూర్తిగా ఆమోదిస్తూ కొన్ని సలహాలు చెప్పదలచుకున్నాను. వైద్య విధానం, Public Health ఇవన్నీ దేహానికి సంబంధించినవి. ప్రాణానికి సంబంధించినవి. వైద్యులు మున్నగువారు ప్రాణాలతో చెలగాట మాడే వృత్తి కాబట్టి వైద్యులు ఎంత చేతకానివారయితే ప్రజానీకానికి అంత ప్రాణ నష్టం కలుగుతుందనే విషయం అందరూ ఒప్పుకో వలసిందే. గ్రామాలలో ఆయుర్వేద వైద్యులము అని చెప్పుకునేవారు ఎక్కడ చూసినా Stethoscope, Thermometer లేకుండా కనబడడం అరుదుగా ఉంటుంది. Village వైద్యులను గురించి ఒక విషయం చెబుతాను. మా గ్రామంలో ఒక డాక్టరుగారున్నారు. వారు పురోహితవృత్తిలో ఉండి, ఆదాయం లేక ఈ వృత్తికి దిగినారు. ఒక Stethoscope, ధర్మామీటరు, ఒక సిరింజి సంపాదించారు. ధర్మామీటరు వాడడం తెలియక తిరిగి త్రిప్పి నోట్లో పెట్టారు. ఒక Student చూసి తిరగ త్రిప్పి పెట్టినారేమి అంటే నా ధర్మామీటరు ఎట్లా పెట్టినా

పనిచేస్తుంది అన్నారు. ఆ విధమైన వారు ఉండబట్టే ఒక సామెత వచ్చింది— బ్రతికిరా దైవసంఘటన, లేదు. వైతరణీ గోదానం. ఎట్లాఅయినా ఆదాయమే. ఆయుర్వేద వైద్యులకు ఏదో బిరుదులు ఉంటాయి, A, B, C, D, అని 26 Letters ఉంటాయి. కొన్ని సంస్థలు వేరే పరీక్షలు పెట్టి ఇస్తుంటాయి బిరుదులు. ఆయుర్వేద వైద్య విధానంలో క్రమమైన శిక్షణ లేక అందులో విశ్వాసం పోయి సిరంజితో తయారవుతారు. సిరంజి వాడడమే తెలియదు. పల్లెటూళ్ల వారికి ఒక మోజు ఉన్నది. ఎంత మంచి మందు ఇచ్చినా - సిద్ధ మకరధ్వజమైనా వసంత కుసుమాకరమైనా - సూది మందు ఇస్తేనే వారికి సంతృప్తి ఉంటుంది ఆయుర్వేదంలో గిట్టుబాటు కాక దానిలో పరిచయం ఉన్నవారుకూడా సూది మందు వేస్తున్నారు. సర్వ రోగ నివారిణి పెన్సిలిన్ పెన్సిలిన్ తీసుకోడం, 3, 4 లక్షలు వరకు వాడడం - సూదిమందు ఎక్కించడం, కొందరు ఏదీ తెలియకుండా సులభంగా కావాలని distilled water ఎక్కించే మహానుభావులున్నారు ఆయుర్వేద వైద్యులు తెలియకుండా ఇటువంటి వైద్యం చేస్తేవారివల్ల అపాయం లేకుండా మంత్రిగారు తగిన చర్య తీసుకుంటారని, ఈ విషయమై శ్రద్ధ చూపాలని వారిని కోరుతున్నాను. పల్లెటూళ్ళ ఆసుపత్రుల విషయం. కేవలం Village వైద్యులను వేస్తారు. వారికి ఇచ్చే మందులు చాలా తక్కువ, ఎక్కడచూసినా ఎవరిని అడిగినా మాకు ఇచ్చే డబ్బు కొంచెం అంటారు. ప్రతి పల్లెకు ఇది ఆరోగ్య సంబంధమైనది, ప్రాణ సంబంధమయినది కాబట్టి పల్లె పల్లెకు చిన్న ఆయుర్వేద hospital అయినా తగిన మొత్తం ఇచ్చి మంచి మందులు తెప్పించి సద్వినియోగం చేసే పద్ధతి ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. కనీసం Firka Headquarters కు అయినా ఒక Dispensary ఏర్పాటు చేసే పద్ధతి చేయాలని ప్రార్థిస్తున్నాను. బద్వేలు తాలూకాలో పలుగురాళ్లపల్లి చాలా Interior గ్రామం. ఏ వైపు చూసినా 12 మైళ్ళలోపుగా ఆసుపత్రిలేదు. ఒక hospital ఉంటే దానిని తీసివేశారు. 10, 12 సంవత్సరాలైనది, ఇప్పటివరకు అంతూ బొంతూ లేదు. ప్రతి Firka Headquarters కు ఆసుపత్రి పెట్టాలని కోరుతున్నాను.

పోరుమామిళ్ళ ఇప్పుడు N. E. S. Block head-quarters కూడా అయింది. అక్కడ District Board dispensary ఉంది. ఎక్కువ జనాభా గల్గినటువంటి ప్రదేశం కాబట్టి దానిని Government ఆస్పత్రిగాకూడా మార్చవలెనని మంత్రివర్యులను నేను ప్రార్థిస్తున్నాను. వైద్యుల విషయంలో డాక్టరు ముత్యాల రంగయ్యగారు చెప్పుతూ ఆయుర్వేద వైద్య విధానాన్ని ఆమోదిస్తూనే,

సందువల్ల వైద్యసహాయం ప్రజలకు త్వరగా అందినట్టుగా ఆసుపత్రులు పెంచినందు వల్ల అందదని మనవిచేస్తున్నాను. ప్రజలు విరాళం యివ్వడానికి తయారైన ప్రదేశాలు కూడా వున్నాయి. వారు కోటి అడుగవచ్చు 50 లక్షలు అడగవచ్చు. లేక యింకా తగ్గించికూడా అడగవచ్చు. వీలయినంతవరకు కోటికిమించియిచ్చే ప్రదేశాలుంటే వాటికి ప్రాధాన్యంయిచ్చి Colleges పెట్టడానికి ప్రయత్నంచేస్తారని ఆశిస్తున్నాను. ఆయుర్వేదం చౌక కావడానికి అవకాశం ఎక్కువగావుందని మూలికలు ఓషధులు రుజువు చేస్తున్నాయి. ఈ ఓషధులను విరివిగా అందుబాటులోకి తెస్తారని ఆశిస్తున్నాను. అలాగే ఆయుర్వేద వైద్యకళాశాలలను గుంటూరువంటి ప్రదేశాలలో పెట్టడం చాలా అవసరమని నేను మనవిచేస్తున్నాను. వైద్యవసతులు ప్రజలకు సులభంగా అందేమార్గాలు ఆరోగ్యంలేని ఆరోగ్యమంత్రిగారికి అనుభవంలో వుంటాయి. కాబట్టి అన్నివిధాలా ఆలోచించి ప్రజల ఆరోగ్యానికి తగిన సౌకర్యాలు కలిగించాలని ఆశిస్తూ విరమిస్తున్నాను.

* SRI P. ANTHONY REDDI :—Mr. Speaker, Sir, I heartily support the demand moved by the Hon Minister for Planning and Public Health, only with one reservation regarding family planning. A person like our Hon. Minister in charge of Medical, Services who has no children of his own, but who ought to have encouraged large families, wants Rs. 43,000 for restricting the population. I wish to inform him through you, Sir, that any nation that tries to limit its own population is cannot last long Family planning by contraceptives, abortions and castration means limiting the growth of population and if the population of our country is limited, in due course we are sure to be extinct.

Family planning, especially by artificial methods is economically unsound and socially demoralising. If family planning is given free play, ultimately what happens is the number of young people will be less and the numb:r of old people will be greater, the number of earning young men will be few and the old dependents will be many. That means, ultimately the productive capacity of the nation will go down and the standard of living also will go down. Therefore,

this simple principle of economics, tells us that family planning cannot hold water. Also, Sir, family planning is socially demoralising. Gandhiji said 'that it is cowardly to refuse to face the consequences of one's own acts' He further said 'that family planning is very bad for women'.

SRI M. RANGAYYA .—Does castration form part of family planning? I hope it does not. Family planning is to regulate and control the production of new babies.

SRI A. KALESWARA RAO .—How?

SRI M. RANGAYYA :—That is a different matter.

SRI P. ANTHONY REDDI :—Sir, Gandhiji writing in 'The Harijan' of May 1946, said: "That the difference between a married woman who practises birth control through contraceptives and a prostitute is that the prostitute asxcessible to a many men while the married woman practising contraceptive submits only to one man" Sir, this is rather abhorent to our women. Woman is the queen of the family governing lot of happy children. Woman practising birth control through these methods will be losing her dignity

Sir, history is vocigorous in proclaiming the destructive nature of family planning. Those of you who have studied ancient history may know how how, the empires of Athens and Rome, when they began practising these abhorent methods of family planning like abortion and contraceptives, became victims to tribal hoards It was said that one of the causes for the decline of these great empires was the practice of family planning. Coming to modern times, France was practising family planning from the year 1918 to 1939 and we know what the supreme commander of the allied forces Marshall Gamallin said at the beginning of the last war, in 1939. He said "at the end of the last war, after resisting the Germans for 4 years we had 2 million young men to resist the Germans if the war continued. But, now, at the beginning of the present war, i.e. in 1939, after 20 years

of family planning, we have barely 2 million men and of these scarely are 10 per cent young." Therefore, we can see how 20 years of family pl anning has brought down the status of France.

Therefore, Sir, the question of family planning must be studied from another too. Our leaders say that our country is over-populated ; but they must also note that there are countries in the world which are under populated If in India we have 240 persons per square mile, we must know also that in Africa and Australia it is only 14 persons per square mile. If in India we have 350 million people, in Canada, which is twice the size of India, there are only 13 million people. Therefore, the problem in the modern world is not only over-population, but also under-population. So, our national leaders as well as international leaders should solve this problem from this aspect ; if only they try to depopulate over-populated areas in order to populate under-populated areas I am sure the world will be a better place for us all to live in. Therefore, Sir, I wish to state emphatically that no politician however powerful, no economist however le arned and no social worker however sincere, has the least right to interfere with the birth of children. It is rather the parents who have the right to demand of the political leaders, these international leaders, the Prime Minis ters and th e Chief Ministers, the Economists and the Social Workers to so organise the world that children have enough to eat and thus make the world a happier place for us all to live in. Thank you, Sir.

SRI MOHAMMAD RAHAMTULLA:—అధ్యక్షా, Health Minister గారు ప్రవేశపెట్టిన డిమాండును నేను మనఃపూర్వకంగా బలపరుస్తున్నాను. Medical Bill అంటే మొట్టమొదట Headquarters dispensary లు, hospitals లో అందులో సరైనసిబ్బంది ఉన్నారాలేరా అనే సమస్య మొట్టమొదటి సమస్య. కొన్ని hospitals లో సరైన సిబ్బందిలేక ప్రజలకు చాలా కష్టంగా వున్నది. మాకడప headquarters hospital గురించి చెబుతున్నాను ఇప్పటికి 4 నెలలయినది. District Medical Officer ను ఫిర్కో ఒక పరీక్షకు

పంపినారు. వారి స్థానంలో A. D. M. O గారిని ఉండమని చెప్పినారు. A.D.M.O గారు వారిపని చూచి D.M.O పనికూడా చూడాలనిచెబితే ప్రజలకు కష్టంగాఉండి బాధపడుతున్నారు. నెలల తరబడి ఆ seat లో ఎవరూ లేకుండా వున్నారని చెబితే ప్రజలకు చాలా కష్టమవుతుందని మంత్రిగారికి తెలియజేస్తున్నాను. రెండోది hospitals బొత్తిగా clean గా లేక చాలా అవస్థపడుతున్నారు. Patients ఖాయిలాఅయి hospitals కు వచ్చినప్పుడు అవి clean గా లేకుండావుంటే రోగులకు ఎటువంటి సౌకర్యం ఉంటుందో మీరే ఆలోచించవచ్చు. మంత్రిగారు ప్రతి Town కు పోయినప్పుడు మామూలు Inspection కాకుండా Surprise visits చేయాలి. ముందు Notice యిచ్చి వెళ్ళితే మంత్రిగారు వచ్చినప్పుడుమాత్రం శుభ్రంగావుంటుంది. అందుచేత Health Minister కాకుండా ప్రతి Minister కూడా surprise visits చేస్తే వారికి కూడా భయంవుంటుంది, పనులుబాగా జరుగుతాయి అని మనవిచేస్తున్నాను. Health Department లో District Health Officer కు కొంతమంది Sanitary inspectors సిబ్బందికూడా ఉన్నారు. వారందరూ ప్రతిపల్లె తిరుగుతూఉంటారు. ఏ గ్రామంలో malaria ప్రబలంగా ఉన్నదో అక్కడ ఎలాంటిపని చేయకుండా సాధారణంగా ఏదయినా అమ్మవారు వేసినప్పుడో కలరావున్నప్పుడో అక్కడుండి కొన్నాళ్లు పనిచేస్తున్నారు. అట్లాలేకుండా వాళ్లుపోయి inspect చేసినప్పుడు సిబ్బందికూడా ఉంటారు కనుక కొంచెం D. D. T. powder గాని oil గాని వేసి mosquitoes trouble లేకుండా చూడవలెనని మనవి చేస్తున్నాను. కొన్ని town లలో మాత్రం drainage scheme పెట్టివున్నారు. Investigation కు డబ్బు కట్టివున్నారు. కాని యింతవరకు investigation కాలేదు. Investigation చేసినారా? లక్షలాది రూపాయిలు కావాలని చెబుతున్నారు. Cuddapah slab open drainsను ఇటీవల Local Boards మంత్రిగారుచూచి చాలా చౌకగా వున్నది, బాగుంటుందని చెప్పినారు. కొన్ని కొన్ని towns లో ఏ అర్థమో తీసుకొని temporary arrangement చేసి దోమలకాలువల బాధతప్పిస్తారని ప్రార్థిస్తున్నాను.

THE HON. SRI A. B. NAGESWARA RAO :—అది చేయడానికి ప్రభుత్వం ఎప్పుడూ అభ్యంతర పెట్టలేదు.

SRI MOHAMMAD RAHAMTULLA :—అయినా కొంత grant గానో, loan గానో ఏదో సహాయంచేయాలి. Rural areas లో మంచినీటి

బావులున్నాయి. Seminar జరిగినప్పుడు కూడా దిగుడుబావులను చేదుడుబావులుగా చేయాలంటే ఖర్చు జాస్తి అవుతుందని చెప్పారు. జాస్తిఖర్చు లేకుండా 80-40 అడుగుల లోతు 10 అడుగుల ఎత్తువరకు masonry parapet wall కట్టినారు. కొద్దిఖర్చులో నే step well చేసేదానికి సాధ్యమవుతుందని మనవి చేస్తున్నాను. ఇప్పుడు పల్లెల్లో Electricity చాలా తొందరగా యిస్తున్నారు. ఇటువంటి యీ rural area లో ప్రతిబావికి pump పెట్టడానికి 4.5 వేలు grants యిచ్చి యీ బాధలేకుండాచేస్తే బాగుంటుందని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

SRI A. YERUKU NAIDU :—అధ్యక్షా, ప్రజల ఆయువు క్షీణిస్తున్న యీ దినాలలో ప్రజారోగ్యరక్షణగురించి ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలు ఎన్నయినా ఉన్నాయనడానికి సందేహంలేదు. అయితే ప్రజారోగ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన యీ demand లో 69 లక్షల రూపాయలు ఆసుపత్రులకు dispensary లకు చూపించారు. ఇందులో rural dispensary లకు చాలా తక్కువ ఖర్చవుతుంది, పెద్ద ఆసుపత్రులకు హెచ్చు కర్చవుతున్నట్టుగా వారి ఉపన్యాసంలో తెలుస్తున్నది. పెద్ద ఆసుపత్రులలో bed strength increase చేసే అవసరం ఎందుకు వస్తుందంటే గ్రామాలలో అసలు వైద్యసౌకర్యం లేనందున నే. ఆ కారణంచేత గ్రామాలలో హెచ్చుగా వైద్యసౌకర్యం కలుగ జేసినట్లయితే పెద్ద ఆసుపత్రులలో bed streugth increase చేసే అవసరంలేదు, అని వేరే చెప్పనక్కరలేదు. ఉదాహరణకు సాలూరు తాలూకా విస్తీర్ణం 180 మైళ్లు ఉన్నప్పటికి, సుమారు 250 గ్రామాలున్నప్పటికీ, rural dispeusary లు జిల్లాబోర్డు క్రింద ఉన్నాయి, ఒక head quarters hospital సాలూరులో ఉన్నది. సాలూరులో యాస్ disease వచ్చినవారు తాలూకా కేంద్రానికి వస్తున్నారు. సరైన వైద్యసౌకర్యం లేకుండా తిరిగిపోతుంటారు. ప్రస్తుతం injection యిచ్చి tempo-rary relief యిస్తున్నారు గాని permanent cure లేదని చెబుతారు. salur తాలూకా head quarters కనీసం ప్రభుత్వం తీసుకొని ప్రజలకు ఉపయోగకరంగా మందులు supply చేయవలసినదని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. రెండోది Public Health Department చెప్పవలసినది ఏమిటంటే సాలూరుకు 1913 లో water-supply scheme తలపెట్టినారు. ప్రజలనుంచి ధనం సేకరించారు. దానికి infiltration well అనే stage కూడా అయిపోయి రెండోదశ ప్రారంభమైనది. అది గతసంవత్సరం budget లో సూచించినప్పటికీ యీ సంవత్సరం budget లో వున్నదో లేదో నిర్ధారణగా తెలియదు. అదికూడా ప్రభుత్వం తీసుకుంటారని అనుకున్నాను. fairs and festivals లో

సాలూరు దగ్గర శింబర అనే గ్రామంలో ఒక అమ్మవారి జాతరజరుగుతుంది. జిల్లాబోర్డువారు sanitary arrangements చేయవలసిఉంటుంది. District Health Officer వారు పంపించిన formal report పైన, ఈ సంవత్సరం చిత్రం జరిగింది. Health inspector గారు formal report పంపించిన నెల రోజులలో అటువంటి ఏర్పాట్లు చేయవలసిన జిల్లా health officer నెల రోజులలో రాలేదుకదా, ఏర్పాట్లుకు telegram యిస్తే recover ఎందుకు చేయకూడదని health inspector ను సంజాయిషీ అడగడంకంటె శోచనీయం మరొకటి లేదు. స్థానిక శాసనసభ్యుడనగు నేను సలహాయిచ్చినప్పుడు ఆయన అప్పుచేసి arrangements చేయించాడు. దానినంతా అతనినే భరించవలసినదని చెప్పడం విచారకరం. ఇదంతా విచారించి చర్య తీసుకోవాలని మనవి చేస్తూ విరమిస్తున్నాను.

Sri R.B. RAMAKRISHNA RAJU.—అధ్యక్షా, ఆరోగ్యశాఖామంత్రి గారు సంపూర్ణంగా ఆరోగ్యవంతులు కాకపోయినా చాలినంతవరకైనా ఆరోగ్య వంతులు అయి ఈ సభకు రావడము చాలా సంతోషమైనవిషయము. వారు సభలో ఉంటే సభాకార్యక్రమము అంతా హుషారుగావుంటుంది. బాణాలు, అస్త్రి శస్త్రిములు ఎగురుతూ ఉంటాయి. చాలా సంతోషముగా సభ జరుగుతూ ఉంటుంది. కాబట్టి వారు సంపూర్ణ ఆరోగ్యవంతులు అయి, త్వరలోనే ఈ సభకు రాగలుగుతారని నేను వారిని ఆశీర్వదిస్తున్నాను. మేము ఇద్దరమూ సమాన వయస్కులమని వారు అన్నారు. వారికీ నాకూ కొంచెముగా 10 యేండ్లుమాత్రమే తేడా. వారు బ్రాహ్మణులై యుండిరాకూడా నా ఆశీర్వాదమును భగవత్ ప్రార్థనగా భావించి వారు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా రాగలుగుతారని ప్రార్థిస్తున్నాను.

ఈ గ్రామాభివృద్ధిదృష్ట్యా నేను వారిని చాలా తీవ్రంగా విమర్శించవలయునని అనుకొన్నాను. వారు ఉపన్యాసములో ఎటువంటి తీవ్రమైన చర్చకు తావులేకుండా చేశారు. ఈ బడ్జటులో కేటాయించినదికాకుండా, medical, public health లపై, ఈ ప్లానులో 8 కోట్లవరకు మేము ఖర్చుచేయబోతున్నాము, అది అంతా రేపు చెబుతానని చెప్పారు. అది నాకు అర్థముకాలేదు. దీనిని వివరించాలని కోరుతున్నాను.

ఈ బడ్జటు ఉపన్యాసములో abstract Second Five Year Plan అని ఒకపుస్తకం ఇచ్చారు. అందులో medical కు 10 లక్షలు, Public health కు 78 లక్షలు, Revenue account క్రింద వేశారు. Capital Account క్రింద public health కు 40 లక్షలు వేశారు: అంతా కలిపి ఒకకోటి, 20 లక్షలవరకు

Sri R. B. Ramakrishna Raju] [22nd March 1956

ఉన్నది. ఈ 8 కోట్లు అనేది ఎట్లావస్తుందో అర్థంకావడములేదు. అయితే దీనికి ఏమి సమాధానముచెబుతారో నాకు తెలియదు. ఇక్కడ 19 కోట్ల రూపాయిలకు లెక్కవేశారు. ఈ 120 లక్షలు Medical, Public Health క్రింద వేసి ఉన్నారు. ఈ 8 కోట్లు ఎక్కడ నుంచి వస్తుందో నాకు అర్థము అగుటలేదు.

THE HON. SRI K. VENKATA RAO :—దీంట్లో రెండు భాగాలున్నాయి Waterworks మొదలయినవి, అప్పుచేసి కట్టినవి. capital account క్రిందకువస్తాయి. నిత్యనైమిత్యకాలలో మనం ఖర్చుపెట్టుకునేవి Revenue Account లో నుంచి spend చేయాలి. దీనిని మీయొక్క guidance కొఱకు విడదీసి చూపించాము

SRI R. B. RAMAKRISHNA RAJU :—ఈసంవత్సరము 145 health centres ఏర్పాటుచేస్తాము అనిచెప్పారు. అవి ఈ అయిదేండ్లకు అనుకుంటాను. ఈయేడు 20, 30 వరకు ఏర్పాటు చేస్తారని అనుకొంటున్నాను.

Grants to private institutions అని, వాటికి 66 వేలు ఇస్తున్నాము అన్నారు. అది ఏమిటో నాకు అర్థముకాలేదు. దీనిని వివరించాలని కోరుతున్నాను. Provincialise L.F. Dispensaries ను ఈసంవత్సరము 8 తీసుకుంటున్నారు. Health Centres, Rural dispensaries వీటన్నింటికికూడా ఈ సంవత్సరములో 8 కోట్లు ఖర్చుచేస్తాము అని చెప్పారు. అందుకు వారిని అభినందిస్తున్నాను.

గ్రామాలదృష్ట్యా, Medical కు గాని, public health కు గాని కావలసిన సౌకర్యములు అన్నీకూడా వారికి తెలుసు. వాటికిగాను ఈప్లానులో 11 కోట్ల రూపాయిలు ప్రత్యేకించారు. అందులో ప్రతిజిల్లాకు ఒక కోటి రూపాయిలు ఇస్తామని వారు చెప్పారు. అది వారితప్పు ఏమీలేదు పైవారు తగ్గించేశారు. ఆ లోటును ఏవిధంగా భర్తీచేయగలరో నేను వారికి చెప్పవలసిన అవసరములేదు. ఏవిధంగా అయినా దానిని భర్తీచేసి రాబోయే 5 సంవత్సరములలో, గ్రామాదులలో వైద్యసౌకర్యములుగాని, health centres కు గాని సహాయముచేయగలరని నేను భావిస్తున్నాను.

Public health కు మిసిలేనియస్ గ్రాంట్సుక్రింద 95 లక్షలు అన్నారు. అది ఏమిటో వివరించాలని కోరుతున్నాను.

National water supply, Sanitation schemes and other schemes కు గాను 55 లక్షలు కేటాయించారు. దీనివివరాలు ఏమిటో దానిని ఎట్లా ఖర్చుచేయబోతారో వివరించమని కోరుతున్నాను.

ఈ water supply schemeలు గ్రామాదులలో విరివిగా ప్రచారము అయ్యే ట్లుగా ఈ 55 లక్షలరూపాయలు ఖర్చు అయ్యేట్లుగా వారు ప్రయత్నించేస్తే అందరూ ఎంతో సంతోషిస్తారు. ఆ ప్రకారంగా చేయాలని కోరుతున్నాను. Capital గా ఈ సంవత్సరము 41 లక్షలు ఖర్చుపెడుతున్నారు. ఈ 41 లక్షలు ఒక్కగోస్తనా స్కీమే మ్రింగివేస్తుంది. అధనంలో కొంతభాగం మాకుకూడా అక్కడక్కడ కలుగచేస్తే బాగుంటుందని వారిని ప్రార్థిస్తున్నాను.

డాక్టరు మోడీగారి విషయం చెప్పారు. వారు చిత్తూరు జిల్లాకుకూడా వచ్చారు. అనేకమంది రోజూ వారిదగ్గరకుపోతే, చీటి వ్రాసి ఇచ్చి మరల మీకు తెలియజేస్తాము అప్పుడు రండి అని చెప్పారు. ఎవరికీ మరల చీటీరాలేదు. ఎవరికి కూడా మరల చికిత్సచేయలేదు. దానికి కారణము ఏమిటో మంత్రిగారు తెలియజేయాలి.

Urban water supply కి 2 కోట్లు కేటాయించారు. కాని rural water supply గురించి అంత ప్రోత్సాహకరంగా వారు చెప్పలేదు. ముఖ్యంగా గ్రామాలకు కావలసినది rural water supply scheme అని వారికి ప్రత్యేకంగా నేను చెప్పవలసిన అవసరము లేదు. దానికికూడా తగినంత ప్రోత్సాహము కల్పించ వలయునని కోరుతున్నాను ఇదివరకు ప్రశ్నల సమయంలో, పుత్తూరు పంచా యితీ water supply schemeను గురించి అర్జీపెట్టుకున్నట్లు అది ఏమి అయినదో మంత్రిగారిని అడిగితే, మాకు రాలేదన్నారు. నేను వారికి నంబర్లు, తేదీవేసి దాఖలాకూడా చూపించాను. దానిని డిపార్టుమెంటుకు పంపించి తెలుసుకుంటానని చెప్పారు. దీని విషయంకూడా ఏమి అయిందో తెలియజేయాలని ప్రార్థిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

SRI S. KASI REDDI :—అధ్యక్షా, రెండవ పంచవర్ష ప్రణాళికలో వైద్యమునకు చాలా తక్కువగా కేటాయించారు. దేశంలో ప్రజల ఆదాయము ఎక్కువ అయినప్పుడు జబ్బులుకూడా ఎక్కువ అవుతాయి. ఇదివరకు మాదిరిగా ప్రజలు, కషాయములు పుచ్చుకోనకుండా సూదిమందులకు ఎగబడుతున్నారు. గ్రామములలో వైద్య సౌకర్యములు చాలా తక్కువగా ఉన్నవి. గ్రామాలలో నాటు వైద్యులు చాలామంది బయలుదేరారు. ప్రజలు సూదిమందులు కావాలంటున్నారు. కాబట్టి, ఏదో సూదిమందు అనే పేరుతో ప్రజలదగ్గరనుంచి వీరు డబ్బు కాజేస్తు న్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలోకూడా లంచగొండితనం బాగా ఉన్నట్లు మంత్రి గారే ఒప్పుకున్నారు. దానిని అరికట్టే ఏర్పాట్లు జరగడములేదు. లంచగొండి

తనం నివారించి ప్రజలకు వైద్య సదుపాయములు కలుగజేయుటకు, ఆస్పత్రులలో fees ఇచ్చి మందులు ఇవ్వడం పద్ధతి పెడితే ఇది తగ్గుతుంది అంటున్నారు. అది సరియైన మార్గముకాదని నా అభిప్రాయము. 36 ఆస్పత్రులను provincialise చేస్తాము, అందులో ఈ సంవత్సరము 3 చేస్తాము అన్నారు. అని ఏవో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. ఈ పద్ధతిప్రకారం అన్నీ తీసుకునేందుకు 10 సంవత్సరములు పడుతుంది.

పొదిలి లోకల్ ఫండు ఆస్పత్రిలో 3 నెలలనుంచి డాక్టరులేడు. మంత్రిగారికి చెప్పడము జరిగింది. ఏటా దానిక్రింద 800 రూపాయలు మాత్రమే ఖర్చుపెడుతున్నారు. అక్కడ ప్రజలకు రంగునీళ్లుమాత్రమే దొరకుతున్నాయిగాని, సరియైన మందు దొరకడము లేదు. ఈ విషయం ప్రభుత్వంవారు ఆలోచించవలయునని కోరుతున్నాను.

Public health కు కూడా చాలా తక్కువ మొత్తమును కేటాయించారు. నేను ఒకగ్రామంలో నారికురుపులు ఎక్కువగా ఉన్నట్లు చూచాను. ఒకతను 2 వేళ్లకు రెండుకట్లు కట్టుకుంటే అది ఏమి అని అడిగాను. నారికురుపులు అన్నాడు. ఇంకొక అబ్బాయికి 15 నారికురుపులు ఉంటే కట్లుకట్టుటకు వీలులేకపోతే, పైనుంచి క్రిందవరకు ఒంటికి ఒక చీరె చుట్టారు. ఆగ్రామాలలో నీటివసతులు సరిగాలేవు. నీటివసతులకోసం అనేక సంవత్సరములనుంచి అర్జీలు పెట్టుకున్నాకూడా, చావులు త్రవ్వించుకోవడానికి ఇప్పటివరకు ప్రభుత్వం ఏ పథకంతయారు చేయలేదు. గ్రామాలప్రజల్లో ఈ నీటివసతిగురించి ఎక్కువగా ఆందోళనగా యున్నది. పల్లెలలోని హరిజనలు నీటిసౌకర్యములు కల్పించమని అనేకసంవత్సరములనుంచీ అర్జీలు పెట్టుకొన్నప్పటికీ ఇంతవరకు నీటివసతులు కల్పించబడలేదు. గ్రామాలలోనిప్రజలు చాలా ఆందోళన చెందుతున్నారు. తమ ప్రతినిధులు గ్రామములకు వెళ్లినపుడు అడుగుతున్నారు. గ్రామములలో national water supply and sanitation scheme కు గాను 50 లక్షలరూపాయలను ప్రభుత్వంవారు కేటాయించినారు. కాని ఇంతవరకు ఏమీ ఖర్చుపెట్టలేదు. కేంద్రప్రభుత్వం సగము గ్రాంటు ఇస్తుంది. మన రాష్ట్రప్రభుత్వం సగము ఇస్తుంది. కాని ఇంతవరకు ఏమీ అమలు జరుపకపోవుటవలన, ఆందోళన వచ్చినందువలన ఒక కమిటీనివేశారు. దీనినిమళ్లీ national extension scheme క్రింద చేయించాలంటున్నారు. దీనిని చేసేటప్పుడు ప్రజలు 50% వరకు contribution ఇవ్వాలంటున్నారు దీనిని ఆచరణలో పెట్టుట సాధ్యంకాదు. Protected water, ప్రతి ఇంటికీ పాయిఖానాలు

ఏర్పాటుచేయాలంటే ఒక్కొక్క గ్రామమునకు 55 వేలరూపాయలు అవుతుంది. దీనిలో సగం అంటే 25 వేలవరకు గ్రామములలోని ప్రజలు భరించవలసి వస్తుంది. గ్రామాలలోని ప్రజలు భరించుట కష్టము. అందులోనూ వెనుకబడిన జాతులవారికి చాలా కష్టము. ఇప్పుడు గ్రామములలోని ప్రజలకు protected water supply కన్నా త్రాగుటకు నీరు అవసరం. ఈ పద్ధతిలో చేసినట్లయితే త్రాగుటకు నీరు సప్లయి, ఇంటింటికీ పాయిఖానాదొడ్లు అనేవి అమలు జరుగవు. కొంత మందికి నివసించుటకు చిన్న గుడిసెలుకూడా ఉండవు. అటువంటివారికి చిన్న చిన్న ఇళ్లు కట్టించవలసియున్నది. అందువల్ల గ్రామానికంతకూ latrines మున్నగునవి ఏర్పాటుచేయడం అవసరం. వీటన్నింటిని దృష్టిలోపెట్టుకొని ప్రభుత్వం ఆలోచిస్తుందని ఆశిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

THE HON. SRI K. VENKATA RAO :—అధ్యక్షా! ఈ Demand మీద పలువురు సభ్యులు తమ సలహాలను తెలియజేశారు. 1, 2 విమర్శ లున్నప్పటికీ అవి సహృదయంతో చేయబడినవనే నేను అనుకొంటున్నాను. ఇప్పుడు విశ్వేశ్వర రావుగారు విశాఖపట్నంలోని కార్మికులనుగురించి ఎక్కువగా మాట్లాడినారు. హాస్పిటలులో పనిచేసేటటువంటివారు కార్మికులక్రింద వస్తారా ? ప్రభుత్వోద్యోగుల క్రిందకు వస్తారా అనేది కొంచెం వివాదాస్పద పరిస్థితులు ఏర్పడుటకు కారణమా తున్నది. ఈ సందర్భంలో ఆ సమస్యను ఆర్థికంగా పరిష్కరించేయాలనే ఉద్దేశ్యంతో మా department కు సంబంధించిన ఉద్యోగస్థులందరు 24 వ తేదీన రావలసినదని ఉత్తరములు వ్రాసినాను. వారంతా సమావేశం కాబోతున్నారు. ఈ ప్రధాన విషయమును గురించి ప్రభుత్వము చర్య తీసుకున్నట్లయితే మిగిలిన విషయములను గురించి అపోహపడుటకు తావులేకుండా పరిష్కరించుటకు వీలవుతుందని ఆశిస్తున్నాను. నేను ఇదివరకు కార్మికులకు రెండు విషయములు మనవి చేశాను. డబ్బు ఎక్కువగా ఖర్చుపెట్టి కార్మికుల జీతాలు పెంచాలంటే అది మాచేతిలోని పని కాదు. ఇప్పుడు ఒక central pay scale ను increase చేసినట్లయితే, ఇంకా దేశంలో ఉన్నటువంటి centres అన్నీ అడిగినట్లయితే ఈనాడు ఉన్నటువంటి పరిస్థితులనుబట్టి ప్రభుత్వమునకు భరించుకోగల శక్తిలేదనీ, అందుచేత ప్రస్తుతం దానిని విడిచిపెట్టి తరువాత దానినిగురించి ఆలోచించేందుకు వీలు కలుగజేయమని నేను చెప్పినాను. ఇప్పుడు Secretariat లో ఉన్నటువంటి బంట్రోతుకు 41-42 రూ॥లు జీతం వస్తున్నది. విశాఖపట్నం హాస్పిటలులో పనిచేసేవారికి 42 రూ॥లు వస్తున్నాయి. అక్కడ జీతములను ఎక్కువ చేసినట్లయితే ఈ శాఖలో ఉన్న ఇతర ఉద్యోగులకు ఎక్కువచేసే సామర్థ్యం ప్రభుత్వమునకు లేదు. కాని 42

Sri K. Venkata Rao] [22nd March 1956

రూ॥లు వారికి సరిపోతాయా అని ఆలోచిస్తే సరిపోవు అని తెలుస్తున్నది. ఆ 42 రూ॥లు మీద ఆధారపడి ఒక కుటుంబము బ్రతకాలంటే చాలా కష్టం. ఈ విషయం అందరికీ తెలిసినదే. కాని పుట్టుక బీదదేశంలో అగుటవలన ఆ పరిస్థితులను అనుసరించి ఏమి చేయవలసి ఉంటుందో తెలియకుండా ఉన్నది.

వారికి సెలవుకూడ ఇవ్వటంలేదని చెప్పారు. ఇదివరకు అట్లా జరిగిఉండవచ్చును. మేము ఈ మధ్య staff ను పెంచినాము. Staff ను ఎక్కువ చేయుటవలన ఒక్కొక్కనికి వారం రోజులకు, 10 రోజులకు ఒకరోజు శెలవు వచ్చేటటువంటి ఏర్పాటు జరిగినది. ఇది ఈమధ్య క్రొత్తగాజరిగినదని విశ్వేశ్వర రావుగారికి మనవిచేస్తున్నాను. యూనియన్‌వారు ఇచ్చినటువంటి demands అన్నీ విచారణలో ఉన్నాయి దీనినిగురించి ఒక రిపోర్టు రావలసియున్నది. దానికి తగినటువంటి నిర్ణయం త్వరలో జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఇప్పుడు hospitals లో క్రమశిక్షణ తక్కువగాయున్నది. ఈ క్రమశిక్షణ లేని లోపం సర్దుబాటు అయినట్లయితే మిగిలినవన్నీ సర్దుబాటు అవుతాయి. ఎవరో అధికారులు వాతో చెప్పినటువంటి విషయములన్నీ ఆధారంగా తీసుకొని నేను చెప్పడం లేదు.

మధ్య మధ్య నాకు హాస్పిటలులో ఉండే అవసరం ఏర్పడుతున్నందువలన నేను అక్కడ ఉన్నటువంటి patients ను రహస్యంగా అడిగితెలుసుకొన్నాను. పెద్దపెద్దవారు, దీనినిగురించి అబద్ధంచెప్పవలసిన అవసరంలేనివారు కూడా దీనినిగురించి కొంత విమర్శనాపూర్వకంగా మాట్లాడినారు. నేను వారిపేర్లను చెప్పదలచుకోలేదు. ఇప్పుడు మిత్రులు చెప్పినట్లుగా కొంతమందిని punishment చేసినమాట నిజమే. కాని ఆ punishment ను వారు union officers అని ఇవ్వలేదు. Union office కింద punishment ఇచ్చినపుడు నేను అడ్డుపడి వారిని transfer అయినపుడు తిరిగి పంపించినాను. యూనియన్ అనేపేరుతో punishment ఇవ్వడానికి నేను అంగీకరించను. కాని union officers అనే కారణంచేత వారిలో క్రమశిక్షణ లేదని చెప్పడానికి వీలులేదు. ఇప్పుడు నేను వారికి చెప్పిన విషయములను గురించి చెప్పటకు అభ్యంతరంలేదు

దానినిగురించి ఈమధ్య ఆలోచిస్తున్నాను కనుక తెలుసును. కాని ఇప్పుడు సభలో చెప్పినట్లయితే వారు appeal చేసుకుందుకు హక్కుఉన్నది. D. M. S. గారికి, నాకు అప్పుడే కొంతమంది appeal చేసినారు. నేను ఇక్కడ ఒక అభిప్రాయము వ్యక్తపరచడంవలన వారి case prejudice అవుతుందేమో ననే భయంచేత individual cases మాత్రం నేను ఇక్కడ deal చేయడంలేదు. మన

స్నేహితులు ఎవరైనా ఆవిషయమునకు సంబంధించి చెబుతున్నప్పుడు తప్పకుండా దానికి తగినటువంటి కృషిచేయడానికి నేను సంసిద్ధుడనేనని మనవిచేయుచున్నాను. ఇంక మిగిలిన list అంతా - బందరు హాస్పిటలు, విజయవాడ మొదలైనవి. వారి constituency లో ఉన్నవాటిని, ప్రక్కన ఉన్నవాటిని గురించి కూడ వారు ప్రత్యేకంగా మనవిచేశారు.

Individual cases ను గురించి నేను ఎన్ని చెప్పగలను ? ఏదో ఫలానా స్కీముక్రింద, ఈ సంవత్సరం కేటాయించిన సొమ్మునుబట్టి అన్నివిధములా అభివృద్ధిలోనికి తీసుకొనివచ్చే ప్రయత్నం మాత్రం చేస్తున్నామని చెప్పగలను. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో 40 లక్షల రూపాయిలు కేటాయించినామని, అభివృద్ధిచేయవలసినవాటిలో బందరు హాస్పిటల్ కూడ ఉన్నదని మొట్టమొదటనే మనవి చేసియున్నాను. ఈ విషయమును అందరూ గుర్తించే ఉంటారు. విజయవాడలో మేము ఏవో అడ్డంకులు కల్పిస్తున్నామన్నారు. 1951 వ సంవత్సరములో మద్రాసు రాష్ట్రమునకు నేను Public Health Minister గా నున్నప్పుడు ఈ question ను take up చేశాను. ముందుగా ఇన్నివేలు ఇస్తామని వ్రాసిఇవ్వడం, తరువాత మేము ఇవ్వలేమని చెప్పి గోలపెడుతూ ప్రభుత్వంమీద నెపంవేస్తే ఏమిలాభం ? అయినప్పటికీ ప్రజలంతా తమ బాధ్యతను గుర్తించి అప్పుడే 1,20 వేల రూపాయలు జమకట్టి మిగిలినది త్వరలో పూర్తిచేస్తామని నచ్చచెప్పడంవలన Department లో కొన్ని objections ఉన్నప్పటికీకూడ ఈ Hospital కు Administrative Sanction ఇచ్చాము. ఇది చాలా సంతోషించతగ్గ విషయం. దానికి రేపు 28 వ తేదీన శంకు స్థాపన మహోత్సవం నేనే చేయబోతున్నాను. విశ్వేశ్వరరావు గారిని అక్కడకు రమ్మని నేను ఆహ్వానిస్తున్నాను. రూరల్ డిస్పెన్సరీలు కొన్ని జిల్లా బోర్డుల ఆధ్వర్యం క్రింద ఉన్నాయి. ఈ నాడు జిల్లా బోర్డులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నాయన్న సంగతి అందరికీ తెలుసు.

అసలు ఈ స్కీమును వదలిపెట్టి ఏదైనా క్రొత్త పద్ధతి స్కీమును మనం పెట్టుకోవాలి అనేటటువంటి విషయం నాకు అర్థం కావడం లేదు. కాని ఇప్పుడున్నటువంటి సిద్ధాంతం ప్రకారం చెప్పినాను. దేశం మొత్తంమీద L.M.P. లు 2 వేలమంది ఉన్నారు. ఈ L.M.P. ల training ను తీసివేసి ఇప్పటికి 10, 15 సంవత్సరములయినది. క్రొత్తవారు రావడం లేదు. మనం క్రొత్తవారిని వేయడానికి వీలులేదు. మద్రాసులోను, ఇక్కడా కూడా L. M. P. ల training లేదు. ఇండియాలో రెండు చోట్ల మాత్రం ఉన్నది. ఆ రెండు చోట్లకూడ ఈ

పద్ధతి తీసివేయాలని All India Medical Council వారు, India Health Department వారు press చేస్తున్నారు.

SRI R. B. RAMAKRISHNA RAJU :—M.B.B.S. వారు గ్రామాలకు పోవడానికి ఇష్టపడుటలేదు కాబట్టి ఈ L. M. P. course ను మరల అమలులోకి తెస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO :—L.M.P. course ను నేను పెట్టడానికి అధికారం లేకుండా చేస్తోంది కేంద్ర ప్రభుత్వం. వారిని recognise చేయకపోతే మేము ఉద్యోగం ఇవ్వడానికి వీలులేకుండా ఉన్నది. అందుచేతనే కర్నూలులో ఇంకొక కాలేజీ పెట్టాలని, ఎక్కువ మందిని తీసుకురావాలనే యత్నములన్నీ జరుగుటకు ప్రత్యేకమయిన కారణం ఉన్నది. Unqualified Medical Practitioners ఉండకూడదు. దాని విషయమై ఒక ప్రత్యేకమయిన సమస్యఉన్నది. దానిని గురించి ఆలోచిస్తున్నాము. రూరల్ డిస్పెన్సరీలను అట్టే పెట్టదలచుకొన్నట్లయితే ఏ విధంగా అట్టే పెట్టాలి ? లేకపోతే New Programme of Starting National Health Centres, ద్వారా ఈ problem ఎంతవరకు పరిష్కారం చేయవలసియున్నదనే విషయమును మేము చర్చించి స్థిరపరుద్దామని, ఆ రకంగానే జరుగుతుందని మనవి చేస్తున్నాను.

చిన్నా సాహెబ్ గారు పార్వతీపురం water works గురించి చెప్పారు. ఇంతవరకు investigation ఆలస్యమైపోయింది. నేను వచ్చినతరువాత investigation చేసి ఇంజనీర్లను పెట్టిపూర్తిచేస్తున్నామని మనవిచేస్తున్నాను. Facilities in agency areas గురించిగూడా వారు చెప్పారు. ముఖ్యంగా అక్కడ anti-yaws campaign తాత్కాలికమనికూడా చెప్పారు. ఇప్పుడు దీనికి ప్రపంచంలో క్రొత్తగా వైద్యం కనిపెట్టారు. ఇన్నాళ్ళనుంచి దీనికి వైద్యమేలేదు. ఇప్పటి వైద్య విధానం ప్రకారం అది తగ్గుతుంది. దానికోసం రెండో పంచవర్ష ప్రణాళికలో separate units పెట్టారు. Yaws అనే జబ్బును నివారణచేసే టటువంటి యత్నం ఇప్పటికప్పుడే భద్రాచలము ప్రాంతాలలో కోయజాతులున్నచోట్ల మొదలు పెట్టాము ఇంకా ఇతరచోట్లకూడా పెట్టే ఏర్పాట్లు జరుగుతున్నాయి. బ్రహ్మయ్యగారు మామూలుగా వారి సహజ ధోరణిలో అనేక విషయాలు మనవిచేశారు. మిగిలిన ఉపన్యాసాని కంతకు అప్పుడప్పుడే జవాబులు చెప్పాముగాని ముఖ్యమైనటువంటి విషయాన్ని గురించి ఇప్పుడు చెబుతాను. ఏలూరు hospitals లో 95 beds ఉంటేవి 150 వరకు పెంచ

బడ్డాయి. అది వారే వప్పుకున్నారు Magic లాగా ఒక్కమాటే 300 beds కావాలంటే సాధ్యమయ్యే విషయంకాదు. రాష్ట్రం మొత్తంమీద కలిసి 375 beds ఎక్కువ అయ్యాయి ఈనాడు ఈ 375 లో 55 ఒక్క ఏలూరుకే వెళ్లినాయి. ఇక రెండు పెద్ద teaching hospitals ఉన్నాయి. పల్లెటూళ్లలో hospitals ఉన్నాయి. చాలామంది క్రొత్తగా wards కట్టిస్తున్నారు. Local development works లోకూడా చాలచోట్ల అభివృద్ధికరమైన సూచనలు రావడం సంతోషకరమైన విషయం. వీటన్నిటిని మనం provide చేసుకొంటున్నాము. అభివృద్ధి అనేది క్రమానుగతంగా అవుతుందిగాని గారడిమాదిరిగా బుట్టలోంచి తీసివేయాలంటే వీలుకానటువంటి విషయం. ఏలూరులో drainage Scheme గురించి కూడా వారు తెలియజేశారు, వారికి 4% tax వేశామని చెప్తుతూ పంపిన ఉత్తర్వులో రెండు భాగాలుంటే ఒక భాగానికే జవాబుచెప్పారు. 2½% sewage tax కు వేశామనికూడా చెప్పారు. 2½%కు ఒప్పుకొని 2 రోజులలో ఉత్తరం వ్రాస్తామనికూడా Chairman గారు నిన్నరాత్రి రైలులో చెప్పారు. ఆ ఉత్తరానికి జవాబురాగానే వారు నన్ను మళ్ళీ foundation stone కు ఆహ్వానించేటటువంటి పరిస్థితులు ఏర్పడతాయని అనుకొంటున్నాను. వారు ద్వారకా తిరుమలగురించికూడా చెప్పారు. National water and clarification scheme అనేది individual case కాదు. ఒకొక్క ఊళ్లో ఒకొక్కటి చేయడంవల్ల అభివృద్ధి నిరోధకం అవుతుందని ఒకొక్క తాలూకాకు పుచ్చుకొని గట్టిగా చేద్దామనే ఉద్దేశ్యంతో Government of India వారు తయారు చేసిన scheme ఇది. ఈ scheme ప్రకారం ఇప్పుడు 4 తాలూకాలలో పని మొదలుపెట్టబోతున్నారు. (Interruption) ఊళ్లు ఎక్కువ ఉంటాయి. కొన్ని చోట్ల 100 ఊళ్లు ఉంటే తాలూకా కూడా లేకుండాపోవచ్చు. Up lands ఊళ్లలో జనాభా తక్కువ ఉండటంవల్ల ఊళ్ళ సంఖ్య ఎక్కువఉండవచ్చు కొన్నిచోట్ల 66 వేల జనాభా ఉన్నప్పటికి ఫిర్కాకూడాలేదు. అమలాపురం ఫిర్కా తీసుకొంటే 140 వేలు జనాభా ఉన్నది. ఎన్ని N.E.S. Blocks పెట్టాలి? Difficulties చాల ఉన్నాయి. Practicalగా మనం solve చేసుకోవలసి ఉంది.

డాక్టరు రంగయ్యగారు 13½ లక్షల రూపాయలు medical క్రింద, 40 లక్షలు Public Health క్రింద ఈ సంవత్సరం క్రొత్తగా ఖర్చు పెడుతున్నారని చెప్పారు. ప్రస్తుత పరిస్థితులలో ఈ మాత్రం తీసుకురావడానికి గోపాలరెడ్డి గారికి చాల కష్టమైపోయింది. Medical Colleges గురించి చెప్పి Socialist medicine గురించి కూడా కొందరు చెప్పారు. అది తథ్యమైన విషయం.

socialistic Pattern of society లో socialist medicine ఉండవలసినదే. దానికి తగిన చర్యలు జరుగుతున్నాయి. రెండో పంచవర్ష ప్రణాళికలో మనం అనుకొన్న ప్రకారం ముందుకు పోలేకపోయినా ఇంకో పంచవర్ష ప్రణాళికలోనైనా ఈ భాగం చాలముందుకు వెడుతుందని నేను అనుకుంటున్నాను. Leprosy centres రెండున్నాయి. అవి సరిపోవని అన్నారు. అందుచేత రెండో పంచవర్ష ప్రణాళికలో ఇంకొక 5 centres పెట్టడానికి నిర్ణయించాము. రామిరెడ్డిగారు ex-compounders గురించి చెప్పారు. వారితో నేను ముందుగానే ఏకీభవించాను. అయితే ఈ injection ఇవ్వడం అనేదంతాకూడ ఆయన పురోహితుడి నెత్తిమీద పెట్టాడు.

"రాజా రాష్ట్రకృతం పాపం, రాజా పాప పురోహితః" అన్నారు. అందుచేత ఏదివచ్చిన పురోహితుడు మీద కొట్టుకు పోవాలి. అందుచేత ఈ రకం దానిని అరికట్టడం మన ధర్మము.

Medical vans గురించి కొందరు చెప్పారు. ఇప్పటికే 2 medical vans పెట్టాము. వాటిని కట్టడానికి 50 వేలు, maintain చేయడానికి 50 వేలు అవుతుంది అంతకంటె 2 hospitals పెట్టుకోవడం సుఖంగా కన్పిస్తోంది. Maintenance charges, recurring charges ఎక్కువ అవడంవల్ల వాటిని గురించి ఆలోచించవలసి ఉన్నది. వెంకయ్యగారు ఆయుర్వేదాన్ని గురించి ప్రత్యేకంగా చెప్పారు. Anthony Reddi గారు family planning గురించి మాట్లాడినారు. ఇది ఈ Minister గారితో చెప్పవలసిన subject కాదు. ఆయన చెప్పిన దానితో నేను ఏకీభవించలేకపోయినా ప్రకృతి స్వరూపంలో ఈయనతోపాటు అంగీకరించడంజరిగింది. Family planning అనేది country's interest లో అవసరం వస్తుంది. ఎందువల్లనంటే enormous growth of population, progress తినేస్తుంది. ఈ ఏడు మనపంట 11% అని target పెట్టుకొంటే 15% పంటపండినా population increase అవుతూ ఉండడంవల్ల వచ్చిన increase అంతాకూడా అందులో పోతుంది. అందువల్ల దీనిని గురించి ఆలోచించాలి. ఇప్పుడు ఇంగ్లీషు పద్ధతిలో వైద్యం నడుస్తోంది. Gandhiji, the Last Phase అనే పుస్తకాన్ని గాంధీగారి Private Secretary ప్యారేలాల్ ఫిబ్రవరి 13 వ తేదీన publish చేయించారు. అందులో 40 పేజీలు బ్రహ్మచర్యం మీద ఉన్నది. Anthony Reddi గారు దానిని చదువుకొని ఆ పద్ధతి అవలంబించినా నాకేమీ అభ్యంతరంలేదు. ఏ విధంగా కూడా population fall అవడంలేదు, పెరుగుతూనేవుంది. ఇదివరకు death rate 35 వరకు, birth

rate 25 వరకు ఉండేది ఇప్పుడు death rate 17-18 వరకు fall అయిపోయింది. కాని birth rate మాత్రం increase అవుతూనే ఉంది. అయితే మన దేశం cannon fodder క్రింద ఉండాలనుకున్నట్లయితే అది వేరే సంగతి. మనం అట్లా ఉండదలచుకోలేదు. మనం జనసంపదను ఉత్పత్తికి వినియోగించదలచుకొన్నాం గాని, పరిహారలకోసం వినియోగించదలచుకోలేదు. కనుక దానిని గురించి ఇంకా deep-గా ఆలోచించవలసి ఉన్నది. రహిమ్‌తుల్లాగారు. D. M. O's Training గురించి చెప్పారు. ఇప్పుడు క్రొత్త వైద్యంవచ్చింది. అందుచేత ఏప్పుడో 20 ఏండ్లక్రింద చదువుకున్నవారంతా 2,3 నెలలు వెళ్ళి నేర్చుకవస్తే ఆధునిక పద్ధతులను తెలుసుకోగలుగుతారనే ఈ system పెట్టినది. కడపలోనివారు వెళ్లినమాటనిజమే. అక్కడపని జరగడంలేదని substitutes ను కూడా ప్రభుత్వం appoint చేస్తున్నది. ఎరుకునాయుడుగారు yaws గురించి చెప్పారు. దానికి మొదటే జవాబుచెప్పాను. తాలూకాకు 4 rural dispensaries చాలవు. కనుక N. E. S. Blocks తోపాటు Public health centres ను increase చేస్తే వారికికూడా లాభిస్తుందని అనుకుంటున్నాను. సాలూరు urban water supply scheme ఒకటి నడుస్తున్నది. కాశీశ్వరరావుగారు మొదలైన వారంతా దానినిగురించి వారి కమిటి రిపోర్టును పంపించారు. చాలరోజులక్రితం దానిప్రకారం ఆ వరుసలోనే ఆ పని చేసుకు వస్తున్నాము. రామకృష్ణరాజుగారు private institutions పెట్టమని సలహా చెప్పారు. తరువాత National Water Supply Scheme గురించికూడా చెప్పారు. Rural areas లో జిల్లాకు ఒక centre ను tackle చేయాలనే ప్రయత్నం చేస్తున్నాం. పుత్తూరు water-supply గురించి చెప్పారు. Collector దగ్గరనుంచి report రావడం ఆలస్యమైనది. అది రాగానే దానిని గురించి చర్య తీసుకొంటాము. కాశిరెడ్డిగారు 8 కోట్లు రెండో పంచవర్షప్రణాళికలో తక్కువ అని చెప్పారు, నిజమే మన health scheme కు ఇంకా ఎక్కువకోట్లు వేసుకొనవలసిన అవసరం ఉన్నది. కాని మనయొక్క సామర్థ్యాన్నిబట్టి సరిపోయినట్లు వేసుకోవలసిన అవసరంఉన్నది. 19 కోట్ల రూపాయలకు క్రొత్త taxation వేసుకోగలిగితే ఈ scheme అయినా అమలులోకి వస్తుంది. ఇప్పటి పరిస్థితులలో మనం అనుకొన్నదాన్నికంటె ఎక్కువ income వస్తే మనం వీటన్నిటిని Increase చేసుకోనేందుకు ఏవిధమైన అభ్యంతరంఉండదు. 8 కోట్లు ఖర్చుపెట్టడం మన ధర్మముఅయినా అంతవరకు మనం వెళ్లగలిగినట్లయితే గత, 25.30 సంవత్సరాలలో చెయ్యలేనంత పనిని ఇప్పుడు చేశారన్నమాట. ఏడాదికి 2 కోట్లచొప్పున 5 ఏండ్లలో

Sri K. Venkata Rao] [22nd March 1956

10, 12 కోట్ల ఆదాయంవస్తుంది. ఇవికాక village schemes ఉన్నాయి. N.E.S Blocks, development blocks ఉన్నవి. ప్రజాసహాకారం ఉన్నది. ఈ 8 కోట్లు కలిపితే దాదాపు 20 కోట్ల రూపాయలదాకా ఖర్చుఉంటుంది.

మనకుఉన్న బీదతనాన్నిబట్టి అంతకంటే మనము ముందుకు పోవడానికి వీలుండదని చెప్పుతున్నాను. కాశిరెడ్డిగారు, ఈ సంవత్సరం కేటాయించిన మొత్తము తక్కువగాఉన్నది, one-fifth లేదని చెప్పారు. నిజమే, ప్రథమ పంచవర్ష ప్రణాళికయొక్క కడపటి సంవత్సరములో ఎంత expenditure ఉండి నదో, దానికిసరిగా, ఈ రెండవపంచవర్ష ప్రణాళికలో మొదటి సంవత్సరముయొక్క expenditure restrict చేసుకొమ్మని Planning Commission వారు instructions ఇచ్చారు. దాన్ని adjust చేయడంలో ఈ ఏడు తక్కువగా కనిపిస్తున్నది. కాని, tempo increase చేసి, రెండవయేడు కొంచెము ఎక్కువ మూడవయేడు ఇంకా కొంచెము ఎక్కువ నాల్గవయేడు highest, అయిదవయేడు smallest అయ్యేటటువంటి scheme ఒకటి ఉన్నది. దాని ప్రకారము ఈ allocation చేయబడింది. తరువాత డాక్టర్లులేరని చెప్పారు. నిజమే, నేను మొదటలోనే చెప్పాను. ఈ రోజుకుకాదు, ఇంకా ఎన్నేళ్ళకు వస్తారో మనకు కావలసినంతమంది డాక్టర్లు! ముఖ్యంగా చాలాచోట్ల lady doctors లేకుండా ప్రజలు పడుతున్నబాధ దైవానికి తెలియాలి. ఎన్నో dispensaries ఉన్నాయి. కాని lady doctor లేదు. వెళ్ళినచోటల్లా దీన్నిగురించి ఒక petition ఇస్తారు. నాకు ఇచ్చే ప్రతి అయిదుపిటీషన్లలో, మూడు petitions మాకు maternity centre పెట్టమని ఉంటుంటాయి. అందువల్ల దీనికి demand చాలా హెచ్చుగా ఉన్నది. దీనికి తగినటువంటి చర్యతీసుకొంటున్నామని మనవిచేస్తున్నాను.

తరువాత, ఆయుర్వేదము, యునాని గురించి చెప్పాను. వాటికి సంబంధించిన బిల్లు draft stage లో ఉన్నది. అది తయారుకాగానే ప్రచురింపబడుతుంది. అది బహుశ వచ్చే sitting లో ఈ House లో ప్రవేశపెట్టబడుతుందనుకొంటాను. అది non-controversial బిల్లు కాబట్టి, ఈ సభలో అది త్వరగానే approve అవుతుందని ఆశిస్తున్నాను. ఈ ఆయుర్వేదం విషయంలో చాలాకోర్కెలు ఉన్నాయి. Ayurvedic Committee Report లో వారియొక్క estimate ప్రకారం, 68 లక్షలు అవుతుంది మా estimate ప్రకారం కోటిపైచిలుకు అవుతుంది. అంత దీనికి మేము spare చేసేస్థితిలో లేము. ఇప్పుడు plan లో చూపబడినటువంటి లక్షరూపాయలు ayurvedic research కోసం ప్రత్యేకంగా

చేసినటువంటిది. ఇది Annual budget లో వస్తుంది. ఆ కమిటీవారు చెప్పినటువంటి సలహాలు అమలులో పెట్టడానికి, దానికి కావలసిన హక్కులు ప్రభుత్వానికి కలుగజేయడానికి, ఆయుర్వేదం, యునాని, హోమియోపతి ప్రభుత్వము అంగీకరించిన వైద్యసిద్ధాంతాల క్రింద ఏర్పాటుచేయడానికి, non-quack doctors ను register లో తయారుచేయడానికి తగిన ఏర్పాట్లు ఈ బిల్లులో ఉంటాయి. వాటన్నింటినీ క్రమేణా చేసుకోవలసియుంటుంది. Ayurvedic మొదలగు medicines మీద నాకు అభిమానం ఉన్నది. వాటిని ప్రోత్సహించడం విషయంలో నాకు ఏవిధమైన భేదాభిప్రాయాలు లేవు. తరువాత ఏలూరులో administration of the headquarters hospital మీద ఏమైనా complaints వచ్చినాయా అని అడుగుతూ రాజేశ్వరరావుగారు ఒక chit పంపించారు. నేను చూచినంతవరకు, ఇదివరకు ఏమి complaints రాలేదు ఏమైనా ఉంటే విచారిస్తాను. నాదగ్గర ఇప్పుడు pending లో ఉన్నదల్లా గుంటూరు General Hospital మీద వున్నటువంటిదే. దానిమీద చర్య తీసుకొంటున్నాము. చర్య పూర్తి అయిన తరువాత సభ్యులు ఎవరైనా అడిగితే చెప్పుతాను. ఇంకా ఎక్కడైనా, ఏదైనా complaints, అక్రమాలు వున్నట్లయితే నాదృష్టికి తీసుకురావలసిందని నేను ఇందాకనే చెప్పాను. ఇదివరకు అప్పుడే ఒక కేసులో ఒకరికి dismiss కూడ అయింది. ఇంకా కొన్ని dismissals అవడానికి సిద్ధంగా వున్నాయి. ఈ విషయంలో నా విధ్యుక్తధర్మాన్ని నిర్వర్తించుటయందు నేను జంకేరకంకాదు. అయితే ఒక్కసంగతి అందరికి తెలుసు. డాక్టర్లను dismiss చేసినా, private practice పెట్టుకోవచ్చునని మిగిలినవారు అంత discipline చూపెట్టరు. ఈ department లో ఉన్న లోపమది. అయినప్పటికిని ఈ clinics వగైరాల విషయంలో కొత్త systems పెట్టి official corruption వీలైనంతవరకు తొలగించడానికి పూర్తిగా కృషిచేస్తున్నామని మనవి చేస్తున్నాను.

Scavengers జీతాల విషయమేదో అడుగుతున్నారు. మునిసిపాలిటీవారు ఇవ్వదలచుకొంటే మేము అడ్డురాము. పంచాయితీ వాళ్లయినాసరే, వాళ్లదగ్గర డబ్బు ఉండి ఇస్తామంటే మాఅడ్డు వుండదు. ఎప్పుడైనా దుర్వినియోగానికి అడ్డు వుంటుందిగాని, సద్వినియోగానికి అడ్డురాదు.

THE HON. SRI A. B. NAGESWARA RAO:—వారియొక్క ఆదాయాన్నిబట్టికూడ ఉంటుంది. ఆదాయానికి మించి ఖర్చు వుంటే ఒప్పుకోరు.

SRI. S. NARAYANAPPA :—Homoeopathy గురించి ప్రభుత్వము యొక్క విధానమేమిటో చెప్తారా?

THE HON. SRI K. VENKATA RAO:—అవన్నీ ఆ బిల్లులోనే వస్తాయి. ఇప్పుడు రెండు bills పెట్టాలా, ఒకే bill పెట్టాలా అనేది ఆలోచిస్తున్నాము. Bill for Indigenous Medicine అని draft చేశాము. దీంట్లో homoeopathy వస్తుందో రాదో అనుమానం కలుగుతున్నది. అది విచారణ చేస్తున్నారు. ఈ మూడున్నూ సమానప్రేమతో చూస్తాము. దాంట్లో ఏవిధమైన తేడా రాదు. Homeopathy ని ప్రోత్సహించడంకోసం Government of India వారు కొంత డబ్బు ప్రత్యేకించినారని ఇదివరకే చెప్పాను. గుడివాడలో ఉన్నటువంటి homeopathy college ను upgrade చేయడానికి దాంట్లోనుంచి కొంత grant ఇవ్వవలసిందిగా ఈ ప్రభుత్వము ఇదివరకే సిఫార్సుచేసి పంపింది. తరువాత naturopathy మీద ఒక question వేశారు. దాన్ని అంగీకరించినారా లేదా అనేది ఇంకా నిర్ణయం కాలేదు.

తరువాత water works అంతకు ఒక scheme ఉన్నది. ఈవిషయంలో ప్రభుత్వము ఒక విధానాన్ని అనుసరిస్తున్నది. కొన్ని ఖర్చులు తగ్గించుకొని దానిమీద తీసుకొన్న అప్పును తీర్చేటటువంటి ఆదాయాన్ని కల్పించుకొనే పరిస్థితులు ఏర్పడిన చోట్లల్లా, దీనికి అప్పు ఇస్తున్నాము. ఇప్పుడు వీటికి grants ఇవ్వడంలేదు, అప్పులే ఇస్తున్నాము.

కనుక, cut motion పెట్టిన మిత్రులందరు వాటిని withdraw చేసుకొని ఈ Demands ను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

DEMAND XVI—MEDICAL II

MR. SPEAKER :—I will first take up Demand XVI.

SRI R. B. RAMAKRISHNARAJU : Sir-I beg leave of the House to withdraw the cut motion (No. 518) move dby me.

The cut motion was, by leave of the House, withdrawn.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Sir, I beg leave of the House to withdraw the cut motion (No. 522) moved by me.

The cut motion was, by leave of the House, withdrawn

MR. SPEAKER :—I am now putting cut motion (No. 525) of Sri M. Nagi Reddi to the vote of the House

The question is—

To reduce the allotment of Rs. 1,08,57,500 for Medical by Rs, 100.

(ప్రజానీకానికి కనీసవైద్య సదుపాయములు కూడా ప్రభుత్వము చేయ నిరాకరిస్తున్నందుకు.)

The motion was lost.

MR. SPEAKER :—I am now putting the cut motion (No. 532) of Sri M. Nagi Reddi to the vote of the House.

The question is—

To reduce the allotment of Rs. 1,08,57,500 for Medical by Rs. 100.

(పేదలకు ఆస్పత్రులలో వసతి దొరకునట్లు చేయనందుకు - అవినీతిని అరికట్టనందుకు.)

The motion was lost.

SRI S. RANGANATHA MUDALIAR :—Sir, I beg leave of the House to withdraw the cut motion (No. 535) moved by me.

The cut motion was, by leave of the House, withdrawn.

MR. SPEAKER :—I am now putting the cut motion (No. 536) of Sri M. Nagi Reddi to the vote of the House.

The question is—

To reduce the allotment of Rs. 1,08,57,500 for Medical by Rs. 100.

(అంటువ్యాధియగు కుష్ఠురోగులకు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రులకు లోకల్ ఫండు డిస్పెన్సరీలకు యింజక్షన్‌లు, మందులు సప్లయిచేయుటకు ప్రభుత్వం పూనుకోనందుకు.)

The motion was lost.

MR SPEAKER .—I am now putting cut motion (No. 539) of Sri S. Vemayya to the vote of the House.

The question is—

> To reduce the allotment of Rs. 1,08,57,500 for Demand XVI Medical by Rs 100.
>
> [For the failure of the Government to accord grants to keep adequate medicine in the Local Fund Hospitals in the State as the most of the Hospitals are without medicines.]

The motion was lost.

SRI M. SATYANARAYANA RAJU .—Sir, I beg leave of the House to withdraw cut motion (No 542) moved by me

SRI A YERUKU NAIDU —Sir, I beg leave of the House to withdraw the cut motions (543 and 544) moved by me

The cut motions (542, 543 & 544) were, by leave of the House, withdrawn.

MR. SPEAKER —I will now put the main Demand to the vote of the House.

The question is—

> "That the Government be granted a sum not exceeding Rs 1,08,57,500 under Demand XVI—Medical."

The motion was carried and the Grant was made.

DEMAND XVII—PUBLIC HEALTH.

MR SPEAKER :—I am now putting the cut motion (No 555) of Sri Vavilala Gopalakrishnayya to Public Health Demand to the vote of the House.

The question is—

> To reduce the allotment of Rs. 95,01,300 for Public Health by Rs. 100.
>
> [పంచాయితీలు తాహతు ఉన్నపుడు తమ పాకీవారికి అదనంగా అలవెన్సు యిచ్చుటకు అనుమతించవలసినదిగా కోరుతూ.].

The motion was lost.

MR. SPEAKER :—I am now putting the cut motions (Nos. 558 and 559) of Sri Pillalamarri Venkateswarlu to the vote of the House.

The question is—

To reduce the allotment of Rs. 95,01,300 for Public Health by Rs 100.

[To discuss the failure of the Government to make adequate provision for the Maternity and Child Welfare Centres in Backward areas.]

The motion was lost.

The question is .

To reduce the allotment of Rs. 95,01,300 for Public Health by Rs. 100.

[To discuss the failure of Government to make adequate provision for the supply of water schemes in important Municipalities]

The motion was lost.

SRI P. N. APPA RAO :—Sir, I beg leave of the House of withdraw the cut motion (No. 567) moved by me.

The cut motion was, by leave of the House, withdrawn.

MR. SPEAKER :—I will now put the main Demand to the vote of the House.

The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 95,01,300 under Demand XVII—Public Health."

The motion was carried and the Grant was made.

DEMAND XXXV—CAPITAL OUTLAY ON IMPROVEMENT OF PUBLIC HEALTH.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Sir, I beg leave of the House to withdraw the cut motion (No. 573) moved by me to Demand XXXV.

The cut motion was, by leave of the House, withdrawn.

MR. SPEAKER :—I will now put the main Demand to the vote of the House.

The question is :—

"That the Government be granted a sum not exceeding Rs. 41,03,900 under Demand XXXV—Capital Outlay on Improvement of Public Health."

The motion was carried and the Grant was made.

MR. SPEAKER :—The House will now adjourn and meet again at 8-30 to-morrow.

The House then adjourned.